https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 241 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 19

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | శనివారం, మే 09, 2026

## కేరళం సీఎం రేసులో కేసీ వేణుగోపాల్

**పార్టీ అధ్యక్షుడికి పరిశీలకుల నివేదిక**




**న్యూఢిల్లీ, మే8(ప్రజా ప్రతిభ):** కేరళంలో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి విజయం సాధించడంతో ముఖ్యమంత్రి ఎంపికకు కసరత్తు జరుగుతోంది. ఈ రేసులో లోక్‌సభ ఎంపీ కేసీ వేణుగోపాల్ మిగతా 2లో..

## బెంగాల్ రాజకీయాల్లో బీజేపీ శకం

**రాష్ట్ర సీఎంగా సువేందు అధికారి**

- శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నిక
- అమిత్ షా సమక్షంలో ఎమ్మెల్యేల భేటీ
- నేడు సీఎంగా సువేందు ప్రమాణ కార్యక్రమం
- ప్రధాని మోడీ, అమిత్ షా, తదితర దిగ్గజాల హాజరు



**కోల్‌కతా, మే8(ప్రజా ప్రతిభ):** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కొత్త శకం మొదలైంది. రాష్ట్రంలో తొలి బీజేపీ ముఖ్య మంత్రిగా సువేందు మిగతా 2లో..



# దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

**కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తా**

- 430 పడకల ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- మహలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం
- కొండంగల్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపనలు





**కొడంగల్, మే8(ప్రజా ప్రతిభ):** దేశం మొత్తం కొడంగల్ వైపు చూసేలా అభివృద్ధి చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తామని ఉద్ఘాటించారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడుపుతున్నామని తెలిపారు. పేదల సంక్షేమం కోసం తాము పనిచేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. శుక్రవారం వికారాబాద్ జిల్లాలోని సొంత మిగతా 2లో..

## మూసీ ప్రక్షాళన సామాజిక బాధ్యత

**మూసీతో నగరరూపు రేఖలు మారుతాయి**

- స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుంది
- అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నాం
- ప్రజల్లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయండి
- జనంలో విశ్వసనీయత కల్పించేలా కార్యాచరణ
- ఉన్న నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్
- కేబినెట్ సబ్‌కమిటీ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి

02



## సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటన

**ముత్యాల పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**



**రాజన్న సిరిసిల్ల, మే8(ప్రజా ప్రతిభ):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం సిరిసిల్లా జిల్లాలోని పలు మండలాల్లో పర్యటించారు. గంభీరావుపేట మండలం లింగన్నపేటలో ముత్యాల పోచమ్మ ఆలయానికి వచ్చిన సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లారెడ్డి పేట మండలంలోని నారాయణపూర్, రాగట్ల ప్లలె లో పెద్దమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. శ్రీ మిగతా 2లో..

## టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలి

**ద్రవిడ పార్టీల కలయికపై సమాచారం లేదు**

**డీఎంకే ఎంపీ కనిమొళి వెల్లడి**



**చెన్నై, మే8(ప్రజా ప్రతిభ):** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో 108 సీట్లు సాధించినా.. మెజార్టీ లేకపోవటంతో టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేక పోతోంది. దీన్ని డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలు అవకాశంగా మలుచు కోవాలని చూస్తున్నాయి. ఇరు పార్టీల అగ్రనేతలు దశాబ్దాల వైరాన్ని మిగతా 2లో..

# తమిళనాడు ఉత్కంఠకు తెర

**నేడు సీఎంగా విజయ్ ప్రమాణం**

- మద్దతుల లేఖలతో గవర్నర్‌తో మరోమారు భేటీ
- ప్రభుత్వ ఏర్పాటుకు విజయ్‌కు గవర్నర్ అనుమతి
- 11 గంటలకు నెహ్రూ స్టేడియంలో ప్రమాణ కార్యక్రమం
- కాంగ్రెస్, లెఫ్ట్ తదితర పార్టీల మద్దతు లేఖలు సమర్పణ
- టీవీకే కూటమి బలం 120కి చేరిక.. మద్దతుపై అనేక మెలికలు



**చెన్నై, మే8(ప్రజా ప్రతిభ):** తమిళనాట ఉత్కంఠకు తెరపడింది. టివికె అధినేత విజయ్ నేడు సిఎంగా ప్రమాణం చేయబోతున్నారు. వివిధ పార్టీల మద్దతు లేఖలు గవర్నర్‌కు సమర్పించడంతో ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది. తమిళనాడులో ఏకైక పెద్ద పార్టీగా నిలిచిన విజయ్ సారథ్యంలోని టీవీకే తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు మిగతా 2లో..



## ఇండీ కూటమికి బీటలు

**కూటమి నుంచి వైదొలగిన డీఎంకే**

**కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ పార్టీ**

**చెన్నై, మే8(ప్రజా ప్రతిభ):** తమిళనాడు రాజకీయాలు క్రమంగా మారుతున్నాయి. విజయ్ టివికెకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించడంతో ఘాటుగా విమర్శించిన డిఎంకె ఇండి కూటమి నుంచి బయటకు వచ్చింది. ఈ మేరకు ఇండీ కూటమికి డీఎంకే గుడ్‌బై చెప్పింది. ఇక కాంగ్రెస్‌తో తమ పొత్తు ముగిసినట్లేనని వెల్లడించింది. తమకు లోక్‌సభలో ప్రత్యేక సీట్లు కేటాయించాలని స్పీకర్‌కు డీఎంకే ఎంపీ కనిమొళి తాజాగా లేఖ రాశారు. కాంగ్రెస్ ఎంపీల పక్కన కూర్చోలేమని అందులో పేర్కొన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత టీవీకేకు కాంగ్రెస్ మద్దతు తెలపడంతో డీఎంకే మిగతా 2లో..

# ప్రాణహితపై ప్రధానికి వివరించండి

**వికసిత భారత్‌లో ప్రాజెక్టును పరిశీలించండి**

- బీజేపీ ప్రజాప్రతినిధులు మోడీకి వివరించాలి
- ప్రాజెక్టుకు కేంద్రం సంపూర్ణ సహకారం ఇవ్వాలి
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టును పరిశీలించిన మంత్రులు



**కొమురం భీం, మే8(ప్రజా ప్రతిభ):** ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు పరిశీలించారు. నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. నాటు పడవలపై నదీ ప్రవాహాన్ని మంత్రులు మిగతా 2లో..

## సోనార్ బంగ్లా కోసం కృషి

**మహనీయుల కలలు సాకారం చేస్తాం**

- దశాబ్దాలుగా భయం గుప్పిట్లో బెంగాల్
- గో అక్రమ రవాణాకు కళ్లెం వేస్తాం
- చొరబాటు దారులను పూర్తిగా తరిమికొడతాం
- సరిహద్దుల్లో గట్టి నిఘా పెట్టి దేశాన్ని రక్షస్తాం
- కక్షసాధింపు రాజకీయాలకు బీజేపీ దూరం
- బీజేపీ లెజిస్లేచర్ పార్టీ భేటీలో అమిత్ షా స్పష్టీకరణ

02



## 13న పుదుచ్చేరి సీఎంగా రంగస్వామి ప్రమాణం



**చెన్నై, మే8(ప్రజా ప్రతిభ):** పుదుచ్చేరి ఎన్నార్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్.రంగసామి ముఖ్యమంత్రిగా ఈనెల 13న ప్రమాణస్వీకారం చేయనున్నారు. 30 సీట్లు ఉన్న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో 18 స్థానాలు గెలుచుకుని ఎన్డీయే కూటమి విజయం సాధించింది. ప్రభుత్వ ఏర్పాటుకు కేంద్రమంత్రి మాండవీయ, రంగసామి మిగతా 2లో..

## మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి మా బాధ్యత

**పాత ఆటోలను రెట్రో ఫిట్టింగ్‌తో ఎలక్ట్రిక్‌గా మారుస్తాం**

- సర్ కుట్రలను మనమంతా కలసికట్టుగా ఎదుర్కోవాలి
- హజ్ యాత్రికుల బస్సులకు సీఎం రేవంత్ పచ్చజెండా



**హైదరాబాద్, మే8(ప్రజా ప్రతిభ):** తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాంపల్లిలో హజ్ యాత్రికుల బస్సులను ఆయన జెండా ఊపి మిగతా 2లో..

## మూసీ ప్రక్షాళన

# సామాజిక బాధ్యత

**మూసీతో నగరరూపు రేఖలు మారుతాయి**

**స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుంది**

**అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నాం**

**ప్రజల్లో ఉన్న అనుమానాలు నివృత్తి చేయండి**

**జనంలో విశ్వసనీయత కల్పించేలా కార్యాచరణ**

**ఉన్న నిర్మాణాలపై తక్కువ ప్రభావం పడేలా అలైన్‌మెంట్**

**కేబినెట్ సబ్‌కమిటీ భేటీలో డిప్యూటీ సీఎం భట్టి**



**హైదరాబాద్, మే8(ప్రజా ప్రతిభ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక లక్ష్యంతో చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు కేవలం ఒక నది ప్రక్షాళన మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత అని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి అంటే మనుషులను దూరం చేయడం కాదు, వారిని భాగస్వాములను చేయడమేనని చాటి చెబుతూ అధికారులకు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల్లో ఉన్న ప్రతి అనుమానాన్ని నివృత్తి చేసి, వారిలో పూర్తిస్థాయి విశ్వసనీయత కల్పించేలా అధికారుల కార్యాచరణ ఉండాలని సబ్ కమిటీ ఆదేశించింది. ప్రజల ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని కమిటీ నొక్కి చెప్పింది. ప్రజల ఆస్తులకు, నివాసాలకు కనీస నష్టం కూడా కలగకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచిస్తోంది. ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా ఇప్పటికే ఉన్న నిర్మాణాల పై అతి తక్కువ ప్రభావం పడేలా ఆలైన్ మెంట్‌ను మార్చుకోవాలని కమిటీ సూచించింది. అత్యంత జాగ్రత్తగా ప్రణాళికలు రూపొందించి, ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రాజెక్టు పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించింది. మూసీ పునరుజ్జీవనం ద్వారా నగరం రూపురేఖలు మారడమే కాకుండా, పరివాహక ప్రాంత ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడుతాయని, ప్రజల భాగస్వామ్యంతోనే ఈ అద్భుత ప్రాజెక్టు సాకారం అవుతుందని, 'అభివృద్ధి – ప్రజా హితం' రెండూ సమాంతరంగా సాగాలని కేబినెట్ సబ్ కమిటి అధికారులకు దిశ నిర్దేశర చేసింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన మూసీ పునర్జీవం ప్రాజెక్టు క్యాబినెట్ సబ్ కమిటి సమావేశం శుక్రవారం ప్రజాభవన్ లో జరిగింది. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లతో కలిసి డిప్యూటి సీఎం ఉన్నత స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు పురోగతి, నిధుల సమీకరణ, నిర్మాణ పనులకు సంబంధించిన క్యాలెండర్ పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మూసి పునర్జీవన ప్రాజెక్టు 5దశల్లో 55 కిలోమీటర్ల వరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, దీనిలో భాగంగా ఫేజ్ –1 సుమారు 7,055 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టుకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ నుంచి నిధులు సమకూర్చు కునేందుకు సాంకేతిక, ఆర్థిక చర్చలు విజయవంతంగా ముగిశాయని అధికారులు మంత్రులకు వెల్లడించారు. ఫేజ్ –1లో భాగంగా హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్, ఉస్మాన్ సాగార్ నుంచి బాపుఘాట్ 21 కిలోమీటర్ల మేరకు నిర్మాణ పనులను ఏటువంటి ప్రభావం లేని తొలి ఐదు కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని మంత్రులు అదేశించారు. మూసీ పునర్జీవనంలో భాగంగా నదిలో ఉన్న చెత్త చెదరాన్ని తొలగించి, పరిశుభ్ర పర్చడం, హైడ్రాలజీ ప్రకారంగా రివర్ బెడ్ ప్లో÷ల్గ÷లింగ్ చేయడం, వరద నియంత్రణ కోసం రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, నదికి రెండు వైపులా రోడ్ల నిర్మాణం, నదికి రెండు వైపులా ప్రధాన మురుగు నీటి కాలువల నిర్మాణాం, నాలాలు ఏర్పాటు, నీటి నిల్వ కోసం బ్యారేజీల నిర్మాణం, రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయడం జరుగుతుందని రూపొందించిన డిపిఆర్ ను మూసి ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ ఈ.వి నర్సింహ్మారెడ్డి మంత్రులకు వివరించారు. ఈస్ట్–టు–వెస్ట్ కారిడార్ లో భాగంగా నార్సింగి –గౌరెల్లి వరకు 55 కిలోమీటర్ల మేర ఎలివేటేడ్ కారిడార్ నిర్మాణం చేయనున్నామని, ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణపై డిపిఆర్ తయారీ దశలో ఉందని పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. మీర్ ఆలం ట్యాంకు పురోగతి పనులను వివరించారు. గాంధి సరోవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కావాల్సిన భూమిని రక్షణ శాఖ నుంచి బదలాయింపు చేసుకునే అంశంపై చర్చించారు. పర్యావరణానికి సంబంధించిన అన్ని అనుమతులను తీసుకొని ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అధికారులను అదేశించారు, మూసి ప్రాజెక్టు పునర్జీవనం వల్ల కలిగే ఉపయోగాల గురించి నగరంలో విస్తతంగా ప్రచారం చేయాలని సూచించారు. బస్టాండ్లు, మెయిన్ రోడ్లు హోర్డింగ్స్ ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. సినిమా థియేటర్ లో కూడ వీడియోలను ప్రదర్శించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్థిక, అనుమతులు, విభాగాల మధ్య సమన్వయం కోసం ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎక్కడా జాప్యం లేకుండా ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. రాజధాని అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు అమలుకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన గడువును నిర్ణయించిందని వెల్లడించారు. అన్ని రకాల అనుమతులు, విధానపరమైన ప్రక్రియలు పూర్తి చేసుకుని 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించాడానికి లక్ష్యంగా పెట్టుకొవాలన్నారు. ఈ బృహత్తర ప్రాజెక్టును డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలన్నారు.. దీనికి సంబంధించిన పూర్తి క్యాలెండర్ ను సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. టైంలైన్ నిర్దేశిరచుకొని స్పష్టమైన పురోగతి కనిపించే విధంగా పనుల నిర్మాణం జరుగాలని మంత్రి శ్రీధర్ బాబు అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ఎవరికి ఏలాంటి ఇబ్బంది కలుగకుండ నిర్మాణ పనులను సత్వరమే ప్రారంభించి ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో సాంకేతికపరమైన అంశాలలో ఐఐటి, జెఎన్ టియూ సంస్థల నుంచి తగిన సహాకారం తీసుకోవాలని సూచించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న వర్షకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్మాణ పనులకు ఎటువంటి ఆటంకాలు కలుగకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పని సరిగా పాటించే విధంగా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. మూసీ పునర్జీవం ప్రాజెక్టులో టూరిజం అభివృద్ధిలో భాగాంగ నదిలో పలు చోట్ల చెక్ డ్యాంల తరహాలో రబ్బర్ డ్యాంలను ఏర్పాటు చేయనున్నారు. వీటి నిర్మాణాల వల్ల నీటి నిల్వను పెంచడం, జలక్రీడలు, మరియు బోటింగ్ సదుపాయాలకు ఉపయోగపడుతుంది. ఒబెర్ మేయర్ స్పిల్ వే గేట్ టెక్నాలజీ రూపొందించిన రబ్బర్ డ్యాం నమూనాను ప్రజా భవన్ లో మంత్రులు ఆసక్తిగా తిలకించారు. నాసిక్, ముంబాయి నగరాల్లో ఈ టెక్నాలజీ సంస్థ నిర్మాణం చేసిన రబ్బర్

## దేశం గర్వించేలా కొడంగల్ అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గం కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. 430 పడకల ఆస్పత్రి నిర్మాణం, దౌల్తాబాద్ వేంకటేశ్వర ఆలయం, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి, పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం చేయటం అదృష్టమని చెప్పుకొచ్చారు. తెలంగాణ పేదల తిరుపతిగా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఓవైపు గుడి.. మరోవైపు గడి ఏకమైన ఈ నియోజకవర్గాన్ని నందనవనంగా మార్చటానికి అందరు కలిసి రావటం అభినందనీయమని తెలిపారు. ఆగమశాస్త్ర పండితుడు సుందరవరదాచార్యులు కలలుగన్న గుడి నిర్మాణం సహకారం కావటం సంతోషమని చెప్పారు. తిరుపతిలో ఏ రకమైన పూజలు జరుగుతాయో ఇక్కడ అలాగే పూజలు జరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ గుడికి కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు వస్తారని.. దీంతో కొడంగల్‌కు దేశంలో గుర్తింపు వస్తోందని తెలిపారు. కొడంగల్–నారాయణపేట ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని తెలిపారు ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధుల కొరత లేదన్నారు. ఈ ఎత్తిపోతల పథకానికి భూసేకరణ పూర్తయిందని.. అనుమతులు వచ్చాయని, ఏడాదిన్నరలోపు పూర్తి చేద్దామని చెప్పుకొచ్చారు. కృష్ణానదీ జలాలతో కొడంగల్ భూములు తడవాలన్నారు. కృష్ణా జలాలు ఇక్కడికి వచ్చే వరకు జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ, మంత్రి శ్రీహరిని నిద్ర పోనీయొద్దని స్థానిక నేతలకు సూచించారు. కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

## సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. దుమాలలోని శ్రీదేవి, భూ దేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్థిర ప్రతిష్ట మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ త్వరగా వానలు కురవాలి. పంటలు బాగా పండాలి. పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు బాగుండాలి. గ్రామాలు బాగుంటేనే దేశం రాష్ట్రం బాగుంటుందని అన్నారు వీర్నపల్లి మండలం భావిసింగ్ భూక్యా తండాకు చేరుకున్న మాజీ మంత్రి కేటీఆర్ జగదాంబ మాత సేవ లాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు.

## తమిళనాడు ఉత్కంఠకు తెర

(మొదటిపేజీ తరువాయి)

చేయబోతోంది. మెజారిటీకి అవసరమైన సంఖ్యాబలంతో గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌ను విజయ్ రాజ్‌భవన్‌లో శుక్రవారం సాయంత్రం కలిశారు. ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఆయనకు అందజేశారు. ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరారు. దీంతో సంతృప్తి చెందిన గవర్నర్ కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించారు. మరోవైపు కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. శనివారం ఉదయం 11 గంటలకు చెన్నైలోని నెహ్రూ స్టేడియంలో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. మే 4న అసెంబ్లీ ఫలితాలు వెలువడిన అనంతరం గవర్నర్‌ను విజయ్ కలవడం ఇది మూడోసారి.

## కేరళం సీఎం రేసులో కేసీ వేణుగోపాల్

(మొదటిపేజీ తరువాయి)



ముందున్నారని తెలుస్తోంది. ఈ మేరకు పార్టీ పరిశీలకులు అజయ్ మాకెన్, ముకుల్ వాస్నిక్‌లు తమ నివేదికను పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు సమర్పించినట్టు పార్టీ వర్గాలు శుక్రవారంనాడు తెలిపాయి. పార్టీకి ఎన్నికైన ఎమ్మెల్యేలు, కూటమి భాగస్వాములు, ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని పార్టీ తుది నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. సీఎం అభ్యర్థుల రేసులో కేసీ వేణుగోపాల్‌తో పాటు గత అసెంబ్లీలో విపక్ష నేత వీడి సతీశన్, వెటన్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాల పోటీ పడ్డారు. అయితే పార్టీ అధిష్టానానికి అత్యంత విశ్వసనీయుడిగా పేరున్న 63 ఏళ్ల కేసీ వేణుగోపాల్ ముందు వరుసలో ఉన్నట్టు చెబుతున్నారు. ఆయనను తదుపరి సీఎంగా అధిష్టానం ప్రకటిస్తే ఎంపీ స్థానానికి ఆయన రాజీనామా చేయాల్సి ఉంటుంది. కాగా, కాంగ్రెస్ కార్యకర్తలు బహిరంగంగానే వేణుగోపాల్ అభ్యర్థిత్వానికి మద్దతు ప్రకటించారు. యూడీఎఫ్ విజయానికి నిజమైన వ్యూహకర్త ఆయనేనని, ఆయనను నాయకన్, హీరో అని చిత్రీకరిస్తూ పార్టీ కార్యాలయం వెలుపల పోస్టర్లు కూడా వెలిసాయి.

## సోనార్ బంగ్లా కోసం కృషి

**బీజేపీ లెజిస్లేచర్ పార్టీ భేటీలో అమిత్ షా స్పష్టీకరణ**

**కోల్‌కతా, మే8(ప్రజా ప్రతిభ):** సోనార్ బంగ్లా కలల సాకారానికి కొత్త ప్రభుత్వం పనిచేస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు. తృణమూల్ కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలను ఓడిస్తూ తీర్పునిచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. బెంగాల్ ఎన్నికల్లో పలు బెదిరింపుల, హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నప్పటికీ ప్రజలు బీజేపీపై విశ్వాసం ఉంచారని, తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే చొరబాటుదారులు, గోవుల అక్రమరవాణాకు పూర్తిగా క్లళెం వేస్తామని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ బీజేపీ శాసనసభాపక్ష నేతగా సువేందు అధికారిని కేంద్రం హోం మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు ప్రకటించారు. 'కాబోయే సీఎం'గా సువేందును అభివర్ణించారు. 'సోనార్ బంగ్లా లక్ష్య సాధన దిశగా పనిచేయడం, బెంగాల్ ప్రజల అంచనాలను నిలబెట్టడం మన బీజేపీ కార్యకర్తలందరి బాధ్యత అన్నారు. కవిగురు రవీంద్రనాథ్ ఠాగూర్ కలలు గన్న భయంలేని, ఆత్మగౌరవంతో తలెత్తుకుని జీవించే బెంగాల్ వైపు నేడు మన ప్రయాణం సాగుతోంది' అని అమిత్‌షా అన్నారు. బెంగాల్ లెజిస్లేటివ్ పార్టీ నేత ఎన్నిక ప్రక్రియను పర్యవేక్షిచేందుకు కేంద్ర పరిశీలకుడిగా అమిత్‌షా శుక్రవారంనాడు హాజరయ్యారు. ఈ సమావేశంలో సువేందు పేరు ప్రతిపాదనకు రాగా, కొత్తగా ఎంపికైన ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో సువేందు అధికారిని బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ నేతగా అమిత్‌షా ప్రకటించారు. ఈనెల 9వ తేదీన కోల్‌కతాలోని బ్రిగేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కార్యక్రమంలో బీజేపీ ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేయనుంది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ... కమ్యూనిస్ట్ పాలన నుంచి బెంగాల్‌లో భయం, హింసాత్మక వాతావరణం ఉందని, ఇది ఆ తర్వాత తీవ్రంగా మారిందని అమిత్ షా ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో బెంగాల్ ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని అన్నారు. ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా 'సోనార్ బంగ్లా' లక్ష్యంతో ముందుకు సాగుతామని చెప్పారు. బెంగాల్ భయం రహిత సమాజం దిశగా వెళ్తుందని అన్నారు. గత 5 దశాబ్దాలుగా బెంగాల్ శాంతిభద్రతలు, ప్రజాస్వామ్యం, ఆర్థిక వ్యవస్థ పరంగా తీవ్రమైన ప్రతికూల రాజకీయాలను చూసిందని.. బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఇప్పుడు బీజేపీ బాధ్యత అని అన్నారు. బెంగాల్ సంస్కృతి, సంప్రదాయాలను బలోపేతం చేస్తూ, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, శ్రీ అరబిందో, రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి వారు కోరుకున్న బెంగాల్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తామని అన్నారు. ఈ విజయం చాలా ముఖ్యమైందని, 1950లో ప్రారంభమైన సైద్ధాంతిక ప్రయాణం నేడు బెంగాల్‌కు చేరుకుందని, శ్యామా ప్రసాద్ ముఖర్జీ జన్మస్థలంలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరుతుండటం ఒక చారిత్రక ఘట్టమని చెప్పారు. 2014లో ప్రారంభమైన బీజేపీ ప్రస్థానం ఇప్పుడు గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకు చేరిందని ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకు బీజేపీ ప్రభుత్వాలే ఉన్నాయని చెప్పారు. ఈ విజయం కోసం 321 మంది బీజేపీ కార్యకర్తలు తమ ప్రాణాలను కోల్పోయారని, ఈ విజయం సులభంగా రాలేదని అమిత్ షా వెల్లడివంచారు. త్రిపుర, అస్సాం, బెంగాల్‌లలో బీజేపీ ప్రభుత్వాలు ఏర్పడటంతో సరిహద్దు భద్రతను మరింత పెరుగుతుందని, అక్రమ రవాణా, చొరబాట్లను కఠినంగా అణిచివేస్తామని ఆయన చెప్పారు. దేశవ్యాప్తంగా

## మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి మా బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ.. మైనారిటీల వాటాను వారికి అందించడంలో ప్రభుత్వం వెనకడుగు వేయబోదని హామీ ఇచ్చారు. గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన సమయంలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందిన ఘటనను సీఎం గుర్తు చేసుకున్నారు. ఆ విపత్కర సమయంలో ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి, మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం అందించి ఆదుకుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వైట్ కాలర్ ఉద్యోగాల కంటే బ్లూ కాలర్ జాబ్స్‌కు డిమాండ్ ఎక్కువగా ఉందన్నారు. అమెరికా కంటే జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ఈ అవకాశాలను మన యువత అందుకోవాలనే ఉద్దేశంతోనే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసి నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో వేలాది మంది మైనారిటీ సోదరులు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారని, వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుందని సీఎం చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న పాత ఆటోలన్నింటికీ ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేసి, వాటిని ఎలక్ట్రిక్ ఆటోలుగా మారుస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల ఇంధన ఖర్చులు తగ్గి, ఆటో డ్రైవర్ల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ' మాకు హిందూ, ముస్లిం అనే భేదాలు లేవు. అందరూ భాయీ–భాయీగా ఉండాలన్నదే మా ఆకాంక్ష. అయితే, 'సర్ ' పేరుతో కొందరు తెలంగాణలో ఓట్లు తొలగించేందుకు కుట్రలు చేస్తున్నారు.

## బెంగాల్ రాజకీయాల్లో బీజేపీ శకం

(మొదటిపేజీ తరువాయి)

అధికారి పగ్గాలు చేపట్టనున్నారు. శుక్రవారం కోల్‌కతాలోని బిశ్వ బంగ్లా కన్వెన్షన్ సెంటర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమక్షంలో జరిగిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశంలో సువేందు అధికారిని శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఉదయం 11:00 గంటలకు కోల్‌కతాలోని చరిత్రాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ నేతలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. పాలనలో సమతుల్యత కోసం ఇద్దరు ఉపముఖ్యమంత్రులను నియమించాలని బీజేపీ హైకమాండ్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ ఒక డిప్యూటీ సీఎం పదవిని మహిళా నేత బహుశా అగ్నిమిత్ర పాల్‌కు కేటాయించే అవకాశం ఉంది. ప్రాంతీయ సమీకరణలు దృష్టిలో పెట్టుకుని ఉత్తర బెంగాల్, గిరిజన ప్రాంతాలకు కేబినెట్‌లో పెద్దపీట వేయనున్నారని సమాచారం.తమిళనాడులో విజయ్ లాగే సువేందు అధికారి కూడా ఈ ఎన్నికల్లో రెండు చోట్ల భవానీపూర్, నందిగ్రామ్ పోటీ చేసి రెండింటిలోనూ ఘనవిజయం సాధించారు. ముఖ్యంగా భవానీపూర్‌లో మమతా బెనర్జీపై 15,000 పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిచి 'జెయింట్ కిల్లర్'గా నిలిచారు. 294 స్థానాలున్న బెంగాల్ అసెంబ్లీలో బీజేపీ 207 స్థానాలు గెలుచుకుని స్పష్టమైన మెజారిటీని సాధించింది. టీఎంసీ 80 స్థానాలకే పరిమితమైంది. ఉదయం జరగనున్న ఈ కార్యక్రమం ద్వారా బెంగాల్ గడ్డపై కమల దళం అధికారికంగా పాలనను ప్రారంభించనుంది. సువేందు 1970 డిసెంబరు 15న తూర్పు మేదినీపూర్‌లోని కర్కులీలో జన్మించారు. ఎంఏ చదివారు. ఆయనది రాజకీయ నేపథ్యమున్న కుటుంబం. తండ్రి సిసిర్ అధికారి ఎమ్మెల్యేగా, ఎంపీగా పనిచేశారు. యూపీఏ హయాంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రిగానూ ఉన్నారు. సువేందు 1995లో తొలిసారి కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. 1998లో తండ్రితో కలిసి టీఎంసీలో చేరారు. సువేందు 2006–09 మధ్య రాజకీయాల్లో బాగా ఎదిగారు. 2006లో తొలిసారి కొంటాయీ (దక్షిణ) నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచారు. అదే ఏడాది కొంటాయీ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్‌గానూ బాధ్యతలు చేపట్టి.. మూడేళ్లు ఆ పదవిలో కొనసాగారు. సువేందు రాజకీయ జీవితంలో 2007 నాటి నందిగ్రామ్ ఉద్యమానిది ప్రత్యేక పాత్ర. నందిగ్రామ్‌లో 10 వేల ఎకరాలు సమీకరించి సెజ్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రంలోని అప్పటి వామపక్ష ప్రభుత్వం భావించింది. దానికి వ్యతిరేకంగా తృణమూల్ పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టింది. వాటిని సువేందు ముందుండి నడిపించారు. నందిగ్రామ్ ఉద్యమం విజయవంతం కావడంతో.. జంగల్ మహల్ (పశ్చిమ మేదినీపుర్, పురులియా, బాంకురా జిల్లాలు) ప్రాంతానికి తృణమూల్ ఇంఛార్జిగా సువేందును మమత నియమించారు. మమతకు అత్యంత సన్నిహిత నేతల్లో ఒకరిగా ఎదిగారు. సువేందు 2009లో తమ్లుక్ స్థానం లోక్‌సభ ఎంపీగా గెలిచి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2016లో నందిగ్రామ్ ఎమ్మెల్యేగా విజయం సాధించి.. మమత సర్కారులో మంత్రి పదవి చేపట్టారు. తృణమూల్ వ్యవస్థాపక సభ్యుడైన ముకుల్ రాయ్ 2017లో పార్టీని వీడారు. అప్పటి నుంచి తృణమూల్‌లో సువేందు ప్రభావం మరింత పెరిగింది. పార్టీలో మమత తర్వాత నంబర్–2 ఈయనేనని అంతా అనుకున్నారు. అయితే క్రమంగా పరిస్థితులు మారిపోయాయి. మమత తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి పార్టీలో అధిక ప్రాధాన్యమివ్వడం, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించేలా కనిపించడం సువేందుకు రుచించలేదు. అప్పటికే శారదా కుంభకోణంలో ఆరోపణలు రావడంతో కొంత ఉక్కిరిబిక్కిరయ్యారు.

## ఇండీ కూటమికి బీటలు

(మొదటిపేజీ తరువాయి)

ఈ నిర్ణయం తీసుకుంది. తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకేకు కాంగ్రెస్ మద్దతు ప్రకటించడంపై డీఎంకే ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి నుంచి ఆ పార్టీ వైదొలగడాన్ని ఖండించారు. కూటమికి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచి ద్రోహం చేసిందని.. పాత రాజకీయ స్వభావాన్ని ఆ పార్టీ మార్చుకోలేదని ఆక్షేపించారు. కూటమి వల్లే కాంగ్రెస్‌కు రాజ్యసభ ఎంపీ, అసెంబ్లీ సీట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ద్రోహాన్ని అధిగమించి బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని ఉత్తర్‌ప్రదేశ్‌లోని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సైతం వ్యతిరేకించారు. స్వలాభాల కోసం కూటమి నేతలను వదులుకోవడం సరైన చర్య కాదన్నారు.

## 13న పుదుచ్చేరి సీఎంగా రంగస్వామి ప్రమాణం

(మొదటిపేజీ తరువాయి)

నేతృత్వంలో మిత్ర పక్ష నాయకులు, ఎమ్మెల్యేలు శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి ఎన్డీయే కూటమి అధ్యక్షుడిగా ఎన్.రంగసామిని ఎన్నుకుని, తమ పార్టీల తరఫున ఆయనకు మద్దతు లేఖ అందజేశారు. అనంతరం లెఫ్టినెంట్ గవర్నర్ కైలాశ్‌నాథన్‌ను లోక్‌నివాస్‌లో కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కూటమి నేతలు కోరారు. దీంతో ఈనెల 13న సీఎం రంగసామి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు మొదలయ్యాయి. మంత్రివర్గ సభ్యులు, ఇతర పదవులపై ఇంకా చర్చలు పూర్తికాలేదు. మంత్రుల ప్రమాణస్వీకారం మరో తేదీన జరపాలని నిర్ణయించారు.

## టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలి

(మొదటిపేజీ తరువాయి)

మరిచి పొత్తులో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై డీఎంకే ఎంపీ కనిమొళి స్పందించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'టీవీకే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతించాలి. ప్రజల తీర్పే సర్వోన్నతమైనది. దానిని గౌరవించాలి. దురదృష్టవశాత్తు ఎవరికీ మెజారిటీ లేదు. నేను ఊహాగానాలకు సమాధానం ఇవ్వలేనని అన్నారు. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ.. టీవీకేకు మద్దతు ఇవ్వటంపై కనిమొళి స్పందించారు. మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కనిమొళి మాట్లాడుతూ.. కాంగ్రెస్–డీఎంకే చాలా ఎన్నికల్లో కలిసి పనిచేశాయని తెలిపారు. తాజా ఎన్నికల్లో కూడా కలిసి పోటీచేసి ఓటమి చవిచూశాయన్నారు. ప్రతి పార్టీకి తమకు ఏదైతే సరైనదని అనిపిస్తుందో అది చేసే హక్కు ఉంటుందన్నారు. ఇతరుల గురించి తాను చెప్పేది ఏమీ లేదని, తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. విశ్వసనీయ వర్గాల సమచారం ప్రకారం.. అన్నాడీఎంకే పార్టీకి మద్దతు ఇవ్వడానికి డీఎంకే సిద్ధంగా ఉంది. మద్దతు కావాలంటే బీజేపీతో అన్నాడీఎంకే పొత్తును రద్దు చేసుకోవాలని డీఎంకే షరతు పెట్టింది. అంతేకాదు.. తమతో పాటు కలిసే చిన్న పార్టీలకు కూడా మంత్రి పదవులు ఇవ్వాలని అంటోంది.

ఇదిలావుంటే కాంగ్రెస్ తీరును డీఎంకే ఎమ్మెల్యే సమావేశం ఖండించింది. తేనాంపే÷–టటైలోని అన్నా అరివాలయంలో డీఎంకే ఎమ్మెల్యే సమావేశం ఆ పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ అధ్యక్షతన గురువారం జరిగింది. శాసనసభ ఎన్నికల్లో డీఎంకే నాయకత్వంలోని లౌకివాద ప్రగతిశీల కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన కూటమి పార్టీలకు, ఓట్లు వేసిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశారు. ఐదేళ్ల డీఎంకే హయాంలో తమిళనాడును పలు రంగాల్లో ముందంజలో నడిపించినందుకు స్టాలిన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై తగిన నిర్ణయం తీసుకునే అధికారాన్ని ఆయనకే అప్పగిస్తూ, కూటమికి ద్రోహం చేసి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని ఆరోపిస్తూ, ఆ పార్టీ వైఖరిని ఖండిస్తూ తీర్మానాలు చేశారు.

## ప్రాణహితపై ప్రధానికి వివరించండి

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఈ నెల 10న ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, వికసిత్ భారత్ అని చెప్పుకునే కేంద్రం ఈ ప్రాజెక్టు విషయంలో పెద్ద మనసు చాటుకోవాలని కోరారు. బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఒక్క యూనిట్ కరెంటు కూడా ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి నీటిని తరలించే ఈ బృహత్తర కార్యాన్ని పూర్తి చేస్తామని, ఈ విషయంలో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు మానుకుని సహకరించాలని మంత్రి జూపల్లి కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మూడు జిల్లాలకు సాగు నీరు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని అన్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాలకు నష్ట పరిహారం చెల్లిస్తామని చెప్పారు. ఎల్లుండి(మే 10) తెలంగాణకు వస్తున్న ప్రధాని మోదీ పెద్దమనసుతో ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ పట్టాలెక్కిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సాగునీటి రంగంలో గ్రావిటీ ద్వారా నీటిని అందించే గొప్ప అవకాశాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం కాలరాసిందని ఆయన విమర్శించారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ, 2008లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. డా. బీఆర్. అంబేద్కర్ ప్రాణహిత–చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టుకు భూమిపూజ చేశారు. రూ. 38,500 కోట్ల అంచనా వ్యయంతో 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. 106 కిలోమీటర్ల కాలువ పనులకు గానూ ఇప్పటికే 71.5 కిలోమీటర్ల మేర భూసేకరణ పూర్తయ్యి, 46 కిలోమీటర్ల మేర పనులు కూడా జరిగాయి. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కన పెట్టి, కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఆర్థిక భారం మోపిందని మండిపడ్డారు. గ్రావిటీ ద్వారా వెళ్లాల్సిన నీటిని పంపుల ద్వారా ఎత్తిపోయడం వల్ల అంచనా వ్యయం గణనీయంగా పెరిగిందని మంత్రి వివరించారు. దీనివల్ల రాష్ట్రంపై భారీగా ఆర్థిక భారం పడటమే కాకుండా, కరెంట్ బిల్లులు కూడా భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# ‘హస్త’గతం దిశగా పటాన్చెరు!

- అధికారుల బదిలీల్లో కాంగ్రెస్ మార్క్..!
- జిహెచ్ఎంసి ఎన్నికలకు కాంగ్రెస్ సమాయత్తం
- ఐదు బల్దియాల్లో ఓటమితో గుణపాఠం
- బీఆర్ఎస్ ప్రభావాన్ని తగ్గించే చర్యలు..
- అధికారుల బదిలీలతో కాంగ్రెస్ కు పట్టు
- పటాన్చెరులో పాగా కోసం ‘కాటా’ వర్గం కసరత్తు
- పోలీసుల బదిలీల వెనుక అమాత్యుల ‘హస్తం’
- తర్వాత రెవెన్యూ బదిలీలు..!
- జాబితాలో ముందున్న ఇరిగేషన్ శాఖ ముఖ్యులు..
- రాజకీయ పట్టు కోసం రెండు పార్టీల్లో యుద్ధవాతవరణం
- ఎమ్మెల్యే సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ముందుకు
- రాజకీయ చాణక్యుడిగా ‘గూడెం’కు పేరు
- పోలీసుల బదిలీల్లో స్పీడ్ బ్రేక్..




**పటాన్చెరు ప్రతినిధి, మే 08 (ప్రజా ప్రతిభ):**

గత రెండున్నర సంవత్సరాలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతుంది. ఈ రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో హైడ్రా తీరు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల్లో వ్యతిరేకత ఉన్నా ఇప్పటివరకు జరిగిన సుమారు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగింది అనడంలో సందేహం లేదు. అయితే సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలో మాత్రం అందుకు భిన్నంగా కారు జోరు కొనసాగుతుంది. ఇందుకు ప్రధానంగా ఎమ్మెల్యే గూడెం తన ప్రత్యేక ముద్ర వేస్తూ సవాలు విసురుతుండడంతో అందరి చూపు పటాన్చెరు వైపు మళ్లీంది. ముఖ్యంగా గత మూడు నెలల క్రితం జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ జండా ఎగురవేసి బుల్లెట్ దించిన వైనం తీవ్ర చర్చా నియాంశంగా మారిన విషయం విధితమే. ఈ పరిణామాలన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించిన కాంగ్రెస్ ఆది నాయకత్వం దిద్దు బాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గ వ్యాప్తంగా ఏకతాటిపైకి తెచ్చి పటాన్చెరు ను హస్తగతం చేసుకొనే విధంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే అధికారుల బదిలీలకు తెరలేపినట్లు తెలుస్తుంది. కాగా రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలో ఉన్నా పటాన్చెరు నియోజకవర్గం లో మాత్రం బీఆర్ఎస్ దూకుడుకు కాంగ్రెస్ పార్టీ కళ్లెం వేయడంలో విజయం సాధించలేక పోతుంది. అన్న ప్రచారం సాగుతుంది. ముఖ్యంగా రాజకీయ చాణక్యుడిగా పేరుగాంచిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం సందర్భాలు, సంక్షోభాలకనుగుణంగా రాజకీయ ఎత్తులు సందించడంలో దిట్ట అనే పేరుగాంచారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గంలో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించడంతో పటాన్చెరు నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కుతుంది. ఇకముందు అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యచరణలు ఏ విధంగా ఉండబోతున్నాయో ఆసక్తి కరం.




**రాజకీయ చాణక్యుడిగా ‘గూడెం’కు పేరు.!**

రాజకీయ చాణిక్యుడిగా పేరుగాంచిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో సందర్భాల్లో రాజకీయ ఒడిదోడుకులకు ఎత్తుకు పై ఎత్తు వేస్తూ ఎవరు ఊహించని విధంగా సాగే తత్వం గల నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ మధ్య ఇస్నాపూర్ మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడానికి చెయ్యని ప్రయత్నాలు లేవు. అంతటి క్లిష్ట పరిస్థితుల్లో ఎవ్వరు ఊహించని విధంగా బిజెపి పార్టీ నేత మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను రంగంలోకి దింపి ఇస్నాపూర్ బల్దియా పై బీఆర్ఎస్ జెండా ఎగురవేసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం దృష్టి పటాన్చెరు వైపు మళ్ళించారు. అనివర్య కారణాలవల్లా సంవత్సరం పాటు కాంగ్రెస్ పార్టీలో కొనసాగినా ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ మద్దతు దారుగా వ్యవహరిస్తున్న గూడెం ప్రతిపక్ష పార్టీలో ఉన్నా అధికార పార్టీ నుండి తాను ఆశించింది సాధించి ముఖ్య శాఖల్లోని అధికారులను తనకు అనుకూలంగా మలుచుకోవడంలో ఆయనది ప్రత్యేక ముద్ర. అయితే గత కొన్ని రోజుల క్రితం పోలీస్ శాఖలో 5 మంది స్టేషన్ హౌస్ అధికారులను బదిలీ చేస్తే ఆ బదిలీలను తాత్కాలికంగా నిలపడంలో చక్రం తిప్పి మరోసారి ఆయన వార్తల్లోకి వచ్చారు అన్న ప్రచారం సాగుతుంది. ముఖ్యంగా పటాన్చెరు ఎమ్మెల్యే తన సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ముందుకు సాగుతూ పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్టు సాధించుకోకుండా చేయడంలో విజయం సాధిస్తున్నట్లు ఆ పార్టీ కార్యకర్తల్లో అంచనాలు ఉన్నాయి.

**పటాన్చెరులో పాగా కోసం ‘కాటా’వర్గం కసరత్తు..**

కాగా గత మూడు నెలల క్రితం పటాన్చెరు నియోజకవర్గంలో జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బల్దియా పీఠాలను అస్తగతం చేసుకోకపోవడం పై కార్యకర్తల్లో నిరుత్సాహం నెలకుంది. దీంతో రంగంలోకి దిగిన అధిష్టానం రాబోయే గ్రేటర్ బల్దియా ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గంలోని 9 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని బీఆర్ఎస్ దూకుడుకు కళ్లెం వేసే ప్రణాళికలో భాగంగానే అధికారుల బదిలీ చేపట్టినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. కొత్తగా వచ్చే అధికారులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉండే వారిని ఇక్కడ పోస్టింగులు ఇప్పించేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తుంది. కొన్ని దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉంటూ గడ్డు కాలంలో సైతం కాంగ్రెస్ జెండా విడవని కాటా ఏదేమైనా గ్రేటర్ బల్దియా ఎన్నికల్లో 9 డివిజన్లో విజయం సాధించి పటాన్చెరు లో పాగా వెయ్యాలనే సంకల్పంతోనే కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగానే త్వరలో పెద్ద ఎత్తున పలు శాఖలో బదిలీల ప్రక్రియ సాగనున్నట్లు సమాచారం.

**అధికారుల బదిలీల్లో కాంగ్రెస్ మార్క్..**

త్వరలో జరగనున్న గ్రేటర్ బల్దియా ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 9 డివిజన్లలో గెలిచి కాంగ్రెస్ కంచుకోటైన పటాన్చెరును తిరిగి అస్తగతం చేసుకునే ప్రణాళికలో భాగంగానే పోలీసు శాఖలో స్టేషన్ హౌస్ అధికారుల బదిలీలు జరిగినట్లు చర్చ జరుగుతుంది. అంతేకాకుండా ప్రధాన శాఖలైన రెవెన్యూ, నీటిపారుదల, శాఖల్లో సైతం త్వరలో ఉన్నతాధికారుల బదిలీలకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తుంది. మొత్తానికి కాంగ్రెస్ పార్టీ తమ అనుకూల అధికారులను రంగంలోకి దింపి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కు చెక్ పెట్టడానికి ప్రణాళిక సిద్ధమైనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇందులో జిల్లా అమాత్యులు తలమునకలైనట్లు జరిగే పరిణామాలను చూస్తే తెలుస్తుంది. మొత్తానికి గూడెం వర్సెస్ కాటా రాజకీయ చదరంగం అధికారుల బదలీలతో రసవత్తరంగా మారింది. ఇకముందు గ్రేటర్ బల్దియా ఎన్నికలతో ఈ పోరు తారాస్థాయికి చేరడం ఖాయం. ఇక ప్రతిపక్ష పార్టీ రాజకీయ చాణక్యత, అధికార పార్టీ పట్టు మధ్య జరిగే గ్రేటర్ బల్దియా పోరులో అనుభవం, అధికారం ఎవరు పై చేయి సాధిస్తారో వేచి చూద్దాం.

**“ప్రజా ప్రతిభ” దినపత్రిక పటాన్చెరు రిపోర్టర్ మడపతి రాజశేఖర్.**

# యతి రాజారావు పార్క్ అభివృద్ధికి

# మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్

## తక్షణమే 4 లక్షల నిధులు

## మంజూరు - సమస్యల పరిష్కారానికి హామీ

**తొర్రూర్, రూరల్, మే08,(ప్రజా ప్రతిభ):**

తొర్రూరు పట్టణంప్రజల ఆరోగ్యం, ఆహ్లాదం కోసం పార్కుల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈరోజు ఆయన పట్టణంలోని యతి రాజారావు పార్కును స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించారు.ప్రధాన సమస్యలపై ఆరా ?యతిరాజారావు వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు చైర్మన్ పార్కులో పర్యటించి ఈ క్రింది సమస్యలను గుర్తించారుజిమ్ పాడైన జిమ్ పరికరాల మరమ్మత్తులు.ల పార్క్ ఆట వస్తువుల పునరుద్ధరణ.రక్షణ కూలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం మరియు ఐరన్ ఫెన్సింగ్ ఏర్పాటు.మౌలిక సదుపాయాలు లైటింగ్ మరియు పారిశుధ్య నిర్వహణ మెరుగుదల.నిధుల మంజూరు - చైర్మన్ గారి ప్రకటనఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... ప్రజల అవసరాలను గుర్తించి తక్షణమే నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు"ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతతో పూర్తి చేస్తాం. ఓపెన్ జిమ్ రిపేర్ కోసం ?2 లక్షలు, శానిటేషన్ పనుల కోసం ?2 లక్షలు.. మొత్తం ?4 లక్షల నిధులను మంజూరు చేస్తున్నాం. యతి రాజారావు పార్కును మరింత అందంగా తీర్చిదిద్దుతాం."చైర్మన్ గారికి ఘన సన్మానం ?ప్రజల విన్నపాలపై మెరుపు వేగంతో స్పందించి, నిధులు మంజూరు చేసిన చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ ని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆయన నిబద్ధతను పట్టణ ప్రజలు మరియు వాకర్స్ కొనియాడారు.పాల్గొన్న ముఖ్య నాయకులుఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, కౌన్సిలర్లు మాడుగుల భవాని లత (7వ వార్డు), ముద్దసాని సురేష్ (10వ వార్డు) పాల్గొన్నారు.అసోసియేషన్ ప్రతినిధులుఅధ్యక్షులు కత్తి రవీందర్, సెక్రటరీ నాగిరెడ్డి, ట్రెజరర్ మాదాసు రాములు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమాండ్ల రవి గౌడ్, ఉపాధ్యక్షులు కిన్నర



యాకయ్య, మహేష్, గౌరవ సలహాదారులు బొంపల్లి సోమేశ్వరరావు, రాయిశెట్టి వెంకన్న మరియు భారీ సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

# తొర్రూరులో ఘనంగా చలివేంద్రం

# ప్రారంభోత్సవం ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యం

**తొర్రూర్, రూరల్, మే08, (ప్రజా ప్రతిభ):**

వేసవి కాలం దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం తొర్రూరు పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ కాంప్లెక్స్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ శుక్రవారం రోజున ఘనంగా ప్రారంభించారు. 'మా ఫౌండేషన్ - తొర్రూర్' సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.?వేసవి ఉపశమనం ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో, బాటసారులు, కార్మికులు మరియు విద్యార్థులకు చల్లని తాగునీరు అందించాలనే సంకల్పంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.?మున్సిపల్ చైర్మన్ సందేశం ఈ సందర్భంగా చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల సేవలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందన్నారు. వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని హామీ



ఇచ్చారు.?మా ఫౌండేషన్ కృషి మా ఫౌండేషన్ వ్యవస్థాపకులు పస్తం కృష్ణ మరియు సభ్యులు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని ఆయన కొనియాడారు.?పాల్గొన్న ప్రముఖులు?ఈ కార్యక్రమంలో మా ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, యువత మరియు సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అకాల వర్షం బాధిత రైతులను ఆదుకోవాలి

## సిపిఐ (ఎంఎల్) ప్రజాబంధు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి,

## కొత్త పల్లి రవి.

**మహబూబాబాద్ మే 8( ప్రజా ప్రతిభ)**

గత రెండు మూడు రోజులుగా పెద్ద ఎత్తున వస్తున్న గాలి దుమ్ము వర్షాలతో పంట దెబ్బతిన్న రైతన్న ఆదుకోవాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని ప్రతి గింజ కొంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కురిసిన వర్షాలతో తడిసిన పంటలను కనీసం పరిశీలన చేసే తీరిక లేదా అని ఆయన ప్రశ్నించారు.ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలకు మొక్కజొన్నలు వడ్లు తీసుకుపోయిన రైతులు సుమారు 20 రోజుల పైన పడిగాపులు పడుతున్న ప్రభుత్వానికి,అధికారులకు ముందస్తు ప్రణాళిక లేని కారణంగా రైతులు హరిగోశ పడుతున్నారు. మేము రైతులకు ఎంతో చేశామని మంత్రులు జబ్బలు చర్చుకోవటం కాదు క్షేత్రస్థాయిలో పంట నష్టం జరిగి ఆవేదనతో ఉన్న రైతును ఓదార్చాల్సిన బాధ్యత మీకు లేదా అని ఆయన ప్రశ్నించారు.కొనుగోలు కేంద్రాలలో శాశ్వత ప్రాతిపదికన షేడ్ల నిర్మాణం, రైతులకు నీడ సౌకర్యం, తదితర సౌకర్యాలు కల్పించడంలో విఫలమైనారు. తీవ్రమైన బార్దాన్ కొరత ఉందని,వెంట వెంటనే తూకాలు చేయటంతో పాటు తరలింపు





కూడా పది రోజులు పడుతుందని ఆయన ఆరోపిం చారు.మొక్కజొన్న వరి మిర్చి పసుపు వాణిజ్య పంటలతో పాటు మామిడి, నిమ్మకాయ బత్తాయికూర గాయలు తదితర ఉద్యానవన పంటలు సైతం దెబ్బతి న్నాయని ఆయన అన్నారు .ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన రైతులకు జరిగిన నష్టాన్ని పుద్చటం తోపాటు శాశ్వత ప్రాతిపదికన అవసరమాకు చర్యలు తీసుకోవడానికి నిధులు కేటాయించాలని అన్నారు. లేదంటే బాధిత రైతంగంతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేయక తప్పదని హెచ్చరిస్తున్నాం అని ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక ప్రత్యేక

# విద్య వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,

**మహబూబాబాద్ మే 8 (ప్రజా ప్రతిభ)**

మహబూబాబాద్ జిల్లాలో శుక్రవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారి, అన్ని మండల విద్యాశాఖ అధికారులతో కలసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, మే 11 నుండి 17 వరకు జరిగే ప్రత్యేక విద్య వారోత్సవాల నిర్వహణ, విద్యాశాఖ పై జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక విద్య వారోత్సవాల నిర్వహణ కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు, 1వ రోజు ప్రారంభోత్సవాలు మైనర్ రిపేర్లు చేపట్టిన వసతుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు, సమ్మర్ క్యాంపు ల నిర్వహణ, పీఎం శ్రీ పాఠశాలల్లో క్యాంపులు ఏర్పాటు, 2, రోజు పదవ తరగతి,ఇంటర్మీడియట్ రీమెడియన్ క్యాంపుల నిర్వహణ, ప్రతి సబ్జెక్టు వారీగా నిపుణుల చేత బోధనలు, హాజరు శాతం పర్యవేక్షణ పురోగతిపై సమీక్ష మధ్యాహ్న భోజనం అందించుట,ఏడిస్తాయి అధికారి చేత పర్యవేక్షణ కార్యక్రమాలు,3,వరోజు సర్పంచులతో పాఠశాల విద్యా కార్యక్రమాలపై వర్క్ షాప్, మండల స్థాయిలో కార్యక్రమాలు,డిజిటల్ ప్రచారం, 4వ రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం, ర్యాలీలు, తల్లిదండ్రుల సమావేశాలు, పూర్వ విద్యార్థుల సమావేశాలు, 5వ రోజు గ్రంథాలయ దినోత్సవం, పుస్తక ప్రదర్శనలు, ఉత్తమ పాఠకుల గుర్తింపు,బుక్ టాక్ కార్యక్రమాలు,పుస్తకాల పంపిణీ శిబిరాలు,6వ రోజు కలలు హస్తకళలు సంస్కృతిక దినోత్సవ కార్యక్రమాలు,చిత్రలేఖనం, హస్తకళలు, కోలాటం, ఒగ్గు కథ,సాంప్రదాయ కళా ప్రదర్శనలు, దివ్యాంగ విద్యార్థుల కళాఖండాల ప్రదర్శన, ఉత్తమ విద్యార్థుల గుర్తింపు సన్మానం,7వ రోజు విద్య విజయోత్సవ దినోత్సవం , విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మాన కార్యక్రమాలు, ప్రతి విభాగానికి సంబంధించి ముగ్గురు టాపర్లను పురస్కారం,ప్రజా ప్రతినిధులు అధికారులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ప్రాధాన్యత ఇవ్వాలని,షెడ్యూల్ ప్రకారం నిర్వహించే ప్రతి కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేసి విజయవంతంగా కార్యక్రమాలను నిర్వహించాలని, కార్యక్రమాలకు సంబంధించి వీడియో ఫోటో డాక్యుమెంటరీ రెడీ చేయాలన్నారు,ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియం తో పాటు ఇంగ్లీష్ మీడియం కు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థులకు ఇంగ్లీష్ భాష పై పట్టు వచ్చే విధంగా మాట్లాడాలని తద్వారా వారి భవిష్యత్తుకు కార్యచరణ ప్రణాళికా ప్రకారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు, పీఎం శ్రీ పాఠశాలల లో ఉన్న విధంగా ప్రతి పాఠశాలలో క్రమశిక్షణ పట్టుదల ప్రతి సబ్జెక్టు పై నాలెడ్జ్ తో కూడిన, నూతన టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను అందించాలని సూచించారు,ఈకార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారుల అభిప్రాయాలను తెలుసుకుని సుదీర్ఘంగా సమావేశం నిర్వహించిన కలెక్టర్,ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణమూర్తి, ఇంటర్మీడియట్ అధికారి మదర్, విద్యాశాఖ ప్లానింగ్ ఏసీజీ విభాగాల అధికారులు శ్రీరాములు, అప్పారావు, పూర్ణచందర్, సంతోష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# వెలికట్టలో బిఆర్ఎస్‌కు భారీ షాక్..

## కాంగ్రెస్‌లోకి చేరిన ఉప సర్పంచ్

## అనిల్ రావు యువ నాయకుడు రఘువీరన్




**తొర్రూర్, రూరల్, మే08, (ప్రజా ప్రతిభ):**

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలపడుతోంది. శుక్రవారం నాడు తొర్రూరు మండలం వెలికట్ట గ్రామ ఉప సర్పంచ్ అనిల్ రావు మరియు బిఆర్ఎస్ యువ నాయకుడు కోమాళ్ళ రఘువీరన్ తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యఅంశాలుచేరిక కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు ఆధ్వర్యంలో, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో వీరు పార్టీ కండువా కప్పుకున్నారు.కాంగ్రెస్ అడ్డాగా వెలికట్ట గత కొంతకాలంగా వెలికట్ట గ్రామంలో ఇతర పార్టీల నుండి భారీగా వలసలు కొనసాగుతుండటంతో, ఈ గ్రామం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారుతోంది.యువ నాయకత్వం చురుకైన యువ నాయకులు పార్టీలోకి రావడం పట్ల ఝాన్సీ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా యువత ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ?ఈ కార్యక్రమంలో వెలికట్ట మాజీ సర్పంచ్ కోమళ్ళ దామోదర్ రావు, వార్డు సభ్యుడు వీరమ్మనేని రమేష్ రావు మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు."ప్రజల పక్షాన నిలబడి పనిచేసే వారికే భవిష్యత్తు ఉంటుంది. కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై యువ నాయకత్వం పార్టీలోకి రావడం గ్రామంలో పార్టీ ఎదుగుదలకు నిదర్శనం.

# అంతర్జాతీయ తలసీమియా దినోత్సవం

# సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ





**మహబూబాబాద్ మే 8 (ప్రజా ప్రతిభ)**

మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో అంతర్జాతీయ తలసీమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి నెహ్రూ సెంటర్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సివిల్ సర్జన్ -- ఆర్ఎంఓ డా. జగదీశ్వర్ , ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుధీర్ రెడ్డి సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసీమియా ఒక వంశపారంపర్య రక్త సంబంధిత వ్యాధి అని, రక్తం లో హీమోగ్లోబిన్ సరైన విధంగా తయారవదు అందువల్ల రక్తహీనత వస్తుంది ముందస్తు పరీక్షలు, ప్రజల్లో అవగాహన ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు.యువత వివాహానికి ముందు రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసీమియా బారిన పడే పిల్లల జననాన్ని తగ్గించవచ్చని సూచించారు. ర్యాలీ సందర్భంగా ప్రజలకు తలసీమియా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, రక్తదాన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.అనంతరం సికిల్ సెల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ 2025 సెప్టెంబర్ నుండి ఈ రోజు వరకు 4050 గర్భిణీ స్త్రీలకు తలసీమియా హెచ్‌పిఎల్‌సి పరీక్ష నిర్వహించగా అందులో 114 మందికి మైనర్ తలసేమియా గా ఒకరికి మేజర్ తలసేమియగా నిర్ధారించారు.వారి ఆద్వర్యంలో మహబూబాబాద్ లోని బ్లడ్ బ్యాంక్ లో 5 గురి చే రక్త దానం చెయ్యగా,ఈ కార్యక్రమంలో తలసీమియా ప్రోగ్రాం అధికారి డా. శ్రవణ్ కుమార్, డా. లక్ష్మీనారాయణ, డా. విరాజిత, డా. అనిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ. పురుషోత్తం, ఎంపిహెచ్ఈఓలు కె.ఎల్.ఎన్. స్వామి, తోట శ్రీనివాస్, లోక్య, ఎంఎల్‌హెచ్‌పి నిఖిల్, విగ్నేష్,మహబూబాబాద్ పట్టణ ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ద

# భారీ గాలివానకు అదుపుతప్పి చెట్టుకు

# ఢీకొని కొట్టిన కారులో ఉన్న వారిని కాపాడిన

## సిఐ అంజలి.

**మహబూబాబాద్ మే 8 (ప్రజా ప్రతిభ)**

మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామీణ సీఐ అంజలి అప్రమత్తంగా స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడారు.పోలీసుల వివరాల ప్రకారం, బోంకూరి వెంకటేశ్వర్లు (47), రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది, ప్రస్తుతం హైదరాబాద్ లోని పేట్లబుర్జ్ లో ఎస్పీఓగా విధులు నిర్వహిస్తున్నారు. వారు జెల్ల చెరువు నుండి మహబూబాబాద్ వైపు స్విఫ్ట్ డిజైర్ కారు (టీఎస్04 ఎఫ్ఈ 4279) లో ప్రయాణిస్తుండగా, కురవి శివారును దాటిన కొద్దిసేపటికే భారీ గాలివాన కారణంగా వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనున్న చెట్టును ఢీకొని పల్టీలు కొడుతూ పక్కనే ఉన్న గోతిలో పడిపోయింది.ఆ సమయంలో చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న గ్రామీణ సీఐ అంజలి పోలీసు సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని కారులో చిక్కుకున్న వెంకటేశ్వర్లు ను సురక్షితంగా బయటకు తీసి రక్షించారు. అనంతరం ఆయనను సురక్షితంగా తన బావమరిది ఇంటికి పంపించారు.ఈ ప్రమాదంలో వెంకటేశ్వర్లు కు ఎలాంటి గాయాలు కాకపోవడం విశేషం.అయితే వాహనం మాత్రం దెబ్బతిన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సహాయక చర్యల్లో పోలీసు సిబ్బంది రమేష్, వీరన్న, సంపత్, విజయ్ పాల్గొన్నారు.సమయస్ఫూర్తితో స్పందించి ప్రాణాలను కాపాడిన గ్రామీణ సీఐ అంజలి ని, సిబ్బందిని స్థానికులు అభినందించారు.



https://prajapratibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
శనివారం
09 మే 2026

### రైతు సంక్షేమమే లక్ష్యంగా

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జాటోత్ హుస్సేన్ నాయక్,జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు.**



**మహబూబాబాద్ మే 8( ప్రజా ప్రతిభ)**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో గూడూరు,నర్సంపేట,కొత్త గూడ,కురవి మరియు ఇతర మండలాల రైతులకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆర్థిక సహాయంతోసిఎస్ఆర్ ( కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) వారు అందించిన స్ప్రే పంపుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించిన జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ దేశాన్ని సరిహద్దులో సైనికులు కాపాడుతున్నారు,దేశం లోపల మనందరినీ కాపాడేది రైతన్నలు రైతు లేకపోతే మనం లేము అందుకే రైతన్నకు అండగా నిలవాలనే లక్ష్యంతో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సిఎస్ఆర్ వారి ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించాం,రైతులకు భరోసా నిలవడం కోసం కృషి చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సి ఆర్ ఎస్ వారికి ప్రత్యేక ధన్యావాదాలు,మహబూబాబాద్ రైతన్నలకు ఎల్లపుడు అండగా కృషి చేస్తూనే ఉంటాం తెలిపారు.ఏ

### కేరళం అడిషనల్ డీజీపీగా నియమించబడ్డ

# లక్ష్మణ్ నాయక్‌కు సన్మానం





**బయ్యారం,ప్రజా ప్రతిభ,మే 8.**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలానికి చెందిన ఐపీఎస్ అధికారి గుగులోతు లక్ష్మణ్ నాయక్ అరుదైన గౌరవం పొందారు. 1997 ఐపిఎస్ బ్యాచ్ చెందిన గుగులోత్ లక్ష్మణ్ నాయక్ ప్రస్తుతం కేరళం రాష్ట్ర అడిషనల్ డీజీపీగా పదోన్నతి పొందిన సందర్భంగా బయ్యారం మండలానికి చెందిన పిఆర్టీయు మండల నాయకులు గుగులోత్ రామారావు,సర్పంచ్ పండు నాయక్, భూక్యా రమేష్ రాథోడ్,రవికుమార్, తరుణ్ లు అడిషనల్ డీజీపీ లక్ష్మణ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.తన విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ అత్యున్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. తమ ప్రాంతానికి చెందిన వ్యక్తి పొరుగు రాష్ట్రంలో ఉన్నత పదవి చెపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు.

### కంబాలపల్లి మొక్కజొన్న కొనుగోలు

### కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ లింగనాయక్.





**బయ్యారం,ప్రజా ప్రతిభ,మే 8.**

బయ్యారం మండలంలోని కంబాలపల్లి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కోయగూడెం సర్పంచ్ లింగానాయక్ సందర్శించారు. మొక్కజొన్న తరలింపు ప్రక్రియ,లారీల ఏర్పాటు వంటి అంశాలపై కొనుగోలు కేంద్ర నిర్వకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ లింగానాయక్ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,బయ్యారం సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి చొరవతో ఏజెన్సీ ప్రాంత రైతులు పండించిన మొక్కజొన్నలను బయ్యారం ఏఎంసి గోడౌన్‌లకు తరలించేలా చర్యలు వేగవంతం చేస్తున్నారని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులందరికీ గిట్టుబాటు ధర వచ్చేలా కృషి జరుగుతుందని అన్నారు.రైతుల సమస్యలను గుర్తించి మొక్కజొన్న కొనుగోలు,నిల్వ,రవాణా గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఎమ్మెల్యేకి సోసైటీ చైర్మన్ కి రైతులందరూ రుణపడి ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోంది రాంబాబు,వార్డ్ మెంబర్ గుగులోత్ వీరు,రైతులు సోమన్న,సూర్నపాక బాషా,పగిడిపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ స్వీయ గణన కార్యక్రమంలో

# పాల్గొనాలి,క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం

**నూతన మెడికల్ కాలేజ్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి,**

**పంట మార్పిడి విధానం, సేంద్రియ ఎరువుల వాడకం నేచురల్ వ్యవసాయంపై రైతులు ముందుకు రావాలి,**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్,**





**మహబూబాబాద్ మే 8 (ప్రజా ప్రతిభ)**

స్వీయ గణన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని వారి యొక్క వివరాలను నమోదు చేసుకోవాలని,తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందని జనాభా గణన కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొని వారి యొక్క ఐడిని పొందాలని సూచించారు,క్షేత్రస్థాయిలో ఇప్పటికే అన్ని విభాగాలలో ప్రభుత్వ ప్రైవేటు ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ తదితర ఉద్యోగస్తులు తమ వివరాలను నమోదు చేసుకున్నారని, మరింత విస్తృత ప్రచారం కల్పించడం కోసం ఈరోజు స్వీయ జనన ప్రచార రథం ప్రారంభించడం జరిగిందని అన్నారు, ఆడియో, వీడియో, వివిధ సామాజిక మాధ్యమాలు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఈ జన గణన పై విస్తృత అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని కోరారు,బ్యాంకింగ్ రంగ వ్యవస్థ సామాజిక బాధ్యతగా రైతులకు అండగా ఉండేందుకు కృషి చేయాలని అందులో భాగంగానే గూడూరు మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ పరికరాలను అందించడం జరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తుందని ప్రతి ఒక్క రైతు వారి హక్కుగా భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే పథకాన్ని వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం పంట మార్పిడి విధానం, అంతర్ పంటలు పామ్ ఆయిల్, కూరగాయలు, తదితర వాణిజ్య, మిల్లెట్స్,పంటలు ద్వారా రైతులు అధిక లాభాలు పొందుతున్నారని ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి పంటలు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, సేంద్రియ ఎరువుల వాడకం, నేచురల్ వ్యవసాయం, తెలియపరచాలని,అధికంగా యూరియా వాడకం వలన భూసారం దెబ్బతింటుందన్నారు.నానో యూరియా పై రైతులు అవగాహన పెంచుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం రవీంద్రబాబు, కమలాకర్, ఏ.రవి, రమేష్, విజయ్ కుమార్, గూడూరు సర్పంచ్ సునీత కుమార్, తదితరులు పాల్గొన్నారు.మహబూబాబాద్ పట్టణంలోని నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజ్ భవనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఇప్పటికే దాదాపుగా పూర్తి అయిన భవనం యొక్క పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి సిద్ధం చేయాలని తెలిపారు, అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, తదితర పనులు పూర్తి కావడంతో మిగిలిన చిన్న చిన్న వర్కులను తక్షణమే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు,ఈ కార్యక్రమాలలో కలెక్టర్ వెంట సిపిఓ శ్రీనివాసరావు, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, వెటర్నరీ జిల్లా అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, ఉద్యాన వన శాఖ అధికారి జి. మరియన్న, ఏ డి ఏ శ్రీనివాసరావు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకట్ లకావత్, ఆర్ అండ్ బి ఈ ఈ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివాహ సంస్కార వేడుక

**హిందూ సంప్రదాయ వేడుకలలో దీపాలను వెలిగిస్తాం**

**జన్మదిన వేడుకలు వివాహ వార్షికోత్సవ వేడుకలు హిందూ సంప్రదాయ ప్రకారం జరుపుకోవాలి**

**వింజమూరి చంద్రమౌళి**



**కొండమల్లేపల్లి మే 08 (ప్రజా ప్రతిభ):**

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన దొడ్డి సుధాకర్ నాగలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకను గాయత్రీ పరివార్ కొండమల్లేపల్లి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దంపతులకు పూలమాలలు వేసి దీపా యజ్ఞం చేసి గాయత్రి మంత్రోపదేశం చేశారు. ఈ సందర్భంగా గాయత్రీ నిర్వాహకులు వింజమూరు చంద్రమౌళి మాట్లాడుతూ మన హిందూ సంప్రదాయ వేడుకలలో దీపాలను వెలిగిస్తామని దేవతామూర్తుల సాక్షిగా పూలు తలపై చల్లుకుంటామని అన్నారు తల్లిదండ్రులు పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు భార్యాభర్తలు ఇద్దరు ద్వి శరీరాలు ఒకే ఆత్మగా కలిసి ఉండాలన్నారు మన నడవడిక నలుగురికి ఆదర్శంగా ఉండాలన్నారు అంతకు ముందు రోజు బచ్చు వెంకటేశ్వర్లు ధనమ్మ దంపతులకు గంటగిరి శోభారాణి దంపతులకు వివాహ సంస్కారాన్ని ఘనంగా నిర్వహించారు గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో జన్మదిన సంస్కారం వివాహ వార్షికోత్సవ సంస్కారం గాయత్రీ యజ్ఞం ఉచితంగా నిర్వహించబడునని ప్రతి హిందూ కుటుంబం ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు కార్యక్రమానంతరం భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని సుధాకర్ నాగలక్ష్మి దంపతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దాచేపల్లి వెంకటేశ్వర్లు నూతన గంటి జగన్ నేలంటి వెంకటేశ్వర్లు నీల లక్ష్మయ్య బచ్చు వెంకటేశ్వర్లు చెట్లపల్లి శ్రీనివాస్ బెలిదే రాజు తెరాట్పల్లి శ్రీనివాస్ బండారు సుధాకర్ జయ శ్రీ గాజుల వాణి వేరుకొండ రాము అలుగుబెల్లి నాగార్జున రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**బూరుగు కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు**




**చౌటుప్పల్, మే08(ప్రజా ప్రతిభ)**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్సిస్టు)సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఇంటింటికి సర్వే సిపిఎం..పోరుబాట....కార్యక్రమం ద్వారా సర్వే నిర్వహించడం జరిగిందని,సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం కరపతన విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.....ఈనెల 12న చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ నందున జిల్లా సమగ్రంగా గ్రామంలో,మున్సిపాలిటీలోని,స్థానిక ప్రజా సమస్యల కార్యాచరణ రూపొందించడానికి సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు.ఈ సమస్యనైనా పోరాటాల ద్వారా సాధించడం అని అన్నారు.సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పోరాటాల కార్యచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్,సిపిఎం పార్టీ నాయకులు బండారు నరసింహ,బత్తుల దాస్,దండ అరుణ్ కుమార్,గోపగోని లక్ష్మణ్,పర్ని ధర్మారెడ్డి,తూర్పునూరు మల్లేశం,బోయ యాదయ్య,అంతటి అశోక్,కొండే శ్రీశైలం,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ పాల్గొనడం జరిగింది....



https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts


# రామచంద్రపురంలో మినీ బ్యాంక్ సెంటర్లలలో ఘరణా మోసం..?


## -బయోమెట్రిక్ వేలిముద్రలతో మినీ ముసుగులో మనీ దర్జాగా దోపిడీ...!

## -10 సంవత్సరాల్లో కోట్లల్లో దందా చేసినట్టు ఆరోపణలు..?

బయ్యారం,ప్రజా ప్రతిభ,మే 8.

బయ్యారం మండలంలో ఏజెన్సీ గ్రామాలలో మినీ బ్యాంక్ యాక్సిస్ యాపులతో వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో సొమ్మును మినీ బ్యాంకుల పేరుతో కోట్ల రూపాయలను గుట్టు చప్పుడు కాకుండా కొల్లగొడుతున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే బయ్యారం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో యాప్ లతో బ్యాంకు వినియోగదారుల ఆధార్ కార్డులతో అనుసంధానమైన బ్యాంకు ఖాతాలోని సొమ్మును వారి అవసరాల నిమిత్తం డబ్బులు డ్రా చేసేందుకు మినీ బ్యాంకులకు వస్తున్న సెంటర్లలో ఖాతాదారులకు అసలైన బ్యాంకు బ్యాలెన్స్ వివరాలు తెలియ పరచకుండా వారి ఒక్కొక్కరి ఖాతాల్లో సొమ్మును లక్షల రూపాయలు కాజేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు.ఈ వ్యవహారం సుమారుగా 10 సంవత్సరాల నుండి మినీ బ్యాంకు సెంటర్ ల ద్వారా ఆర్థిక లావాదేవీలు జరుపుతున్న విషయం విధితమే..! మినీ బ్యాంకులవారు ఆయా గ్రామాలలో బ్యాంకు ఖాతా, ఆధార్ నెంబర్,ఫోన్ నెంబర్ తో లింక్ అయి ఉన్న ఖాతాల వారు తమ అవసరాలను తీర్చుకోవడానికి మినీ సెంటర్లకు వెళ్లి వారి ఖాతాలోని డబ్బుల వివరాలను తెలుసుకొని వారికి కావలసిన డబ్బులను అడిగి తీసుకోవడం పరిపాటి,ఇదే అదునుగా భావించిన మినీ బ్యాంక్ సెంటర్ల వారు నిరక్షరాస్యులు, వృద్ధులు, వికలాంగులు ,మహిళలు ,రైతులు, విద్యార్థుల, బ్యాంకు ఖాతాల నెంబర్ లేకుండానే, ఆధార్ నెంబర్తో పేనియర్ యాప్ ద్వారా రామచంద్రపురం గ్రామంలో ఓ మినీ బ్యాంక్ సెంటర్ నిర్వాహకుడు పెద్ద ఎత్తున బ్యాంకు లావాదేవీలలో ఎటువంటి రశీదులు వినియోగదారులకు ఇవ్వకుండా భారీ ఎత్తున లక్షల రూపాయల మోసాలకు పాల్పడినట్లు గ్రామస్తుల నుండి సమాచారం.రామచంద్రాపురం,రెడ్యా తండా,కస్తూరి నగరం,మెట్ల తిమ్మాపురం,చింతోని గుంపు, కంబాలపల్లి,భీమ్లా తండా,అల్లిగూడెం, చర్లపల్లి,భద్రుతండ,పెంకుతండ, సింగారం తండా,జగత్రావుపేట తదితర గ్రామాలలోని బ్యాంకు ఖాతాలలో పే నియర్ యాప్ ద్వారా రామచంద్రాపురంలో హర్షిత మినీ బ్యాంకు సెంటర్ నుండి భూక్య పూలి, ధరావత్ మల్సూర్,జరుపుల భీమా, ధరంతో హరిలాల్ ,అంగోత్ కాంతి, అంగోత్ సూర్య, బానోత్ వీరన్న,ఖాతాలలో బయోమెట్రిక్ తప్పుడు సమాచారంతో వేల రూపాయలు వారి ఖాతాల్లో సొమ్మును పలు దఫాలుగా పెద్ద ఎత్తున కోట్ల రూపాయల ఆర్థిక లావాదేవీలు జరగడంతో బ్యాంకు ఖాతాలవారిని పెద్ద ఎత్తున మోసగించిట్లు తెలిసింది. మినీ బ్యాంకు వెయ్యి రూపాయలకు 20 రూపాయల కమిషన్ తీసుకుంటూ, యాప్ ల నుంచి వచ్చిన కమిషన్లను ఖాతాలోని సొమ్మును అసలు ఉన్నదాని కంటే తక్కువ బ్యాలెన్స్ చెప్పి,బయోమెట్రిక్ పై వేలిముద్రలతో పలుమార్లు వేయించుకొని డబ్బులను దొంగ చాటుగా డ్రా చేసుకున్నట్లు,






నిర్వాహకుడి ఖాతాలోకి మళ్లించినట్లు, డివిజన్ డెబిట్ అయినట్లు రిజిస్టర్లు నమోదు చేసుకోవడం జరిగినట్లు గ్రామస్తులు ఆరోపించారు.టిజీవీబీ బ్యాంకు ఖాతాదారురాలు గుగులోత్ రాజలి ఈనెల 5 న రామచంద్రపురం లోని మినీ బ్యాంకు సెంటర్ కు నా ఖాతాలోని సొమ్మును పరిశీలించగా, మినీ బ్యాంకు నిర్వాకుడు నా ఖాతాలోని సొమ్ము 7 వేల రూపాయలు ఉన్నాయని నమ్మబలికి ఉన్నదానికంటే తక్కువ చూపి 6 వేల రూపాయలు బయోమెట్రిక్ తో నా వేలిముద్ర ద్వారా డబ్బులు ఇచ్చాడు. వంద రోజుల పనికి వెళ్లగా నా ఖాతాలో 11వేల రూపాయలు పడినట్లు తెలియడంతో 7వేలు వచ్చినట్టు చెప్పి 6 వేలు నా చేతికిచ్చి, 4వేలు మీని సెంటర్ నిర్వాకుడు కాజేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అనుమానం వచ్చిన బాధితురాలు ఈ నెల ఆరున బ్యాంకుకు వెళ్లగా బయ్యారం మరో మినీ బ్యాంకు సెంటర్లో తమ బ్యాంకు బ్యాలెన్స్ వివరాలను పరిశీలించుకోగా ఈనెల 5న పదివేల రూపాయలు డ్రా చేసినట్లు ఉన్నదని నిర్వాహకురాలు స్టేట్ మెంట్ కాగితం యాప్ నిర్వాహకుడి చూపడంతో,అసలు విషయం బయటకు వస్తుందేమోనని,4 వేల రూపాయలు డబ్బులు బాధితురాలు ఇంటికి వెళ్లి ఇవ్వడంతో పలు అనుమానాలకు తావిస్తుందని బాధితురాలు తెలిపారు.మినీ బ్యాంకులో మనీ దోపిడి పై ఏజేన్సీ గ్రామాలలో ఖాతాదారుల ఆందోళన. మినీ బ్యాంకులలో ఖాతాదారుల నిరక్షరాస్యతను ఆసరా చేసుకొని వారి నుంచి మండలంలో కోట్ల రూపాయల దండుకున్నట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.మిని బ్యాంకుల మని గత పది సంవత్సరాల నుండి యదేచ్ఛగా అక్రమార్కులకు మిని బ్యాంక్ సెంటర్ లు అడ్డాలుగా కొనసాగుతుండటంతో బ్యాంకు ఖాతా దారులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు.ఏజెన్సీ గ్రామాలలో ఇప్పటికైనా అధికారులు స్పందించి మినీ బ్యాంకు ద్వారా సేవలను మరింత సురక్షితం చేసి ఖాతాదారులకు బ్యాంకుల పట్ల నమ్మకం కలిగించే విధంగా చర్యలు ఉండాలని పలువురు వేడుకుంటున్నారు.దీనిపై మండలంలోని సంబంధిత ఎస్బిఐ యూనియన్ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్లను వివరణ కోరగా మినీ యాపు వారు అన్ని బ్యాంకుల నుండి యాక్సెస్ తీసుకొని ప్రైవేట్ కంపెనీకి అప్పజెప్పడం జరుగుతుందని వారి జరిపిన ఆర్థిక లావాదేవీలు మా వద్ద ఉండవని వారికి ఐడి ద్వారానే వారికి క్రెడిట్ డెబిట్ చూపెడుతుందని తెలిపారు.ఆర్థిక లావాదేవీల విషయంలో మా దగ్గర పూర్తి సమాచారం తెలియదని తెలిపారు.

# సమీకృత మార్కెట్ వ్యాపారులకు వరప్రదాయని

## వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి

## వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 8 (ప్రజా ప్రతిభ

అన్ని వసతులతో సదుపాయలతో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయాన్నీ సద్వినియోగం చేసుకోవాలి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలోని పాత మార్కెట్ యార్డు ప్రాంతంలో నూతనంగా సకల సదుపాయాలతో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయంలోని మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ అస్యూరెన్స్ కార్యాలయాన్ని శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి గారు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవితో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ సమీకృత మార్కెట్ సముదాయం పూర్తి అయి దాదాపు సంవత్సరం పైగా అవుతున్నప్పటికీ షాపుల అద్దె ఎక్కువగా ఉండటంతో షాపులు తీసుకోడానికి వ్యాపారస్తులు ఎవరు ముందుకు రాలేదన్నారు.లిపరిస్థిని గమనించి జిల్లా కలెక్టర్ తో సమన్వయం చేసుకొని నిర్ణయించిన రేట్లలో సగానికి తగ్గించి ప్రతిపాదనలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను పంపించగా అట్టి ప్రతిపాదనలు ఆమోదించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.బి సమీకృత మార్కెట్ లో షాపులు పొంది ప్రార్భోత్సవాలు చేసుకున్న రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది, దస్తావేజు లేఖరులకు శుభాకాంక్షలు తెలిపారు.సమీకృత మార్కెట్ సముదాయంలో ఇంకా డిమాండు ఉందని, జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అవసరమైన వారందరికీ షాపులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సమీపంలో ఉన్న టౌన్ హాల్ ను సైతం వినియోగంలోకి తీసుకువస్తామని అదేవిధంగా దాని చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో బంగారు షాపులను నిర్మించి ఇక్కడే గోల్డ్ బజార్ ఏర్పాటుకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.ప్రస్తుతం కొన్ని వసతి గృహాలు అద్దె భవనాల్లో ఉన్నాయని, త్వరలోనే ప్రభుత్వ భవనాల్లోకి మార్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.దాదాపు ఒకటిన్నర సంవత్సరాల నుండి నిరుపయోగంగా పడిఉన్న సమీకృత మార్కెట్ సముదాయాని ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల షాపు ధరలు తగ్గించి లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా షాపుల కేటాయింపు చేయడం జరిగిందన్నారు.గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న షాపులకు డిమాండు ఉంటుందనీ కానీ పై అంతస్తులో తీసుకోడానికి ఎవరు ఇష్టపడరు అన్నారు.లిఅందుకే పై అంతస్తులో రిజిస్ట్రేషన్ శాఖ పెట్టడం వల్ల డిమాండు పెరిగి అన్ని షాపులకు డిమాండు,పెరిగిందన్నారు.పట్టణం మధ్యలో సమీకృత మార్కెట్ ఉండటం చాలా బాగుందని తెలిపారు.గత పాలకులు అసంపూర్తిగా వదిలిన భవనానికి దాదాపు 23 లక్షలు అదనంగా ఖర్చు చేసి ట్రాన్స్ ఫార్మా సైతం ఏర్పాటు చేసి నేడు వినియోగంలో తెచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి, జిల్లా రిజిస్ట్రార్ ఫణీంద్ర, సబ్ రిజిస్ట్రార్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్.మహేందర్.జి.

ములుగు జిల్లా బ్యూరో, మే 8, ప్రజా ప్రతిభ

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్.మహేందర్.జి. సంబధిత అధికారులను ఆదేశించారు.

శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ అంశాలపై జిల్లా అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు 13.05.2026 నుండి 21.05.2026, ప్రాక్టికల్ పరీక్షలు 22.05.2026 నుండి 25.05.2026 వరకు జరగనున్నాయని తెలిపారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని, పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామని, పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, బందోబస్తు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, పోస్టల్ సేవలు తదితర అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ జనరల్ విభాగంలో 1050 మంది, వోకేషనల్ విభాగంలో 39 మంది, ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో 227 మంది, వోకేషనల్ విభాగంలో 19 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి.ఐ.ఇ.ఓ నాయిని వీరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# బయ్యారంలో పారిశుధ్య పనులను పరిశీలించిన సర్పంచ్



బయ్యారం,ప్రజా ప్రతిభ,మే 8.

బయ్యారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నుండి పెట్రోల్ బంకు వరకు రోడ్డు పక్కన వున్న చెత్త చెదారం,చెట్లను జేసీబీతో తొలగిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ శుక్రవారం పరిశీలించారు.బయ్యారంమేజర్ గ్రామపంచాయతీలో ఈ వేసవిలో త్రాగు నీటి సమస్యలు రాకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్తూ,నీటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటు,రాబోవు వర్షాకాలంలో దృష్టిలో ఉంచుకొని పారిశుద్యంపై దృష్టి పెడుతున్నామన్నారు.పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ సూచించారు.ఈ కార్యక్రమం పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎదురెదురుగా రెండు బైక్‌లు ఢీ..

## -వ్యక్తికి తీవ్ర గాయాలు





బయ్యారం, ప్రజా ప్రతిభ ,మే 8.

బయ్యారం మండలం సత్యనారాయణపురం అలిగేరు బ్రిడ్జి వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి.మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు బైక్ పై వెళుతున్న కారేపల్లి గ్రామానికి చెందిన చాట్ల సంపత్ (36)ను బయ్యారం వైపు నుండి వస్తున్న ఐస్ క్రీమ్ బండి బలంగా ఢీ కొట్టింది.రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఈ సంఘటనలో సంపత్ కు కుడికాలు తొడ వద్ద ఫ్రాక్చర్ అయిందని స్థానికులు తెలిపారు.తీవ్ర రక్తస్రావాన్ని గమనించిన స్థానికులు 108 కు కాల్ చేయగా బయ్యారం 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి శ్రీను,పైలెట్ అశోక్ వెంటనే ప్రమాదం జరిగిన ప్రదేశానికి చేరుకొని గాయపడిన వ్యక్తికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం చికిత్స కోసం మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కు తరలించిన్నట్లు వారు తెలిపారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది




## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దింపుతారు

## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రకార్యదర్శి ఆర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్

నడిగూడెం, మే 08 (ప్రజా ప్రతిభ):

తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని, రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్వీ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం నడిగూడెంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అరాచక పాలనను గద్దె దించాలని కోరుకుంటున్నారని అన్నారు.రాష్ట్రంలో మాజీ డీజీపీ భార్య హత్యకు గురికావడం, కరీంనగర్‌లో పట్టపగలు జువెలరీ షాప్‌లో దొంగతనం జరగడం వంటి ఘటనలు శాంతిభద్రతలు ఎంత దారుణంగా ఉన్నాయో చెప్పే ఉదాహరణలని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం నేరస్తులను పట్టుకోవడంలో విఫలమైందని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర శాంతిభద్రతల కంటే ఢిల్లీకి మూటలు పంపడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని ఆరోపించారు.రాష్ట్రాన్ని కాంట్రాక్టర్ల రాజ్యంగా మార్చేశారని, ముఖ్యంగా కొందరు రెడ్డి వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లకే భారీ పనులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. 2022లో వరంగల్ బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన నియోజకవర్గంలో ఎంతమంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కాంట్రాక్టర్లకు పనులు ఇచ్చారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి బినామీ కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల పనులు అప్పగిస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలో మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడలో ఇటీవల జరిగిన దారుణ ఘటనలు, దళిత యువకులపై దాడులు రాష్ట్ర పరిస్థితికి నిదర్శనమని అన్నారు. హోంశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతూ బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టించి జైలుకు పంపాలని చూస్తున్నారని విమర్శించారు. కరీంనగర్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిపై జరిగిన దాడి అన్యాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒకటేనని, ప్రజలను మోసం చేసే రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు.ప్రజల కోసం పోరాడే బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అణగదొక్కాలని చూస్తున్నప్పటికీ ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే రోజు ఎంతో దూరంలో లేదని, తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పళ్ళ నర్సిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు భువనగిరి ఉపేందర్, కాసాని ఉపేందర్, మండల సమన్వయకర్త అనంతుల ఆంజనేయులు, మైనార్టీ నాయకులు జలీల్ అహ్మద్, ఉద్యమకారుడు దున్న ప్రవీణ్, నాయకులు మేకల గంగరాజు, తంగేళ్ల మహేష్, ఎస్కే జాన్ షరీఫ్, కంభంపాటి నాగేశ్వరరావు, బీరవెల్లి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వీరనాగమ్మ పండుగ సంబరాలు

**- పాల్గొన్న మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి , శ్రీనివాస్ గౌడ్**



కల్వకుర్తి ఏప్రిల్ 08, ( ప్రజా ప్రతిభ ) ;

పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు అని దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రులు డాక్టర్ చర్ల కోల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి గ్రామంలో శుక్రవారం రోజు శ్రీ వీర నాగమ్మ పండుగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా మాజీ మంత్రులు డాక్టర్ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామస్తులు స్థానిక ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేశ్ తో పాటు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరారెడ్డి, రాష్ట్ర,జిల్లా మండల నాయకులు, సర్పంచులు ,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**- కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్ శేఖర్ యాదవ్**




కల్వకుర్తి ఏప్రిల్ 08, (ప్రజా ప్రతిభ ) ;

రైతులు పండించిన పంటను దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించాలని జకినాలపల్లి సర్పంచ్ శేఖర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని జకినాలపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ( ఐకేపీ) ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం జంగయ్య సీసీలు పోశయ్య రామస్వామి గ్రామ సమాఖ్య సంఘం అధ్యక్షురాలు మమత, గ్రామ వార్డు సభ్యులు, వి వో ఏ చిట్టెమ్మ,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.ం

## జనగణనపై అవగాహనకు వాక్ కార్యక్రమం

**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**



ములుగు జిల్లా బ్యూరో, మే 8, ప్రజా ప్రతిభ

జన గణనలో భాగంగా మొట్టమొదటి దశ హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ఈ నెల 11వ తేదీ నుండి వచ్చే నెల 9వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లాలో జరగనుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.జనగణన--2027లో ప్రతి పౌరుడు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు జనగణనపై శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయం వద్ద "జనగణన అవగాహన వాక్" ను చేపట్టారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరై, జనగణన అవగాహన వాక్ ను జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యాన్ని మే 10వ తేదీ వరకు తమ వ్యక్తిగత సెల్ ఫోన్ లేదా ల్యాప్‌టాప్ ద్వారా, ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని, పూర్తయిన తర్వాత ఒక యూనిక్ ఐడీ జనరేట్ అవుతుందని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు. ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడీ చూపిస్తే సరిపోతుందని అన్నారు.ఈ గృహ గణనలో భాగంగా ఎన్యుమరేటర్లు సుమారు 33 ప్రశ్నలు అడుగుతారని, ఇంట్లో మంచినీటి సౌకర్యం, కారు, టీవీ, సెల్ ఫోన్ వంటి పలు కనీస సౌకర్యాల గురించి సమాచారం నమోదు చేస్తారని తెలిపారు. ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని, సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలను ఆర్టీఐ చట్టం కింద కూడా ఎవరికీ ఇచ్చే అవకాశం ఉండదని తెలిపారు.ఈ హౌస్ లిస్టింగ్ 2027 ఫిబ్రవరిలో జరిగే ప్రధాన జనాభా గణనకు మొదటి దశ అని, ఎన్యుమరేటర్లు అడిగే ప్రశ్నలకు ప్రజలు సరైన సమాధానాలు చెప్పి సహకరించాలని, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్.మహేందర్.జి,ఆర్డీఓ వెంకటేష్,వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు,ఎంఈవోలు ,సిబ్బంది,యువత, విద్యార్థులు, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి లక్ష్మీనారాయణ

**రాజకీయాల్లోకి బలమైన బీసీ నాయకులు**

**వనపర్తి లో రిటైర్డ్ అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ**

**కొల్లాపూర్, వనపర్తి, లో ప్రజా డాక్టర్ పగిడాల ప్రభంజనం**

**బలమైన బీసీ నాయకులకు బలం ఉంటుందా?**

**అణిచివేతకు గురవుతున్న బీసీ నాయకులు**

**రాబోయే రాజకీయాల్లో పెను మార్పులు**

**వచ్చే ఎన్నికల్లో బహుజనుల రాజ్యం సాధ్యమేనా!!**


**ప్రజల్లో బలంగా బీసీ నినాదం**

మహబూబ్ నగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 8 (ప్రజా ప్రతిభ)



తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాలలో బలమైన బహుజన నాయకులు బీసీ ముద్దుబిడ్డలు రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. ఇందులో ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి నియోజకవర్గం నుంచి ఇటీవల గద్వాల అదనపు కలెక్టర్ గా పనిచేసిన వి లక్ష్మీనారాయణ రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు వనపర్తి నియోజకవర్గంలో చర్చ కొనసాగుతుంది. గతంలోనే ఆయన రాజకీయాల్లోకి రావాలని వనపర్తి నియోజకవర్గ ప్రజలు బలమైన బీసీ నినాదాన్ని వినిపించారు. వనపర్తి నియోజకవర్గంలోని ఖిల్లా గణపురం మండలంలోని అప్పారెడ్డిపల్లిలో 1965 లో జన్మించిన లక్ష్మీనారాయణ ఆ తర్వాత రెవెన్యూ శాఖలో 1995 సంవత్సరంలో గ్రూప్ 2 ఉద్యోగం సాధించి డిప్యూటీ తాసిల్దార్ గా ఎంపికయ్యారు. ఆ తర్వాత 1996 జూలై 23న ఆయన పదవి బాధ్యతలు చేపట్టారు. మొట్టమొదటి ఉద్యోగం మహబూబ్నగర్ జిల్లాలోని అడ్డాకుల మండల కేంద్రంలో రెవెన్యూ శాఖలో పనిచేశారు. 2000 సంవత్సరంలో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా పనిచేసిన లక్ష్మీనారాయణ 2001లో వనపర్తి జిల్లాలోని గోపాల్ పేట మండల తహసీల్దారుగా పనిచేశారు. ఆ తర్వాత 2011 సంవత్సరంలో రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టి రికార్డు రూములను పటిష్టంగా అమలు చేస్తూ 2013 నుంచి 2014 వరకు డిప్యూటీ కలెక్టర్గా ఆయన పదోన్నతి పొందారు. తిరిగి హైదరాబాదులోని కుతుబులాపూర్ లో భూభారతి ప్రాజెక్టులో విధులు నిర్వహించారు. 2015 నుంచి 2016 వరకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జడ్పీ సీఈఓ గా పనిచేసిన లక్ష్మీనారాయణ అదే సమయంలో దిష్టి సివిల్ సప్లై అధికారిగా బాధ్యతలు చేపట్టి ఆ తర్వాత గద్వాల ఇన్చార్జి ఆర్డీవో గా పని చేశారు. 2018 నుంచి 2020 వరకు జాయింట్ డైరెక్టర్ హైదరాబాదులో భూభారతి ప్రాజెక్టులో బాధ్యతలు చేపట్టి ఆయన పేరు ప్రతిష్టలు పొంది రెవెన్యూ శాఖకు గుర్తింపు తెచ్చారు. ఆ తర్వాత 2020 నుంచి 2022 వరకు అదనపు కలెక్టర్ రెవెన్యూ విభాగం కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి జెయింట్ కలెక్టర్ గా పని చేశారు. ఆ తర్వాత 2023 నుంచి 2024 హైదరాబాద్ గ్రేటర్ మున్సిపాలిటీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పని చేసిన లక్ష్మీనారాయణ తిరిగి 2024 సెప్టెంబర్ 30 నుంచి 2026 ఏప్రిల్ 30 వరకు జోగులమ్మ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్గా పని చేస్తూ పదవి విరమణ చేపట్టారు. రెవెన్యూ శాఖలో రైతులే ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తక్షణమే స్పందిస్తూ పరిష్కరిస్తూ ప్రజల గుండెల్లో రైతుల కష్టాలు నష్టాలు తెలిసిన రెవెన్యూ శాఖ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ గా అనేక బాధ్యతలు చేపట్టిన లక్ష్మీనారాయణ వనపర్తి నియోజకవర్గం వర్గానికి చెందిన ఒక బలమైన బీసీ నాయకుడుగా ఈ ప్రాంతంలో పేరు ప్రతిష్టలు ఉన్నాయి. ఆయన పదోన్నతి పొందిన వెంటనే రాజకీయాల్లోకి రావాలని వనపర్తి నియోజకవర్గ ప్రజల డిమాండ్ మేరకు త్వరలోనే రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటివరకు ఎంతోమంది వనపర్తి నియోజకవర్గంలో పాలించిన అగ్రవర్ణాలకు చరమగీతం పాడాలని బీసీల రాజ్యాధికారం రావాలని బీసీల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూపిస్తున్న ప్రేమలు చేస్తున్న హైడ్రామాలు తప్పుడు జనాభా లెక్కలు రాజకీయాలలో విద్యాపరంగా ఉద్యోగ పరంగా సామాజికంగా అత్యధిక జనాభా కలిగిన బీసీలను అణచివేస్తున్న విషయాల పట్ల తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో 2028 సంవత్సరంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటాయని రాజకీయ విశ్లేషకుల ద్వారా తెలుస్తుంది. జనాభాలో బీసీలు ముందంజ ఉన్నప్పటికీ రాజకీయ పదవుల్లో వెనకంజ ఉన్నట్లు కొంతమంది ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలలోని బీసీ బలమైన నాయకులు ఉన్నప్పటికీ అగ్రవర్ణాలకు తొత్తులుగా పనిచేస్తూ బానిసలుగా బతుకుతున్నారని ప్రజల్లో బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికి వనపర్తి నియోజకవర్గంతో పాటు కొల్లాపూర్ ,నాగర్ కర్నూల్, కల్వకుర్తి, నారాయణపేట, మహబూబ్నగర్, గద్వాల తదితర నియోజకవర్గాలలో బీసీ నాయకులను అణచివేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అందుకే బలమైన బీసీ నాయకులు వచ్చే ఎన్నికల్లో రంగ ప్రవేశం చేసి రాజ్యాధికారం దిశగా పయనిస్తున్నట్లు సమాచారం. బీసీ నాయకులకు గెలుపు కోసం బిసి ప్రజలు బహుజన లోకం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటు ఎన్నికల్లో బలమైన బీసీ నాయకులను గెలిపించాలని ఎంతకాలం ఊడిగం చేయాలని బహుజనను గమనించుకోవాలని పలువురు బీసీ సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. లక్ష్మీనారాయణ రాకతో రాజకీయాలలో ప్రకంపనాలు మొదలయ్యాయి.

**కొల్లాపూర్, వనపర్తి లో "పగిడాల "ప్రభంజనం**



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి ,కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రజా డాక్టర్ గా ప్రజల మనిషిగా నిరంతరం ప్రజల ఉచిత సేవలు అందిస్తూ ప్రజా డాక్టర్ గా డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి వనపర్తి నియోజకవర్గం లో కొల్లాపూర్ నియోజకవర్గంలో బలమైన బీసీ నాయకుడుగా గత 20 సంవత్సరాల నుంచి వైద్య సేవలతో పాటు రాజకీయ నాయకుడుగా గతంలో తెలుగుదేశం పార్టీలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి ఆ తర్వాత గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో కండువా కప్పుకొని తీర్థం పుచ్చుకున్నారు. కొల్లాపూర్ లో పగిడాల రూరల్ డెవలప్మెంట్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ పేరుతో కొల్లాపూర్ ప్రజలకు నాణ్యమైన ఉచిత ఆపరేషన్లు మందులు పంపిణీ చేసి కొల్లాపూర్ నియోజక వర్గంలో బీసీ ముదిరాజ్ వంశానికి చెందిన శ్రీనివాసరెడ్డి తిరుగులేని నాయకుడిగా ఎదిగినప్పటికీ ఆయన రాజకీయాలలో రాణించలేకపోయారు. కొంతమంది అగ్రవర్ణాల నాయకుల పెత్తనం వల్ల బీసీ నాయకుడు ముదిరాజు వంశానికి చెందిన శ్రీనివాసరెడ్డి రాజకీయాల్లో ఎరుగకుండా కొల్లాపూర్ ప్రాంతంలో పరిపాలించిన రెడ్లు ,దొరల రాజకీయాలకు ఆయన మోసపోయారు. గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కొల్లాపూర్ నియోజక వర్గం తో పాటు వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల గెలుపు కోసం ఆయన ఎంతో కృషి చేశారు. అంతేకాక నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ మల్లురవి గెలుపులో పగిడాల కృషి ప్రశంసనీయం కొల్లాపూర్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, గెలుపు విషయంలో ఆయన ఎంతో కృషి చేశారు. అయినప్పటికీ బీసీ ముదిరాజ్ నాయకుడు పగిడాల శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీలో కార్పొరేషన్ పదవులు నామినేటెడ్ పదవులు దక్కక పోవడం బాధాకరం వనపర్తి జిల్లా కేంద్రంలో సుధా నర్సింగ్ హోమ్ ప్రైవేట్ ఆస్పత్రి నెలకొల్పి వనపర్తి కొల్లాపూర్ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలకు ఉచిత ఆపరేషన్లు ఉచిత చికిత్సలు నిర్వహిస్తూ పేదల పెన్నిధి ప్రజల మనిషి ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకున్న గొప్ప ప్రజా డాక్టర్ గా ఆయనకు పేరు ఉంది. రెండు నియోజకవర్గాలలో ఆయన రాజకీయ ప్రాబల్యం ఉంది. ఎన్నో సంవత్సరాల నుంచి బీసీ డాక్టర్ గా ప్రజా నాయకుడిగా నాయకుడుగా పగిడాల శ్రీనివాస్ రెడ్డి మారుమూల ప్రాంతాల ప్రజలు ఆపదలో ఉన్న అనారోగ్యంతో మరణించిన ఏ కారణంతో చనిపోయిన కూడా ఆ కుటుంబాలను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి తన వంతు సహాయంగా సహాయం అందించిన గొప్ప నాయకుడుగా ప్రజల్లో బలమైన విశ్వాసం నమ్మకం పొందారు. అలాంటి నాయకునీ రాజకీయంగా ఎదగకుండా చేయడం పట్ల ఆగ్రహంతో అత్యధిక జనాభా బీసీ ముదిరాజ్ మత్స్య కార్మికులు ఏకతాటిపై కంకణ బద్ధులైనట్లు తెలుస్తుంది. రాబోయే ఎన్నికల్లో గుర్తింపు లేకపోతే ఒంటరిగా ఎన్నికల్లో బరిలో దిగుతూ తన రాజకీయ ప్రతాపాన్ని చూపిస్తాడని రెండు నియోజకవర్గాలలోని అత్యధిక జనాభా కలిగిన బీసీ తెలుగు ముదిరాజులు హెచ్చరిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాబోయే ఎన్నికల్లో బలంగా వనపర్తి కొల్లాపూర్ నియోజక వర్గాలలో బీసీ నాయకత్వం బలంగా వినిపిస్తుంది.

# వనపర్తి పోస్టల్ శాఖలో సిబిఐ దాడులు!!

**పట్టుబడిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ (ఐపి )అధికారి గోపినాథ్**

**జిడిఎస్ సిబ్బంది అదనపు జీతాలలో పర్సంటేజ్!!**

**లక్షకు 30 వేల రూపాయలు వసూళ్లు**

**అడ్రస్ లేని పోస్టల్ సూపర్డెంట్**

**కొనసాగుతున్న విచారణ**

మహబూబ్ నగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 8 (ప్రజా ప్రతిభ)




వనపర్తి జిల్లా కేంద్రంలోని తపాల శాఖ సబ్ పోస్ట్ ఆఫీస్ లో సిపిఐ అధికారులు జరిపిన దాడుల్లో పోస్టల్ శాఖకు చెందిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ గోపీనాథ్ 30 వేల రూపాయలు లంచం తీసుకుంటున్న సందర్భంలో సిబిఐ అధికారులు ఇన్స్పెక్టర్ పింకీ చటాని తో పాటు ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్ హ్యాండ్ గా వనపర్తి పోస్ట్ ఆఫీస్ లో దాడులు నిర్వహించి పోస్టల్ శాఖలో పనిచేస్తున్న ఐపి గోపీనాథ్ ను అరెస్టు చేసినట్లుఅరెస్టు చేసినట్లు సమాచారం వనపర్తి పోస్టల్ సబ్ డివిజన్ పరిధిలోని పానగల్ మండలం చింతకుంట గ్రామ గ్రామీణ డాక్ సేవక్ జిడిఎస్ గా పని చేస్తున్న నరేష్ యాదవ్ ఇచ్చిన సమాచారం మేరకు ఈ దాడులు కొనసాగినట్లు తెలుస్తుంది. గురువారం సాయంత్రం 7 గంటల నుంచి కొనసాగిన ఈ దాడులు మరుసటి రోజు శుక్రవారం ఏడు గంటల వరకు నిర్విరామంగా సి.బి.ఐ అధికారులు దాడులు కొనసాగిస్తున్న సందర్భంలో అవినీతి అక్రమార్కుడు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ అధికారి గోపీనాథ్ తప్పించుకొని పరారీ అయినా కూడా సంబంధిత సిబిఐ అధికారులు అవినీతిపరుడు గోపీనాథ్ ఫోన్ లొకేషన్ ఆధారంగా కొత్తకోట మండల కేంద్రంలో రెడ్ హ్యాండ్ గా పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలుస్తుంది. ఈ అవినీతిలో గోపీనాథ్ (ఐపి )తో పాటు వనపర్తి పోస్టల్ సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ (ఎస్పీ) ప్రమేయం ఉన్నట్టు తెలుస్తుంది. ఈ విషయం ముందుగానే గమనించిన పోస్ట్ ఆఫీస్ (ఎస్పీ) పరారీలో ఉన్నట్లు సమాచారం. అయినా సిబిఐ అధికారులు ఇందులో ప్రధాన పాత్ర పోషించిన పోస్టల్ సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ (ఎస్పీ) అక్రమాల పైన ఆయనను అరెస్టు చేయడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. ఆ సమయంలో పోస్టల్ సూపర్డెంట్ ఎస్పి సెలవులో ఉన్నట్లు తెలుస్తుంది. అయినప్పటికీ ఆయన పాత్ర కూడా ఉన్నట్లు సిబిఐ అధికారులు గుర్తించినట్లు సమాచారం.పూర్తి వివరాల్లోకి వస్తే గత మూడు సంవత్సరాల నుంచి వనపర్తి సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో పనిచేస్తున్న గ్రామీణ బ్యాంక్ సేవకులు అదనపు డ్యూటీలు (ఓటి) డ్యూటీలు చేసిన జీతభత్యాలు పెండింగ్ లోఉన్న నేపథ్యంలో ఇటీవల ప్రభుత్వం వెంటనే గ్రామీణ డాగ్ సేవకుల అదనపు ఈతపత్యాలను చెల్లించాలని ఆదేశాలు జారీ చేసిందని అదే అదునుగా భావించి వనపర్తి పోస్టల్ సూపర్డెంట్ తో పాటు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ (ఐపి) అధికారి గోపీనాథ్ లక్ష రూపాయలకు 30 వేల రూపాయలు కమిషన్ గా డిమాండ్ చేస్తున్నారని. లక్ష రూపాయల అదనపు జీతానికి 30 వేల రూపాయలు కమిషన్ ఇవ్వాలని రెండు లక్షల రూపాయల అదనపు జీతానికి 60 వేల రూపాయలు ఇవ్వాలని గ్రామీణ బ్యాంక్ సేవక్ (జిడిఎస్) గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పోస్టల్ సేవలు అందిస్తున్న ఉద్యోగుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని అందువల్లనే పానగల్ మండలంలోని చింతకుంట గ్రామీణ డాక్ సేవక్ నరేష్ యాదవ్ ఇచ్చిన సమాచారం మేరకు వనపర్తి పోస్టల్ శాఖ అవినీతి బాగోతం బయటపడింది. అంతేకాక వనపర్తి సబ్ పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ అధికారి గోపీనాథ్ అక్రమ ఆస్తులు బయటపడ్డట్లు అందులో 20 కోట్ల రూపాయల ఆస్తులు ఉన్నట్లు తెలుస్తుంది. మధురైలో 500 గజాల విల్లా తో పాటు విలువైన భూములు అక్రమ ఆస్తులు సిబిఐ అధికారుల విచారణలో బయటపడింది. గోపీనాథ్ పెన్ డ్రైవ్ ఆధారంగా ఆయన అక్రమ ఆస్తులు సిబిఐ అధికారులు గుర్తించినట్లు సమాచారం గోపీనాథ్ అక్రమాలతో పాటు వనపర్తి సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ( ఎస్పీ) ఆస్తులపైన అవినీతిపైన సి.బి.ఐ అధికారులు సమగ్రమైన విచారణ జరుపుతున్నట్లు వనపర్తి సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ అధికారి పరారీలో ఉన్నట్లు తెలుస్తుంది. కష్టపడి సంపాదించుకున్న అదనపు జీతం గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న జీతాలను ఇవ్వడానికి వనపర్తి సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఎస్పీ తో పాటు ఐపి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ అధికారి గోపీనాథ్ చేసిన అవినీతి పట్ల సిపిఐ ఇన్స్పెక్టర్ పింకీ చటాని ఇన్స్పెక్టర్ సంతోష్ జరిపిన దాడుల లో ఇప్పటివరకు 10 లక్షల రూపాయలు ముట్టినట్లు మరో 10 లక్షల రూపాయలు డిమాండ్ చేసినట్లు సిబిఐ అధికారులు విచారణలో తెలిసినట్లు సమాచారం అక్రమ అవినీతి అధికారుల ఆస్తులు 20 కోట్లకు దాటినట్లు సిపిఐ విచారణలో బయట పడ్డట్లు తెలుస్తుంది. ఇంత ఘోరమైన అవినీతి జరిగినా కూడా బయట పెట్టకుండా పోస్టల్ శాఖలో కొంతమంది భయపడి ఉద్యోగ భద్రత కోసం వెనుక ముందు ఆలోచించినప్పటికీ పానగల్ మండలం చింతకుంట గ్రామీణ డాగ్ సేవక్ నరేష్ యాదవ్ పక్క సమాచారం ఇవ్వడంతో ఈ దాడులు జరిగినట్లు తెలుస్తుంది. ఉద్యోగుల సంక్షేమం కోసం బిఎంఎస్ యూనియన్ విధివిధానాలను ఆయన పాటిస్తూ తన ఉద్యోగ భద్రత లేకపోయినా బాగాలేదు కానీ అవినీతిని అంతం చేస్తామని ఒక ధైర్యంతో ధైర్య సాహసంతో ముందుకొచ్చినట్లు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తుంది. పూర్తి సమాచారంతో మీ ముందుకు వస్తాం.



# సమీకృత మార్కెట్‌తో ప్రజలకు సమస్యలు

### సబ్-రిజిస్టర్ కార్యాలయం ప్రజలకు ప్రయోజనం లేదు

### వ్యవసాయ మార్కెట్ నిర్లక్ష్యం

### బిజెపి సీనియర్ నాయకుడు మున్నూరు రవీందర్ ఆరోపణ

మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ మే 8 (ప్రజా ప్రతిభ)

వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల పాత వ్యవసాయ మార్కెట్ యార్డులో గత టీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన సమీకృత వ్యవసాయ మార్కెట్ ప్రజలకు ప్రయోజనం లేదని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు మున్నూరు రవీందర్ ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాల క్రితం లక్షలాది రూపాయలు వెచ్చించి సుందరంగా నిర్మించినప్పటికీ పార్కింగ్ స్థలం లేక సమీకృత మార్కెట్ కు వచ్చే ప్రజలు వినియోగదారులు ఇబ్బందులకు గురవుతారని ఆయన అన్నారు. శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే సమీకృత వ్యవసాయ మార్కెట్ యార్డ్ మొదటి అంతస్తు లో సబ్ -రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రారంభోత్సవం చేశారని రైతులకు వ్యాపారస్తులకు కేటాయించవలసిన షాపులను సరైన క్రమ పద్ధతిలో కేటాయించలేదని అన్నారు. సమీకృత మార్కెట్ లో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఏర్పాటు కోసం తీసుకున్న నిర్ణయం వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని అన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ లోని షాపులు



బాంకిట్టు హోల్ ఇతరులకు వ్యవసాయ మార్కెట్కు సంబంధం లేని వ్యక్తులకు కేటాయించడం సరైంది కాదని ఆయన ఆరోపించారు. సమీకృత మార్కెట్ అపరిశుభ్రంగా ఉన్నప్పటికీ సబ్ రిజిస్టర్ కార్యాలయం ప్రారంభించడం ఎక్కడ చూసినా కార్యాలయం ప్రాంగణంలో చెత్త ధూళి అద్వానంగా ఉన్నప్పటికీ మొక్కుబడిగా కార్యాలయం ప్రారంభం చేసి చేతులు దులుపుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయం పైన జిల్లా కలెక్టర్ కూడా దృష్టి పెట్టకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పుడే ఈ పరిస్థితి ఉంటే రాబోయే రోజుల్లో సమీకృత మార్కెట్ యార్డులో గల షాపులో అధ్వానంగా తయారయ్యే ప్రమాదం ఉందని అన్నారు. సమీకృత మార్కెట్ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని మున్నూరు రవీందర్ ఈ సందర్భంగా సూచించారు.

# ఫేస్ ఫోటో హాజరుతో ఉపాధి కూలీలకు తీవ్ర ఇబ్బందులు

- పని చేసినా కూలీ డబ్బులు రాక కార్మికుల ఆవేదన
- ఓటీపీ లేదా వేలిముద్ర విధానం తీసుకురావాలని కూలీల డిమాండ్
- ఫేస్ ఫోటో హాజరువిధానంలో తక్షణ సడలింపులు
- వేలిముద్ర ద్వారా హాజరు నమోదు సౌకర్యం కల్పించాలి
- నెట్‌వర్క్ లేని ప్రాంతాలకు ఆఫ్‌లైన్ హాజరు అవకాశం..
- ఫేస్ మ్యాచ్ కాకపోయినా పని చేసిన కూలీలకు ప్రతి కూలీ చెల్లింపులు

ములుగు జిల్లా బ్యూరో, మే 08 (ప్రజా ప్రతిభ):



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) గ్రామీణ పేదల జీవనాధారంగా కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం అమలు చేస్తున్న ఫేస్ ఫోటో ఆధారిత హాజరు విధానం ఉపాధి కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ములుగు జిల్లాలోని పలు గ్రామాల కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు ఎక్కువగా ఉండటంతో పని చేసిన కూలీలకు కూడా కూలీ డబ్బులు అందని పరిస్థితి నెలకొంది. ములుగు జిల్లా వంటి గిరిజన ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఆదివాసీ, గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. ఎండాకాలంలో వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో నాలుగు నెలల పాటు కుటుంబాల జీవనోపాధి ప్రధానంగా ఉపాధి హామీ పనులపైనే ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల ఉపాధి కల్పిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, ఫీల్డ్ స్థాయిలో అమలు అవుతున్న ఫేస్ ఫోటో హాజరు విధానం పేద కూలీలకు శాపంగా మారిందని కార్మికులు చెబుతున్నారు. పని ముగిసిన తర్వాత హాజరు నమోదు కోసం తప్పనిసరిగా ఫేస్ ఫోటో తీసి యాప్‌లో అప్లోడ్ చేయాల్సి వస్తోంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు, సర్వర్ అంతరాయాలు, మొబైల్ యాప్ సరిగా పనిచేయకపోవడం వల్ల ఫోటో అప్లోడ్ కాకపోవడం సాధారణమైందని ఫీల్డ్ అసిస్టెంట్లు చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఫోటో మ్యాచ్ కాకపోవడంతో కూలీలను పని స్థలం నుంచే వెనక్కి పంపిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మండుటెండల్లో గంటల తరబడి కష్టపడి పని చేసిన తర్వాత కూడా "ఫేస్ మ్యాచ్ కాలేదు" అనే కారణంతో హాజరు నమోదు కాకపోవడం కూలీలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ముఖ్యంగా మహిళా కూలీలు, వృద్ధులు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. పని చేసినా కూలీ డబ్బులు ఖాతాల్లో జమ కాకపోవడంతో కుటుంబ పోషణ కష్టమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 50 సంవత్సరాలు దాటిన వృద్ధ కూలీల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వయస్సు పెరగడం వల్ల ముఖ కవళికల్లో మార్పులు రావడం, కంటి సమస్యలు, ఎండ ప్రభావం వంటి కారణాలతో ఫేస్ రికగ్నిషన్ సరిగా పనిచేయడం లేదని తెలుస్తోంది. ఫీల్డ్ అసిస్టెంట్లు పలుమార్లు ప్రయత్నించినా ఫోటో అప్లోడ్ విఫలమవుతోందని, ఫలితంగా పని చేసిన రోజులకు హాజరు నమోదు కాక కూలీ డబ్బులు నిలిచిపోతున్నాయని సమాచారం. ములుగు వంటి అటవీ ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు తీవ్రంగా ఉండటం మరో ప్రధాన సమస్యగా మారింది. అనేక గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేకపోవడంతో సాంకేతిక విధానాలు అమలు చేయడం కష్టసాధ్యమవుతోంది. సాంకేతిక లోపాల కారణంగా పేద కూలీల జీవనాధారమైన ఉపాధి హామీ పథకం ప్రభావితమవడం బాధాకరమని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఫేస్ ఫోటో ఆధారిత హాజరు విధానానికి ప్రత్యామ్నాయంగా ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు ఓటీపీ పంపించే విధానం, వేలిముద్ర ఆధారిత హాజరు నమోదు, ఆఫ్‌లైన్ హాజరు నమోదు వంటి ప్రత్యామ్నాయాలను అమలు చేయాలని ఉపాధి హామీ కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నెట్‌వర్క్ సమస్యలు ఉన్న ప్రాంతాలకు ప్రత్యేక మినహాయింపులు ఇవ్వాలని, సాంకేతిక కారణాలతో కూలీల కూలీ డబ్బులు నిలిచిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వేలాది పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ప్రధాన ఆదారంగా కొనసాగుతున్న నేపథ్యంలో, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించాలని ప్రజలు కోరుతున్నారు. పని చేసిన ప్రతి కార్మికుడికి న్యాయంగా హాజరు నమోదు చేసి, సమయానికి కూలీ డబ్బులు అందేలా వ్యవస్థను సవరించాలని ఉపాధి హామీ కూలీలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులకు కనువిప్పు కలిగించే అంశం: సాంకేతికత పేదల జీవనోపాధికి అడ్డంకిగా మారకూడదని, సంక్షేమ పథకాల అమలులో భౌగోళిక పరిస్థితులు, గ్రామీణ వాస్తవాలు, గిరిజన ప్రాంతాల సమస్యలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. "పని చేసిన కూలీకి కూలీ రావాలి గానీ, ఫోటో రాకపోవడం వల్ల ఆకలితో ఉండే పరిస్థితి రావొద్దు" అనే వేదన ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలు ఆవేదన గట్టిగా వినిపిస్తోంది.

# బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరం

### బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరం

### బాలల సంరక్షణ చట్టాలపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలి.

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

ములుగు జిల్లా బ్యూరో, మే 8, ప్రజా ప్రతిభ



శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై రూపొందించిన వివిధ రకాల గోడ పత్రికలు, కరపత్రాలు సంబంధించిన ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారిణి ఈపి ప్రేమలత అధ్యక్షతన జరుగగా జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి మంత్రి సీతక్క ఈ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సమాజం సాంకేతికతతో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇప్పటికీ సమాజంలో బాల్య వివాహాలు జరిపించే చర్యలు సామాజిక అభివృద్ధికి గొడ్డలి పెట్టు అని అన్నారు. వెనుకటి రోజుల్లో ఏ సౌకర్యాలు లేని రోజుల్లో ఎంతో మంది తల్లితండ్రులు తమ ఆడ పిల్లలను చదివించారని, కానీ ప్రస్తుతం ఆడపిల్లలు ఉన్నత చదువులు చదివి ఎంతో గొప్ప స్థాయికి ఎదిగేలా ప్రభుత్వాలు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ కొంతమంది తల్లితండ్రులు మాత్రం తమ పిల్లలకు చిన్న వయస్సులోనే పెళ్ళిళ్ళు జరిపించడం చాలా బాధాకరం అని అన్నారు. ముఖ్యంగా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సిబ్బంది బాల్య వివాహాలను ఆపుతున్న సందర్భంలో చాలా మంది మాకు చట్టం తెలియదు అని అంటున్నారని, కానీ చట్టం గురించి తెలుసుకొని, మనం చేసే ప్రతీ పనీ చట్టానికి లోబడే ఉండేలా జాగ్రత్త వహించాల్సిన బాధ్యత ఈ సమాజంలో ప్రతీ ఒక్కరికీ ఉందని అన్నారు తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమం అయిన విజయవంత అవుతుందని, కావున అంతా కలిసి మన ములుగు జిల్లాను బాలలకు స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దుదామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాలకార్మిక వ్యవస్థ నిషేధం, బాలల పై లైంగిక వేధింపుల నిరోధం, చట్ట బద్ధమైన దత్తత విధానాలు మరియు చిన్నారులకు ఆపదలో చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ కి కాల్ చేసి సమాచారం అందించాలని అలాగే వివిధ బాలల పరిరక్షణ అంశాలపై రూపొందించిన ఈ గోడ పత్రికలు, కరపత్రాలు మరియు బ్రోచర్లు అర్థ వంతంగా ప్రజలకు సులువుగా అర్థమయ్యేలాగా రూపొందించారని సిబ్బందిని అభినందించారు. ఈ ప్రచార సామాగ్రిని వినియోగించి ప్రజలకు బాలల హక్కుల పరిరక్షణ చట్టాలపై మరింత అవగాహన కలిగించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ వికాస్ మీనా ల, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్, మహేందర్ జీ, ఆర్డిఓ, వెంకటేష్ , వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సెలవులలో విద్యార్థులకు సృజనాత్మక శిక్షణ

### మే 11 నుంచి అనాజిపురం మోడల్ స్కూల్ లో 15 రోజులపాటు సమ్మర్ క్యాంపు

### విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి: ప్రిన్సిపల్ కోడి లింగయ్య

పెన్ పహాడ్, మే 08(ప్రజా ప్రతిభ)



విద్యార్థులలో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం కోసం వేసవి సెలవులలో 15 రోజులు పాటు మండల పరిధిలోని అనాజిపురం పిఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ లో సమ్మర్ క్యాంపు నిర్వహించబడుతుందని ప్రిన్సిపల్ కోడి లింగయ్య అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 11 నుండి 25వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ శిబిరం నిర్వహించబడుతుందని ఈ శిబిరంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, కథావిన్యాసం, ఇండోర్ గేమ్స్, గణిత మోడలింగ్, టిఎల్ఎం తయారీ, సైన్స్ ప్రయోగాలు, క్రీడలు, క్విజ్ పోటీలు వంటి అంశాలపై శిక్షణ, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు, మాక్ పార్లమెంట్, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తల్లిదండులు తమ పిల్లల పేర్లు నమోదు చేయించి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 99896 36205 నెంబర్ లో సంప్రదించవలసినదిగా కోరారు.

### రామాపురంలో ఉచిత

# పశు వైద్య శిబిరం నిర్వహణ

### 62 పశువులకు చికిత్స - రైతులకు అవగాహన

### పశుగ్రాస విత్తనాల పంపిణీ



నడిగూడెం, మే 08 (ప్రజా ప్రతిభ):

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నడిగూడెం మండలం రామాపురం గ్రామంలో శుక్రవారం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఉచిత పశువైద్య చికిత్స, అవగాహన శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని రామాపురం సర్పంచ్ బూతుకూరి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని గర్భకోశ వ్యాధులు రాకుండా ముందస్తు చికిత్సలు చేయించుకోవాలని, తద్వారా పాల దిగుబడి పెంచుకోవచ్చని సూచించారు. పాడి రైతులకు పాలు సరైన ధరకు విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మండల పశు వైద్యాధికారి బి. అఖిల మాట్లాడుతూ పాడి పశువుల్లో వచ్చే వ్యాధుల లక్షణాలు, వాటి గుర్తింపు, కృత్రిమ గర్భధారణ, పశుగ్రాస పెంపకం, ఎండాకాలంలో పశువుల సంరక్షణ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన మేలుజాతి దూడల ప్రదర్శన నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సర్పంచ్, ఉపసర్పంచ్ చేతుల మీదుగా రైతులకు అందజేశారు. అలాగే 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలను పంపిణీ చేశారు. శిబిరంలో మొత్తం 62 పశువులకు వైద్య చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం పశు వైద్యాధికారి ఎం. రవికుమార్, పశువైద్య సిబ్బంది సైదులు, గోపాలమిత్ర సూపర్వైజర్ హెచ్. నిది, సబ్బండి కరణాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, వెంకటరమణ, శ్రీను, గోపాలమిత్రలు రామకృష్ణ, నర్సింహారావు, పశుమిత్రులు మహేష్, నరేష్, గోవర్ధన్, తేజ, రైతుసంఘం నాయకులు వీరాంజనేయులు, పాడి రైతులు పాల్గొన్నారు.రి

## పాడి రైతులకు అండగా ప్రభుత్వం

## వెంకటాపురంలో పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు




గుర్రంపోడు మే 8 : ప్రజా ప్రతిభ

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, పశువైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటాపురం గ్రామంలో పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం మరియు దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కోపోల్ పశువైద్య ఉపకేంద్రం పరిధిలోని కోయగురోని బావి గ్రామ పంచాయతీలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముసుగు రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పశువుల ఆరోగ్యంపై రైతులు శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఇలాంటి ఉచిత వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ప్రదర్శనలో మొత్తం 18 గేదె దూడలు, 9 ఆవు దూడలు పాల్గొన్నాయి. ఉత్తమ దూడల యజమానులకు అభినందనలు తెలిపారు. గర్భకోశ వ్యాధి చికిత్సలో భాగంగా 16 గేదెలకు, 12 ఆవులకు చూడి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల పశువైద్య అధికారులు డాక్టర్ సాయి రామ్ చరణ్, డాక్టర్ రమేష్, కోపోల్ ఎలా ఎస్ ఏ మాచర్ల శ్రావ్య, పిట్టలగూడెం ఎలా ఎస్ ఏ గిలకత్తుల స్వాతి, వార్డు సభ్యులు దున్న ఈదయ్య, బండారు మల్లికార్జున్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గోపాలమిత్రలు మరియు గ్రామ రైతులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ద

## ఉచిత పశు వైద్య శిబిరమునకు విశేష స్పందన

### వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి:

### సర్పంచ్ స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి



పెన్ పహాడ్, మే 08(ప్రజా ప్రతిభ):

ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, రైతు వారోత్సవం సందర్భంగా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత పశు వైద్య శిబిరమును గ్రామ సర్పంచ్ శ్రీమతి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ ఏ. వెంకన్న తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశు వైద్యాధికారి మాట్లాడుతూ
ఈ శిబిరంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన 35 దూడల ప్రదర్శన ఏర్పాటు చేశామని, 25 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, 30 గేదెలకు సాధారణ వైద్య చికిత్స అందించామని, 35 దూడలకు నట్టల నివారణ మందులు వేసామని అదేవిధంగా 15 మంది రైతులకు ఉచితంగా ఖనిజ లవణ మిశ్రమాన్ని పంపిణీ చేయడంతో పాటు, 75 శాతం సబ్సిడీపై 50 కిలోల గడ్డి విత్తనాలను అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతారం పశు వైద్యాధికారి డా. కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి బి. అనిల్ కుమార్, సిబ్బంది, గోపాల మిత్రలు మహబూబ్ అలీ, నగేష్, సైదులు, గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేస్ ఫోటో హాజరుతో ఉపాధి కూలీలకు తీవ్ర ఇబ్బందులు

- పని చేసినా కూలీ డబ్బులు రాక కార్మికుల ఆవేదన
- ఓటీపీ లేదా వేలిముద్ర విధానం తీసుకురావాలని కూలీల డిమాండ్
- ఫేస్ ఫోటో హాజరువిధానంలో తక్షణ సడలింపులు
- వేలిముద్ర ద్వారా హాజరు నమోదు సౌకర్యం కల్పించాలి
- నెట్‌వర్క్ లేని ప్రాంతాలకు ఆఫ్‌లైన్ హాజరు అవకాశం..
- ఫేస్ మ్యాచ్ కాకపోయినా పని చేసిన కూలీలకు ప్రతి కూలీ చెల్లింపులు





**ములుగు జిల్లా బ్యూరో, మే 08 (ప్రజా ప్రతిభ):**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) గ్రామీణ పేదల జీవనాధారంగా కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం అమలు చేస్తున్న ఫేస్ ఫోటో ఆధారిత హాజరు విధానం ఉపాధి కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ములుగు జిల్లాలోని పలు గ్రామాల కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అటవీ, ఏజెన్సీ ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు ఎక్కువగా ఉండటంతో పని చేసిన కూలీలకు కూడా కూలీ డబ్బులు అందని పరిస్థితి నెలకొంది.ములుగు జిల్లా వంటి గిరిజన ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఆదివాసీ, గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. ఎండాకాలంలో వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో నాలుగు నెలల పాటు కుటుంబాల జీవనోపాధి ప్రధానంగా ఉపాధి హామీ పనులపైనే ఆధారపడి ఉంటుంది. ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల ఉపాధి కల్పిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, ఫీల్డ్ స్థాయిలో అమలు అవుతున్న ఫేస్ ఫోటో హాజరు విధానం పేద కూలీలకు శాపంగా మారిందని కార్మికులు చెబుతున్నారు.పని ముగిసిన తర్వాత హాజరు నమోదు కోసం తప్పనిసరిగా ఫేస్ ఫోటో తీసి యాప్‌లో అప్లోడ్ చేయాల్సి వస్తోంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యలు, సర్వర్ అంతరాయాలు, మొబైల్ యాప్ సరిగా పనిచేయకపోవడం వల్ల ఫోటో అప్లోడ్ కాకపోవడం సాధారణమైందని ఫీల్డ్ అసిస్టెంట్లు చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లో ఫోటో మ్యాచ్ కాకపోవడంతో కూలీలను పని స్థలం నుంచే వెనక్కి పంపిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.మండుటెండల్లో గంటల తరబడి కష్టపడి పని చేసిన తర్వాత కూడా "ఫేస్ మ్యాచ్ కాలేదు" అనే కారణంతో హాజరు నమోదు కాకపోవడం కూలీలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ముఖ్యంగా మహిళా కూలీలు, వృద్ధులు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారు. పని చేసినా కూలీ డబ్బులు ఖాతాల్లో జమ కాకపోవడంతో కుటుంబ పోషణ కష్టమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.50 సంవత్సరాలు దాటిన వృద్ధ కూలీల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వయస్సు పెరగడం వల్ల ముఖ కవళికల్లో మార్పులు రావడం, కంటి సమస్యలు, ఎండ ప్రభావం వంటి కారణాలతో ఫేస్ రికగ్నిషన్ సరిగా పనిచేయడం లేదని తెలుస్తోంది. ఫీల్డ్ అసిస్టెంట్లు పలుమార్లు ప్రయత్నించినా ఫోటో అప్లోడ్ విఫలమవుతోందని, ఫలితంగా పని చేసిన రోజులకు హాజరు నమోదు కాక కూలీ డబ్బులు నిలిచిపోతున్నాయని సమాచారం.ములుగు వంటి అటవీ ప్రాంతాల్లో మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు తీవ్రంగా ఉండటం మరో ప్రధాన సమస్యగా మారింది. అనేక గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేకపోవడంతో సాంకేతిక విధానాలు అమలు చేయడం కష్టసాధ్యమవుతోంది. సాంకేతిక లోపాల కారణంగా పేద కూలీల జీవనాధారమైన ఉపాధి హామీ పథకం ప్రభావితమవడం బాధాకరమని ప్రజలు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో ఫేస్ ఫోటో ఆధారిత హాజరు విధానానికి ప్రత్యామ్నాయంగా ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్‌కు ఓటీపీ పంపించే విధానం, వేలిముద్ర ఆధారిత హాజరు నమోదు, ఆఫ్‌లైన్ హాజరు నమోదు వంటి ప్రత్యామ్నాయాలను అమలు చేయాలని ఉపాధి హామీ కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నెట్‌వర్క్ సమస్యలు ఉన్న ప్రాంతాలకు ప్రత్యేక మినహాయింపులు ఇవ్వాలని, సాంకేతిక కారణాలతో కూలీల కూలీ డబ్బులు నిలిచిపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వేలాది పేద కుటుంబాలకు ఉపాధి హామీ పథకం ప్రధాన ఆదారంగా కొనసాగుతున్న నేపథ్యంలో, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించాలని ప్రజలు కోరుతున్నారు. పని చేసిన ప్రతి కార్మికుడికి న్యాయంగా హాజరు నమోదు చేసి, సమయానికి కూలీ డబ్బులు అందేలా వ్యవస్థను సవరించాలని ఉపాధి హామీ కూలీలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులకు కనువిప్పు కలిగించే అంశం:
సాంకేతికత పేదల జీవనోపాధికి అడ్డంకిగా మారకూడదని, సంక్షేమ పథకాల అమలులో భౌగోళిక పరిస్థితులు, గ్రామీణ వాస్తవాలు, గిరిజన ప్రాంతాల సమస్యలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రజలు సూచిస్తున్నారు. "పని చేసిన కూలీకి కూలీ రావాలి గానీ, ఫోటో రాకపోవడం వల్ల ఆకలితో ఉండే పరిస్థితి రావొద్దు" అనే వేదన ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలు ఆవేదన గట్టిగా వినిపిస్తోంది.

## సింగిల్ విండో సొసైటీ పాత కమిటీ పునరుద్ధరణ



చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి ని సన్మానిస్తున్న సిబ్బంది లక్ష్మణ్, రవిందర్, వెంకన్న, సైద

### బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం

**పెన్ పహాడ్, మే 08 (ప్రజా ప్రతిభ):**

చీదెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ గా వెన్న సీతారాం రెడ్డి శుక్రవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయనతోపాటు వైస్ చైర్మన్ గా వావిళ్ళ రమేష్ గౌడ్, డైరెక్టర్లుగా గూడపూరి రవి, గడ్డం జగన్మోహన్ రెడ్డి, జూలకంటి సత్యనారాయణ రెడ్డి, నల్లపు శ్రీరాములు, కొండమీది లక్ష్మమ్మ లు బాధ్యతలు చేపట్టగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మణ్, రవీందర్, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి వెంకన్న మృతి బాధాకరం

### మండల కార్యదర్శి వేపూరి సుధీర్



**నడిగూడెం, మే 8 (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి వెంకన్న మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి వేపూరి సుధీర్ అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన వెంకన్న మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొక్క లక్ష్మీ వీణబిక్షపతి, మాజీ ఎంపీటీసీ శెట్టి జ్యోతి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కొత్తపల్లి రమేష్, ఉపేందర్, సురేష్, స్టాలిన్, సురేందర్ తదితరులు పాల్గొని వెంకన్నకు నివాళులర్పించారు.ం

## ముగిసిన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు



**నడిగూడెం, మే 08 (ప్రజాప్రతిభ):**

మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో నిర్వహించిన శ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగిన ఈ ఉత్సవాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బ్రహ్మోత్సవాల చివరి రోజు సందర్భంగా కోలాట బృందాలతో స్వామివారి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. గ్రామ వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపు భక్తులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కుందూరి రామిరెడ్డి, కమిటీ సభ్యులు గార్లపాటి శ్రీనివాస్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాస్, పాతకొట్ల వెంకన్న, నక్క చంద్రం, మాజీ సర్పంచ్ నీలిమా గాంధీ, సోమగాని రామయ్య, వెంకటరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించాలి

### లిబూరుగు కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు



**చౌటుప్పల్, మే08(ప్రజా ప్రతిభ)**

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఇంటింటికి సర్వే సిపిఎం.. పోరుబాట....కార్యక్రమం ద్వారా సర్వే నిర్వహించడం జరిగిందని,సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విస్తృతస్థాయి సమావేశం కరపతన విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ.....ఈనెల 12న చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ నందున జిల్లా సమగ్రంగా గ్రామంలో,మున్సిపాలిటీలోని,స్థానిక ప్రజా సమస్యల కార్యాచరణ రూపొందించడానికి సిపిఎం పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని అన్నారు.ఈ సమస్యనైనా పోరాటాల ద్వారా సాధించడం అని అన్నారు.మావేశంలో జిల్లా వ్యాప్తంగా పోరాటాల కార్యచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్,సిపిఎం పార్టీ నాయకులు బండారు నరసింహ,బత్తుల దాస్,దండ అరుణ్ కుమార్,గోపగోని లక్ష్మణ్,పర్ని ధర్మారెడ్డి,తూర్పునూరు మల్లేశం,బోయ యాదయ్య,అంతటి అశోక్,కొండే శ్రీశైలం,సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ పాల్గొనడం జరిగింది....

# ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకే ప్రజా దర్బార్ కార్యక్రమం

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో, మే 8, ప్రజా ప్రతిభ**





గ్రామాలలోని ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శుక్రవారం ములుగు మండలం జగన్నపేట ఆశ్రమ పాఠశాల లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో జగన్నపేట, మదనపల్లి గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు,డి ఫ్ ఓ వికాస్ మీనా లతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ స్థానిక గ్రామ సమస్యలను అధికారులు ప్రజల వద్దకే ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు.ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలియజేయడానికి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, ఒకే వేదికపై అన్ని శాఖల అధికారులను ఈ కార్యక్రమం ద్వారా అందుబాటులో ఉంటారని ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయవచ్చని అన్నారు. రామప్ప లక్నవరం గ్రావిటీ కెనాల్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ప్రాజెక్టు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, పూర్తయిన తర్వాత రెండు పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పరిసర గ్రామాలకు కూడా ఈ సౌకర్యాన్ని విస్తరించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంలో ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, భూ సమస్యలు, గ్రామీణ రహదారులు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.అమ్మకు అక్షరమాల కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల సభ్యులు అక్షరాస్యత కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. చదువు ప్రతి ఒక్కరికి ఆత్మవిశ్వాసం, గౌరవం తీసుకువస్తుందని, మహిళలు మరింత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డిఓ వెంకటేష్, జగన్నపేట, మదనపల్లి సర్పంచులు, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తహసిల్దార్, యంపిడిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విరాళం అందజేసిన మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి

**వలిగొండ మే 8 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)**


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం రోజు శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారి (బొడ్రాయి అమ్మవారు) విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని శ్రీశ్రీ శ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది అనంతరం శ్రీశ్రీశ్రీ శీతల పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు విరాళంగా 20116/-రూపాయలు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో మల్లేపల్లి గ్రామ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులకు వలిగొండ మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి విరాళం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపి రెడ్డి ఉప సర్పంచ్ మల్గ మాధవి వెంకటేశంలు వార్డు మెంబర్లు మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి వలిగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పొలేపాక జానకి రాములు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిశే రవి పల్లెర్ల రాజు, రేగు శ్రీనివాస్, మల్లేపల్లి గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మల్లేపల్లి గ్రామ బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠకు

**ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు**

వలిగొండ మే 8 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)



వలిగొండ మండల పరిధిలో మల్లేపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ శీతలా పరమేశ్వరి (బొడ్రాయి), కట్టమైసమ్మ మరియు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల పునఃప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి దేవతామూర్తుల పునఃప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే గారు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే గారు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే గారికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండల, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ లో పొన్నం జన్మదిన వేడుకలు

**.తెలంగాణ రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వేడుకలు.**

**మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని-మనోజ్ రావు.**

**వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరు స్వప్న- సదానందం.**





హుజురాబాద్ ప్రతినిధి, మే 08, ప్రజా ప్రతిభ:

శుక్రవారం రోజు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ ఆదేశాల మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని-మనోజ్ రావు, వార్డు కౌన్సిలర్స్, టౌన్ ప్రెసిడెంట్, మండల ప్రెసిడెంట్, కో-ఆప్షన్ మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతి నిధులు పాల్గొన్నారు.

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు.

వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరు స్వప్న సదానందం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్నదినాన్ని పునస్కరించు కుని జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్ ఆవరణలో అభిమానులు కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించి, అనంతరం ఆమె మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావంలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రభుత్వములో భాగస్వామిగా ఉంటూనే తెలంగాణ ఏర్పాటుకు కోసం పోరాటం చేసి పెప్పర్ స్ప్రే దాడులకు గురైన ఎక్కడ వెన్నుచూపని నాయకులు అని అన్నారు. అలాగే వారు పోరాట పటిమను చూసిన భారత నాయకులు తెలంగాణ టైగర్ గా పిలిచేవారు. నేటి ప్రజాప్రభుత్వం ఏర్పడ్డ తరువాత బీసీ కులగణన దిగ్విజయంగా పూర్తి చేసి దేశానికే ఆదర్శంగా నిల బెట్టడములో ముఖ్యపాత్ర నిర్వహించిన ఘనత పొన్నం సొంతం. అంతే కాకుండా రాష్ట్ర రవాణా శాఖను పూర్తి స్థాయి డిజిటల్ చేసి కేంద్ర ప్రభుత్వ ప్రశంశలుఅందుకున్న విజన్ ఉన్న నాయకులు. నిరు పేదలకు అండగా నిలిచి అభివృద్ధిని పరుగులు పెట్టి స్తున్న మంత్రి, పర్యావరణం, దైవ భక్తి, విద్య, వైద్యం అభివృద్ధి పట్ల తనదైన శైలిలో ముందున్న నేటి ఆదర్శ నాయకులు పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు, మార్కెట్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని మంత్రి పొన్నంప్రభాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి రైతులకు, అహమాలీలకు పండ్లుపంపిణీ చేసి మజ్జిగ ప్యాకెట్లు అందించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, డైరెక్టర్లు దిక్షిత్, రాజేశ్వరరావు, శ్యాం, కందల తిరుపతి, మనుపటి సూర్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జూపాకలో మెగా పశు వైద్య శిబిరం

**రైతుల సంక్షేమం, పశు సంపద అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం.**

**రైతు క్షేత్ర స్థాయిలో ఉపయోగ మైన సేవలు, అవగాహన, మద్దతు అందించడమే శిబిరం.**

**జూపాక గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ మహేందర్ జీ.**







హుజురాబాద్ ప్రతినిధి, మే 08, ప్రజా ప్రతిభ:

రైతుల సంక్షేమం, పశు సంపద అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో హుజురాబాద్ మండలం జూపాక గ్రామ పంచాయతీలో సమగ్ర పశుసంవర్ధక సేవా శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెలిపారు. రైతు క్షేత్ర స్థాయిలో ఉపయోగకరమైన సేవలు, అవగాహన, మద్దతు అందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

శిబిరంలో అందించే ముఖ్య సేవలు.

1)సంతానోత్పత్తి శిబిరం,
పశువులలో గర్భ నిర్ధారణ పరీక్షలు, వంధ్యత్వ నివారణ చికిత్స, ఎద గుర్తింపు, సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ, మినరల్ మిక్చర్, డీవార్మింగ్, సమతుల్య ఆహారం గురించిపశువైద్యులు రైతులకు స్వయంగా వివరించనున్నారు.

2)మేలు జాతి దూడల ప్రదర్శన, ముర్రా పాల జాగింవడం, డీవార్మింగ్, టీకాలు, దూడల పోషణ, పరిశుభ్రత, దూడల ప్రత్యేక సంరక్షణ భవిష్యత్తులో పాలిచ్చే పశువులుగా వాటి ప్రాధాన్యత గురించి రైతులకు అవగాహనకల్పించనున్నారు.


3)పశుగ్రాస విత్తనాల పంపిణీ, ఆసక్తి ఉన్న రైతులకుమాత్రమే పంపిణీ చేసి, వారి అంగీకార పత్రాలు తీసుకోనున్నారు. విత్తే విధానం, నీటి నిర్వహణ, కోత దశ పశువులకు ఎలా మేపాలో కూడా వివరించనున్నారు.

4)వేసవి పశు సంరక్షణపై ప్రత్యేక దృష్టి, చల్లని తాగు నీరు, నీడ, గాలి ప్రసరణ, ఎక్కువ ఎండ సమయంలో మేతకు తీసుకెళ్లకుండా తీసుకోవాల్సిన విధానం, దూరిడి, గజ్జి పశువుల మరింత అధిక ఫలితం కోసం ప్రత్యేక సంరక్షణ గురించి రైతులకుతెలియజేయనున్నారు.

ఈ సందర్భంగా జూపాక ఉప సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రణాళిక మా విధి, ప్రజారోగ్యం మా లక్ష్యం అనే నినాదంతో మేము పని చేస్తున్నాం. పశు సంపద బాగుంటేనే రైతుబాగుంటాడు, రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది. కావున గ్రామంలోని రైతులందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ పశువులకు ఉచిత వైద్య సేవలు, సలహాలు పొందగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్ జీ,డా.పి రవీందర్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, డా.అంబీ రాజేష్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, విఎల్ఓ సత్యలక్ష్మి గోపాల మిత్ర అధికారులు, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపెల్లి వెంకటస్వామి, బిఆర్ఎస్ సీనియర్ రమేష్, యమజాల గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**లికోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా చెక్కు అందజేత**




చౌటుప్పల్ మే08(ప్రజా ప్రతిభ)

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోని నిరుపేద కుటుంబానికి అండగా నిలుస్తూ పేదల పెన్నిధి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నరు. చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం గ్రామానికి చెందిన బందెల కృష్ణయ్య కుమార్తె శిల్ప వివాహం సందర్భంగా వారికుటుంబానికి కోమటిరెడ్డి సుశీలమ్మఫౌండేషన్ ద్వారా ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో మునుగోడు ఎన్నికల ఇన్చార్జిపబ్బు రాజ్ గౌడ్ చేతుల మీదగా బాధిత కుటుంబానికి చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కుంట్ల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.....ఆడపిల్ల పెండ్లి అంటేనే పేదవాళ్లకు చాలా భారం,అలాంటి సమయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మా కుటుంబాన్ని ఆదుకున్నారు.ఆయన రుణం తీర్చుకోలేనిది,అని భావుద్వేగానికి గురి అయ్యారు...రి

## నిరుపేద కుటుంబానికి అండగాల నిలిచిన పేదల పెన్నిధి మునుగోడు

**ముద్దుబిడ్డ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



చౌటుప్పల్,మే08(ప్రజా ప్రతిభ)
చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న 14వ వార్డులో ఉన్న పోతన గాని శివ వారి చెల్లెమానస వివాహం సందర్భంగా వారి కుటుంబానికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఒక లక్ష రూపాయలు వారికి ఆర్థిక సహాయం మరియు చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ 14వ వార్డు కౌన్సిలర్ ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్ కోఆప్షన్ నెంబర్ సంద గళ్ళ విజయ్ సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.....

## మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.**

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ కామ్రెడ్డి రామ్ రెడ్డి.**





హుజురాబాద్ ప్రతినిధి, మే 08, ప్రజా ప్రతిభ:

కరీంనగర్ మార్కెట్ రోడ్డులోని వెంకటేశ్వర స్వామి ఆలయం లో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టి మంత్రి దీర్ఘాయుష్షు కోరుతూ, ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, అర్బన్ కార్పొరేషన్ అధ్యక్షులు డాక్టర్ అంజన్ కుమార్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, సీనియర్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, డీసీసీ జనరల్ సెక్రటరీ కామ్రెడ్డి రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే సర్పంచులు ప్రశాంత్ రెడ్డి, లక్ష్మీనారాయణ, చెప్యాల రాజిరెడ్డి, చింతల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. డివిజన్ అధ్యక్షురాళ్లు మమత, సత్యలక్ష్మి, వెంకటలక్ష్మి, దివ్య, సబిత, వసంత, పద్మ, రమ తదితరులు కార్యక్రమంలో పాల్గొని మంత్రి పొన్నంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## తుమ్మనపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశం

**లబ్ధిదారులు అయిన గాజుల సంధ్య రాణి-జనార్ధన్ ఇందిరమ్మ గృహ ప్రవేశం.**

**గ్రామ సర్పంచ్ అన్నాడి మాదవి-రవీందర్ రెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు మిడిదోడ్డి రాజు,**



**హుజురాబాద్ ప్రతినిధి, మే 08, ప్రజా ప్రతిభ:**

శుక్రవారం రోజు ఉదయం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు అయిన గాజుల సంధ్య రాణి-జనార్ధన్ గృహ ప్రవేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నాడి మాదవి-రవీందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బుర్ర విజయ్ కుమార్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు మిడిదోడ్డి రాజు, గ్రామ కారోబార్ మధుకర్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు మిడిదోడ్డి మొగిలయ్య, గాజుల కుమార స్వామి తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## మే 10న మోడీ గారి బహిరంగ సభను విజయవంతం చేయండి



**వేములవాడ, ప్రతినిధి మే 08 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ఈరోజు స్థానిక భీమేశ్వర గార్డెన్ లో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ మొదటిసారిగా ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి విచ్చేస్తున్న సందర్భంగా వేములవాడ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ మీటింగ్ కు వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలి రావాలని కోరారు. అలాగే 12వ తారీకు న కరీంనగర్ లో జరిగే హిందూ ఏక్తా యాత్రకు తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, రేగుల మల్లికార్జున్, కౌన్సిలర్ మైల శ్రీనివాస్, మహంకాళి శ్రీను, వివేక్ రెడ్డి నామాల శేఖర్ మల్లేష్ యాదవ్, బోనాల శివ, నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు: వేములవాడ



**వేములవాడ, ప్రతినిధి మే 08 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో ఈరోజు తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు వేములవాడ పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తిప్పాపూర్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ,వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారని, ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో నాయకులు కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, కౌన్సిలర్లు ఏల శ్రీనివాస్, మరియు పార్టీ శ్రేణులు ,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మిల్లులో ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలి: అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పిన్ లు అందుబాటులో ఉంచాలి.**

**అదనపు కలెక్టర్ గడ్డం నాగేష్..**



**వేములవాడ, ప్రతినిధి మే 08 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైస్ మిల్లులలో ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సరిపడా టార్పిన్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా అదన కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం కోనరావుపేట మండలం కేంద్రం ఏ గ్లాస్పూర్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాగారం, కనపర్తి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొలనూరు గ్రామంలోని మారుతి రైస్ మిల్లు, కనగర్తి గ్రామంలోని సరస్వతి కనకదుర్గ రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ తనకి చేసి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు రైస్ మిల్లుల యజమానులకు పలు సూచనలు చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని జాప్యం చేయకుండా తూకం వేయాలని కలెక్టర్ ఆదేశించారు.వర్షాల నేపథ్యంలో అన్ని కొనుగోలు కేంద్రాల్లో సరిపడా తర్పిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని రైతులకు క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచించారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి వాహనాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను మిల్లులను అధికారులు పర్యవేక్షించాలని క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగానికి సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు వాహనాల ద్వారా తరలించిన ధాన్యం బస్తాలను వేగంగా దించుకొని తిరిగి వాహనాలను కొనుగోలు కేంద్రాలకు పంపించేలా చూడాలని రైస్ మిల్లర్ల యజమానులను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. మిల్లులకు వచ్చిన దాన్యం అన్లోడ్ చేయడంలో జాప్యం జరుగుతుందని దీనివల్ల కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలు ఎక్కువ సంఖ్యలో నిలువ ఉంటున్నాయని అన్నారు. హమాలీల సంఖ్యను పెంచుకొని అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. తనఖీ లో కోనరావుపేట తహసిల్దార్ వరలక్ష్మి, నయాబు తహసిల్దార్ ప్రవీణ్ స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా 'డాజిల్ అత్లీజర్' షోరూమ్ ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథిగా : పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి...**





**బోడుప్పల్ సర్కిల్/ మేడిపల్లి,మే 8, (ప్రజా ప్రతిభ ) :శంకర్ చారి :**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్, 10వ డివిజన్ పీర్జాదిగూడ పరిధిలోని బాలాజీ నగర్‌లో ప్రముఖ క్రీడా దుస్తుల బ్రాండ్ 'డాజిల్ అత్లీజర్' నూతన షోరూమ్‌ను ఈరోజు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్. వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ప్రాంతాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన క్రీడా దుస్తులు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇలాంటి



వ్యాపార సంస్థల ఏర్పాటు వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలతో పాటు నాణ్యమైన వస్తువులు చేరువవుతాయని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బద్దం సాగర్ రెడ్డి,శంకర్ రావు, సాయి రెడ్డి, సోము, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం, క్రమశిక్షణ లే వ్యక్తికి ప్రధానం

**విద్యార్థిగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లోనే ఆ విలువలు నేర్చుకున్నా**

**రాజేంద్ర నగర్ వ్యవసాయ కళాశాల కాలేజీ డే లో హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ తిరుమల దేవి వ్యాఖ్య**

**విశ్వవిద్యాలయాలు విజ్ఞాన, పరివర్తన కేంద్రాలు**

**వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి అల్దాస్ జానయ్య**



**రాజేంద్రనగర్ ప్రతినిధి: మే 08,(ప్రజా ప్రతిభ)**

మానవత్వం, క్రమశిక్షణ లే వ్యక్తికి ప్రధానమని విద్యార్థిగా వ్యవసాయ విశ్వవిద్యాలయం లోనే ఆ విలువలు నేర్చుకున్నాని,రాజేంద్ర నగర్ వ్యవసాయ కళాశాల కాలేజీ డే లో హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ తిరుమల దేవి వ్యాఖ్యానించారు.విశ్వవిద్యాలయాలు విజ్ఞాన, పరివర్తన కేంద్రాలని,వ్యవసాయ వర్సిటీ ఉప కులపతి అల్దాస్ జానయ్య అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధి లోని రాజేంద్ర నగర్ వ్యవసాయ కళాశాల 80 వ కాలేజీ డే ఉత్సవాలు శుక్రవారం రాజేంద్ర నగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో ఘనంగా జరిగాయి.ఈఉత్సవాలకు రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ తిరుమలాదేవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరు అయి విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించారు.తాను 40 ఏళ్ల క్రితం కమ్యూనిటీ సైన్స్ బీ ఎస్ సీ, ఎం ఎస్ సీ కోర్సు లు ఈ విశ్వవిద్యాలయం లోనే చదివానన్నారు. క్రమశిక్షణ, విలువలు ఈ సంస్థ నుంచే నేర్చుకున్నానని. తాను ఇప్పుడు ఎంత ఉన్నత స్థానం లో ఉన్నా ఈ విశ్వవిద్యాలయంలో నేర్చుకున్న మంచి అంశాలే తనను నడిపిస్తున్నాయని తిరుమలా దేవి వివరించారు.పౌష్టికాహారం, వంటలు, టెక్స్ టైల్స్ వంటి కీలక సబ్జెక్ట్ లు తాము ఆనాడు హోమ్ సైన్స్ కోర్సు లో చదివామని వివరించారు. ప్రతి ఒక్కరూ శారీరక సౌష్టవం గురించి మాట్లాడుతున్న తరుణాన ఆ కోర్సు ఎంత ఉపయుక్తం గా ఉంటుందో ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.విశ్వ విద్యాలయం లో వృద్ధులకి వెల్ నెస్ సెంటర్ ప్రారంభించడం వంటి అనేక మంచి కార్యక్రమాలు చేపట్టినందుకు ఉప కులపతి అల్దాస్ జానయ్య ని జస్టిస్ తిరుమలాదేవి అభినందించారు. మొబైల్ కారణంగా ప్రపంచమే మనిషి చేతిలో ఉంటున్న ఈ కాలం లో మానవత్వం, క్రమ శిక్షణ లు కలిగి సమాజం లో మంచి మనుషులు గా గుర్తింపు పొందాలని జస్టిస్ తిరుమలాదేవి విద్యార్థుల కి సూచించారు.ముగ్గురు ప్రధాన మంత్రులు, ఒక ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రారంభం అయిన ఈ విశ్వవిద్యాలయం అనేక రంగాలకి ఎందరో ప్రముఖులని ఆందించిందని అల్దాస్ జానయ్య అన్నారు. ఈ విశ్వ విద్యాలయం విద్యార్థినైన తాను ఉపకులపతి బాధ్యత లు చేపట్టిన తర్వాత విద్యార్థుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టానని వివరించారు. వాటిలో కొన్ని కఠినం గా అనిపించినా విద్యార్థుల బాగు కోసమే ఆ నిర్ణయాలు తీసుకున్నామని, విద్యార్థులు అది అర్థం చేసుకోవాలని జానయ్య అన్నారు. విశ్వ విద్యాలయాలు విజ్ఞాన, పరివర్తన, సంస్కరణ కేంద్రాలని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థుల పైననే ఉందని అభిప్రాయపడ్డారు.ఎవరి జీవితానికి వారే బాధ్యులని సవాళ్ళని సానుకూల దృక్పథం తో స్వీకరించి ముందుకెళ్ళాలని సూచించారు. కరెంట్ లేని ఊరి లో పదవ తరగతి వరకూ చదువుకుని పట్టుదల తో అంచె అంచెలుగా తాను ఈ స్థానానికి చేరుకున్నానని వివరించారు.సాకులు చూపడం మాని లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఈ వ్యవసాయ విశ్వ విద్యాలయం లో చేరే ఇతర రాష్ట్రాల విద్యార్థులు ఏడాది లోగా తెలుగు నేర్చుకోవాలి అని, ఎన్ని భాషలు నేర్చుకుంటే అంత మంచిది అని అల్దాస్ జానయ్య వివరించారు. ఈకార్యక్రమం లో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేంద్ర రెడ్డి కళాశాల ప్రగతి నివేదిక ని సమర్పించారు.బీ ఎస్ సీ పూర్తి చేసిన కొందరు విద్యార్థులు తమ కళాశాల అనుభవాలని వివరించారు.ఈ సందర్భంగా కాలేజీ మ్యాగజైన్ సీడీని అతిధులు విడుదల చేశారు.వివిధ పోటీలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులకి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అమితం గా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో రిజిస్ట్రార్ డాక్టర్ జిఈ సిహెచ్ విద్యాసాగర్, డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ కె. ఝాన్సీరాణి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సీ. హెచ్. వేణుగోపాల రెడ్డి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కె. బి. ఈశ్వరి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేంద్ర రెడ్డి,కళాశాల విద్యార్థి వ్యవహారాల ఇంచార్జి డాక్టర్ వి. రామ్ రెడ్డి, బోధన, బోధనేతరసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంబి పాలి క్లినిక్స్ ఘనంగా ప్రారంభోత్సవం

**ఒకే చోట అన్ని రకాల వైద్య సేవలు అందించడం అభినందనీయం**

**ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**

**కర్మాన్ ఘాట్, మే8(ప్రజా ప్రతిభ )**

కర్మాన్ ఘాట్ పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కర్మాన్ ఘాట్ దుర్గా నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంబి పాలి క్లినిక్స్(ఎ యూనిట్ ఆఫ్ మార్కంతి హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ )కి శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యువ నిర్వాహకులు ఎం. బానుచందర్, బాల మురళి, బాల ఉదయ్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి క్లినిక్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. యువ నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఒకే చోట వివిధ విభాగాల వైద్య సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఆధునిక వైద్య పరికరాలతో పాటు అనుభవజ్ఞులైన వైద్యులతో సేవలు అందించడం ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుతుందని పేర్కొన్నారు. నాణ్యమైన వైద్యాన్ని తక్కువ ఖర్చులో పేదలకు అందించాలని సూచించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ..క్లినిక్‌లో జనరల్ మెడిసిన్ డయాగ్నస్టిక్ సేవలు తదితర విభాగాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, పల్మనాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ డెర్మటాలజీ, ఫిజియోథెరపిస్ట్, న్యూరో సర్జరీ, పలు రకాల వైద్య సేవలు పరిసర ప్రాంత ప్రజలకు అందించబడతాయని ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. హోమ్ విసిట్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైద్యులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు కుటుంబ సభ్యులు, బందు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు పేదలకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టిఏ మెంబర్, భీమిడి జైపాల్ రెడ్డి

**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మే 8 (ప్రజాప్రతిభ)**

మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు దోసకాయల వేంకటేశ్ హాజరై ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి వారు లబ్ధిదారులైన కొక్కు రాధ -- జైరాములు దంపతులు సుమారు రూ.5 లక్షల వ్యయంతో నిర్మించుకున్న నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి,పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు గృహ వసతి కల్పించబడుతోందని తెలిపారు.పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇలాంటి సంక్షేమ పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సమర్థంగా వినియోగించుకుని తమ కుటుంబ భవిష్యత్తును బలోపేతం చేసుకోవాలని సూచించారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గృహహీనుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు.కార్యక్రమం అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు.తమ కలల ఇల్లు పూర్తవడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ,సహకరించిన ప్రజాప్రతినిధులు,అధికారులు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విష్ణు,జిల్లా మహిళ కాంగ్రెస్ కార్యదర్శి లత,కౌన్సిలర్ మల్లేష్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఇందిరమ్మ కమిటీ



సభ్యులు బస్వారెడ్డి,మహేష్, దామోదర రెడ్డి,వెంకట రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,ప్రభాకర్ రెడ్డి,భూపాల్,రాజిరెడ్డి,నర్సింగ్ రావు, ,ఎల్లయ్య,బన్నీ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో

**మేడ్చల్ ప్రతినిధి, ఎర్ర శ్రీహరి, మే 0 8 (ప్రజాప్రతిభ)**

రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని జగన్ గూడలో ఉన్న (హోమ్ ఫర్ ది డిసేబుల్డ్)లో సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్ని ఈ సందర్భంగా హోమ్ ఫర్ ది డిసేబుల్డ్‌లోని చిన్నారులతోపాటు దివ్యాంగులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ,జన్మదిన కేక్‌ను కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం అక్కడ సుమారు 300 మందికి పండ్లు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.పలువురు నాయకులు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ , ఎన్ఎస్‌యూఐ నుండి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడిగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్‌లో బలమైన స్వరాన్ని వినిపించారని కొనియాడారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఉద్యమనేతగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజాహితం కోసం నిరంతరం కృషి చేస్తూ,హుస్నాబాద్ నియోజకవర్గం, హైదరాబాద్ జిల్లా మరియు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ఆయన నాయకత్వం మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో మరెన్నో జన్మదినాలను ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో జరుపుకోవాలని,ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విష్ణు,జిల్లా మహిళకాంగ్రెస్ కార్యదర్శి లత,కౌన్సిలర్ మల్లేష్ యాదవ్,మాజీ



సర్పంచ్ రాంచెందర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బస్వారెడ్డి,దామోదర రెడ్డి,వెంకట రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి,భూపాల్,రాజిరెడ్డి, మహేష్, బన్నీ తదితరుల పాల్గొన్నారు.

# వేములవాడలో బిఆర్ఎస్ ధర్నా



**వేములవాడ, ప్రతినిధి మే 08 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ లో బిఆర్ఎస్ ధర్నా నిర్వహించారు, కరీంనగర్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడినీ నిరసిస్తూ వేములవాడ పట్టణ బిఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు ఆదేశాలతో స్థానిక తెలంగాణ చౌక్ వద్ద పార్టీ శ్రేణులు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపిలు కలిసి బిఆర్ఎస్ నేతలను లక్ష్యంగా చేసుకొని దాడులు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంలో కౌశిక్ రెడ్డిని చంపే ప్రయత్నం చేయడం దారుణమని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులకే రక్షణ లేకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. కరీంనగర్ పట్టణంలో తుపాకులతో దొంగతనాలు జరుగుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్టించుకోవడం లేదని పైగా రౌడి రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తెలంగాణ చౌకు నుండి పోలీసు స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో అభివృద్ధిపై చర్చలు జరగాలి, తప్ప భౌతిక దాడులు కాదని వారు హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి వాహనం, కార్యాలయం పై జరిగిన దాడికి బాధ్యులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామతీర్థం రాజు, నిమ్మశెట్టి విజయ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, సిరిగిరి చందు, మారం కుమార్, వాసాల శ్రీనివాస్, కందుల క్రాంతికుమార్ ,గన్నమనేని రామారావు పాల్గొన్నారు. వీరితోపాటు కొండ కనకయ్య, నీలం శేఖర్, నీరటి మల్లేశం, అంజాద్ పాషా, లైసెట్టి మల్లేశం, గుడిసె సదానందం, రేగుల రాజేశం, పులివెందుల హనుమంతు, సుంకపాక రాజు, నిమ్మచెట్టి రాజు, గోస్కుల నరసయ్య, పంబ మహేష్ ,సంజీవ్ మంత సందీప్, మామిళ్ళ కనకయ్య, రాధా కిషన్ రావు, పెద్దిరాజు, కుమార్, రఫీ, అంజత్ సాహిద్ ,నల్ల సతీష్ రెడ్డి, మొండి రాజు, మనీ, తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా మరియు నాణ్యతతో పూర్తి చేయాలి

### రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి




**రాజేంద్రనగర్ ప్రతినిధి: మే 08,(ప్రజా ప్రతిభ)**

అభివృద్ధి పనులను వేగవంతంగా మరియు నాణ్యతతో పూర్తి చేయాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు.99 డేస్ ప్రోగ్రామ్‌లో భాగంగా రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి, ఎస్ఈ నరేందర్ గౌడ్, డీఈఈ యాదయ్య, యూబీడీ మేనేజర్ వెంకటేష్ మరియు డీఈ ఎస్‌డబ్ల్యూఎం అభిషేక్ గారితో కలిసి పీరంచెరువు ప్రాంతాన్ని శుక్రవారం సందర్శించారు. ఆయన అక్కడి రోడ్ల పరిస్థితి, డ్యామేజీలు మరియు స్థానిక సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా 99 డేస్ ప్రోగ్రామ్‌లో భాగంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వేగవంతంగా మరియు నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఇళ్ల సముదాయంలో అవసరమైన డ్రైనేజ్ సిస్టమ్ మరియు రోడ్డు సదుపాయాల కోసం సంబంధిత అధికారులు సమగ్ర అంచనాలు సిద్ధం చేయాలని ఎస్ఈ, ఏఈ మరియు డీఈఈలకు సూచించారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.

## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించేందుకు కృషి

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ ప్రతినిధి: మే 08,(ప్రజా ప్రతిభ)**

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు.గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలోని శంషాబాద్ సర్కిల్-18 లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ,ఎస్ఈ కిష్టప్పలతో కలిసి రూ. 597.44 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.వార్డ్ నెంబర్ 119, కొత్వాల్‌గూడలోని సహస్ర శ్రీనివాస ఎన్క్లేవ్‌లో మరియు శంషాబాద్ డివిజన్ గండి గూడ, ఆటో నగర్ లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు పునాది రాయి ఆయన ఈ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ, ఎస్సీ కిష్టప్ప, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు మరియు స్థానిక నాయకులు ఆర్ గణేష్ గుప్తా, వెంకటేష్ గౌడ్,గోపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి






**నిజామాబాద్, బ్యూరో మే 8 ( ప్రజా ప్రతిభ)**

ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వీ.సీ హాల్ లో కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష జరిపారు. ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 17,789 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ తెలిపారు.మొదటి సంవత్సరం పరీక్షలకు 11,425 మంది, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 6364 మంది హాజరుకానున్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతాయని, ప్రతీరోజు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఫస్టియర్ పరీక్షలు, తిరిగి సాయంత్రం 2.30 గంటల నుండి 5.30 గంటల వరకు సెకండియర్ పరీక్షలు కొనసాగుతాయని అన్నారు. వార్షిక పరీక్షల తరహాలోనే అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా సజావుగా, పకడ్బందీగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ప్రతీ అంశాన్ని కూలంకషంగా పరిశీలిస్తూ తుది ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రైవేటు సెంటర్లపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎక్కడ కూడా కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పోలీస్, ఆర్టీసీ, రెవెన్యూ, పోస్టల్, మెడికల్ అండ్ హెల్త్ తదితర లైన్ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రశ్నపత్రాలను ఆయా రూట్ ల వారీగా పోలీసు బందోబస్తు మధ్య తీసుకెళ్లాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తు ఉండేలా చూడాలన్నారు. పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా రక్షిత మంచినీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకోవాలని, తగినంత గాలి, వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లతో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లను ఎగ్జామ్ సెంటర్లలో అందుబాటులో ఉంచాలని, మూడు పరీకా కేంద్రాలకు కలుపుకుని ఒకటి చొప్పున 108 అంబులెన్స్ లను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షలు కొనసాగే సమయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.కాగా, పరీక్షలు ప్రారంభం అయ్యే నిర్ణీత సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లను నియమించాలని అన్నారు. కాపీయింగ్ ను నిరోధించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్, నిజామాబాద్ ఏసీపీ బి.ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
శనివారం
09 మే 2026

## చెరువులను అక్రమణదారుల నుంచి కాపాడుకోవాలని అవగాహన కార్యక్రమం





**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 08 (ప్రజా ప్రతిభ):**

చెరువులను అక్రమణదారుల నుండి కాపాడుకోవాలని, చెరువులు కాలుష్యానికి గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారులు అధికారులను ఆదేశించారు.ప్రజా పాలనలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లాలో కాన్ఫరెన్స్ హాల్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్రేట్ లో రైతు వారములో భాగంగా మత్స్య ప్రగతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులు, జిల్లా ఆర్టికల్చర్ శాఖ అధికారులు, జిల్లా హార్టికల్చర్ శాఖ అధికారులు, జిల్లా భూగర్భ జల శాఖ అధికారులు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మత్స్యకారులు, మత్స్యకారినీలు, ఆక్వా రైతులు మరియు ప్రజాప్రతినిధులు హాజరైయ్యారు.మొదట తెలంగాణ గీతము వినిపించిన అనంతరం తదుపరి మత్స్యశాఖ ప్రగతి సందేశం ప్రవేశ పెట్టారు.ఆర్ఏఎస్ పద్ధతిలో చేపల పెంపకంపై అవగాహన కలిగించారు. చెరువులలో చేపలు పెంచడంపై మెలకువలు చెప్పారు. ఆ తరువాత ఈ క్రింది తెలుపబడిన కార్యక్రమాలపై అవగాహన కల్పించటం మరియు వివరించడం జరిగినది.చేపల చెరువులో కలుపు మొక్కల నివారణకై తీసుకోవలసి చర్యలను వివరించారు.చెరువులలో చేపల వ్యాధులపై అవగాహన మరియు నివారణకై జాగ్రత్తలు తెలియజేశారు.చేపలను చెరువులలో పెంచు విధానపై అవగాహాన కల్పించారు. ఫిష్ కం హార్టికల్చర్ లో భాగంగా సమీకృత విధానములో చేపల పెంపకం పై అవగాహన చేశారు.

## ధోన్ పాల్ పశు వైద్య మరియు పశు సహాయక శాఖ





**నిజామాబాద్ బ్యూరో మే 8(ప్రజా ప్రతిభ)**

మోర్తాడ్మండలంలోని డోన్పాల్ సర్పంచ్ ముత్యాల భాజమ్మ అధ్యక్షతన శుక్రవారం 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా పశువులకు ఉచిత మందులు సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారని వెటర్నరీ వైద్యుడు డాక్టర్ గౌతమ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..నట్టల నివారణ మందులు, వేసే విధానం పైన పాడి రైతులకు అవగాహన, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సబ్సిడీలు పథకాల గురించి వివరించారు. అదేవిధంగా పూర్తి శిబిరం, మేలు జాతి చూడల ప్రదర్శన, పశు గ్రాస విత్తనాల పంపిణి , వేసవి పశు సంరక్షణ వసతి పైన అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ సాయికుమార్ రాజశేఖర్ శ్రీనివాస్ సాయి కిరణ్, వీడీసీ అధ్యక్షులు రాజేందర్ ఉపాధ్యక్షులు టి రాజేందర్ దేవేందర్ రాజేందర్ రమేష్ మరియు గ్రామ ప్రజలు, మండల పశు వైద్యాధికారి గౌతమ్ రాజు జమీల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## జవహర్ నవోదయ క్యాంపస్ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

**నిజామాబాద్, బ్యూరో మే 08 (ప్రజా ప్రతిభ)**




జక్రాన్ పల్లి మండలం కలిగోట్ లో నెలకొల్పనున్న జవహర్ నవోదయ విద్యాలయ కొత్త క్యాంపస్ భవన నిర్మాణం పనుల పురోగతిపై కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులను నాణ్యతతో వేగంగా జరిపించాలని, విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జవహర్ నవోదయ ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.జోజి బాబు, డిఈఓ అశోక్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

### నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

### మత్స్య ప్రగతి, ప్రణాళికలో పాల్గొన్న కలెక్టర్, మేయర్

**నిజామాబాద్, బ్యూరో మే 8 ( ప్రజా ప్రతిభ)**





అన్ని వర్గాల వారి అభ్యున్నతి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ, విరివిగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రైతు వారోత్సవాలను పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో శుక్రవారం మత్స్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మత్స్య ప్రగతి, ప్రణాళిక సమావేశం నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ ఉమారాణి తదితరులు విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. మత్స్య కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు, అమలవుతున్న పథకాలు, ఇప్పటివరకు ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందిన లబ్ధిదారుల వివరాలను అధికారులు తెలియజేశారు. మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మత్స్యకారులకు అనువుగా జిల్లాలో పుష్కలంగా జల వనరులు, చెరువులు ఉన్నాయని ఇక్కడి నుండే చేప పిల్లల పెంపకం చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని అన్నారు. మత్స్యకారులకే కాకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కింద రూ.5 లక్షలు ప్రమాదవశాత్తు చనిపోతే అందజేయడం జరుగుతుందని, అందుకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ లో నిధులు కూడా కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. మత్స్యకారులకు పింఛన్ అందించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అదేవిధంగా అర్సపల్లి లో మత్స్యకారుల కోసం కేటాయించిన భూమి గతంలో కబ్జాకు గురైందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానిని కాపాడటం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆ భూమిని పూర్తి స్థాయిలో కాపాడే విధంగా జిల్లా అధికారుల చొరవ తో ప్రహరీ నిర్మాణం చేపట్టడం తో పాటు సంఘ భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ,ఇదివరకు మత్స్య శాఖకు సంబంధించి కార్యక్రమాలు మొక్కుబడిగా జరిగేవని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యతనిస్తూ మత్స్య కార్మికుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై అవగాహన పెంపొందించుకోవాలని, అప్పుడే అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగల్గుతారని సూచించారు. అర్సపల్లిలో గల ఎంతో విలువైన మత్స్య కార్మిక సంఘం స్థలం కబ్జాకు గురి కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించి, సీ.సీ కెమెరాలు పెట్టిస్తామని ప్రకటించారు. ఈ



మేరకు తక్షణమే ప్రతిపాదనలు రూపొందించాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. కాగా, ఆయా సంఘాలకు ప్రభుత్వ పరంగా కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంఘ బాధ్యులు కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా హితవు పలికారు. ఉత్తమ పనితీరు కనబర్చిన మత్స్య కార్మిక సంఘాల సభ్యులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడీ ఆంజనేయ ప్రసాద్, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు కంట కన్నీరు పెట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### వడ్ల కొనుగోళ్లలో తీవ్ర జాప్యం

### కల్లాల్లోనే కుప్పలు తెప్పలుగా పేరుకుపోయిన ధాన్యం

### రైస్ మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలి

### క్వింటాల్‌కు 10 కిలోల తరుగు తీయడం దోపిడీ

### ముఖ్యమంత్రి వెంటనే సమీక్షా సమావేశం నిర్వహించి కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### బషీరాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**నిజామాబాద్ బ్యూరో మే 8 (ప్రజా ప్రతిభ)**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కంట కన్నీరు పెట్టిస్తుందని బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బషీరాబాద్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. నెల రోజులుగా ధాన్యం కొనుగోలు కాక కల్లాల్లోనే కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడం, అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతుండటంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కొనుగోళ్లపై నిర్లక్ష్య వైఖరి అవలంబించడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. బషీరాబాద్‌లోనే దాదాపు 125 లారీలకు సరిపడా ధాన్యం నెల రోజులుగా కొనుగోలు కోసం ఎదురుచూస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. వర్షాలు పడుతున్నప్పటికీ ప్రభుత్వం లారీలు, హమాలీలు, టార్పాలిన్ల వంటి కనీస సౌకర్యాలు కల్పించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.రైతులు రాత్రింబవళ్లు కల్లాల దగ్గరే కాపలా కాస్తూ ధాన్యం కాపాడుకునే పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి నష్టపోతుంటే ప్రభుత్వం మాత్రం ప్రకటనలకే పరిమితమవుతోందని విమర్శించారు.

**మిల్లర్ల తరుగు దోపిడీపై ఆగ్రహం..**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 కిలోల బస్తా తీసుకోవాల్సి ఉండగా, రైస్ మిల్లర్లు 43 నుంచి 44 కిలోల వరకు అడుగుతున్నారని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. క్వింటాల్‌కు సుమారు 10 కిలోల వరకు తరుగు పేరుతో ధాన్యం దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పంట నాణ్యత బాగున్నా, ఎలాంటి తెగుళ్లు లేకున్నా రైతులను ఇబ్బంది పెట్టడం అన్యాయం,ఇది బహిరంగ దోపిడీ అన్నారు. వెంటనే ఈ తరుగు అక్రమాలకు అడ్డుకట్ట వేయాలన్నారు.

**జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే**

క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నేరుగా జిల్లా కలెక్టర్ కు ఫోన్ ద్వారా వివరించారు. వెంటనే జిల్లా స్థాయిలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిఎం, డిసిఓ, డీఎస్ఓ అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని విన్నవించారు. లారీల కొరత వెంటనే తీర్చాలని, హమాలీలను అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వం చెబుతున్నది ఒకటి.. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరొకటిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొనుగోళ్లు వేగంగా జరుగుతున్నాయని, ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈరోజు నేను స్వయంగా కల్లాలకు వచ్చి చూస్తే రైతుల బాధ అక్షర సత్యమని అర్థమైందన్నారు. నెల రోజులుగా ధాన్యం అక్కడే ఉండటం, లారీలు రాకపోవడం, వర్షాలకు తడిసి పోవడం చూస్తుంటే రైతుల పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో తెలుస్తోందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి వెంటనే సమీక్ష నిర్వహించాలి రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని, ముఖ్యమంత్రి వెంటనే ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.గతంలో మా ప్రభుత్వ హయాంలో ప్రతిరోజూ కొనుగోళ్లపై సమీక్ష ఉండేదన్నారు. లారీలు, అమాలీలు, టార్పాలిన్ల సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండేదని, ఇప్పుడు మాత్రం రైతులను పూర్తిగా గాలికొదిలేశారని విమర్శించారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో తాళు తీస్తే తోలు తీస్తా అన్న ముఖ్యమంత్రి, ఇప్పుడు రైతుల వద్ద నుంచి 10 కిలోల తరుగు తీస్తున్న మిల్లర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

**రైతులకు అండగా ఉంటాను**

ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని, రైతులకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు జిల్లా అధికారులతో నిరంతరం మాట్లాడుతూనే ఉంటానని తెలిపారు.బాల్కొండ నియోజకవర్గ రైతులకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యే వరకు నా వంతు పోరాటం కొనసాగుతుందిని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాలపల్లిలో సమగ్ర పశు వైద్య శిబిరం విజయవంతం

### గ్రామ సర్పంచ్ కమలాకర్ యాదవ్

**మద్దూరు మే8, ప్రజా ప్రతిభ/జాకబ్,**



మండలంలోని జాలపల్లిలో విజయవంతంగా శుక్రవారం సమగ్ర పశువైద్య శిబిరంనిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" రైతు వారములో భాగంగా నేడు జాలపల్లి గ్రామంలో నిర్వహించిన పశువైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైంది.గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో వెటర్నరీ డాక్టర్ డా. సాజిద్ అలీ బృందం పశువులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు.

**శిబిరం ముఖ్యాంశాలు**

గర్భకోశ వ్యాధి నివారణ: చూలు కట్టని, ఎదకు రాని పశువులకు ప్రత్యేక చికిత్సలు మరియు చూడి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.
?మేలు జాతి దూడల ప్రదర్శన: రైతుల్లో అవగాహన పెంచేందుకు మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించి, పశు పోషణ మరియు మేనేజ్మెంట్ గురించి వివరించారు.

**వేసవి సంరక్షణ**

ఎండల తీవ్రత దృష్ట్యా పశువులను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరశురామ్, డైరీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, విజయ్ డైరీ సూపర్ వైజర్, వార్డు సభ్యులు మరియు పశువైద్య సిబ్బంది వినయ్, రాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

### జర్నలిస్టుల ఐక్యతే లక్ష్యంగా ముందుకు టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావు.





పటాన్చెరు, మే 08 (ప్రజా ప్రతిభ):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగిన జర్నలిస్టులను ఏకతాటిపైకి ఇవ్వడమే లక్ష్యంగా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పోరాడడమే లక్ష్యంగా ఏర్పడ్డ యూనియనే తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని టీవైజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్, డాక్టర్ తనుగుల జితేందర్ రావ్ అన్నారు. ఆయన అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవలే జరిగిన ఈ సమావేశంలో యూనియన్ విధి, విధానాలను ప్రకటించారు. మీడియా రంగంలో పనిచేస్తున్న యువ జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, డిజిటల్ మీడియా జర్నలిస్టులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు టీవైజెఎఫ్ సాదర ఆహ్వానం పలుకుతుందని చెప్పారు.
ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా షేక్ మహబూబ్ ఎన్నిక కాగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తాటికొండ వెంకటేశం, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా జగత్ కృష్ణ లడ్డు, రాష్ట్ర ట్రెజరర్గా ఎల్. మమత, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మేడ మల్లేశం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉమ, ఎం.డి. నియమత్ ఉల్లా, పీవీ శర్మలను నియమించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఫెడరేషన్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అక్రిడిటేషన్ సమస్య, ఉద్యోగ భద్రత, సంక్షేమ పథకాలు, ఆరోగ్య భద్రత, మీడియా స్వేచ్ఛ వంటి అంశాలపై టీవైజెఎఫ్ నిరంతరాయ పోరాటం చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది జర్నలిస్టులు టివైజెఎఫ్ లో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. త్వరలో మరిన్ని జిల్లాల్లో భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుల ఐక్యతతోనే మీడియా రంగానికి గౌరవం, భద్రత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు పలు జిల్లాల కమిటీలను సైతం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో టీవైజెఎఫ్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయపు పన్ను చట్టం-2025పై అవగాహన





నిజామాబాద్, బ్యూరో మే 08 (ప్రజాప్రతిభ)

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం ఆదాయపు పన్ను చట్టం-2025పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆదాయపు పన్ను శాఖ సీనియర్ అధికారులు సురేష్, శుభంసింగ్, ఐశ్వర్య తదితరులు విచ్చేసి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులకు అవగాహన కల్పించారు.సరళీకృత ఆదాయపు పన్ను చట్టం-2025 అమలులోకి వచ్చిన నేపథ్యంలో దేశ వ్యాప్తంగా చేపట్టిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ప్రారంభ్ -2026 పేరుతో ఇక్కడ కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కొత్త చట్టం 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

# ప్రజా దర్బార్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

తిరుమలాయపాలెం మే 8 (ప్రజా ప్రతిభ)


తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించనున్న ప్రజా దర్బార్ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపట్టారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ సూచించారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డితో కలిసి కార్యక్రమ స్థలాన్ని పరిశీలించిన ఆయన తాగునీరు, కూర్చునే సదుపాయాలు, వినతిపత్రాల స్వీకరణ కౌంటర్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సై కూచిపూడి జగదీష్, ఎంపీడీవో షేక్ సిలర్, ఎమ్మార్వో లూథర్ విల్సన్, ఎంపీవో ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, తిరుమలాయపాలెం సర్పంచ్ ధరావత్ సుజాత నరసింహారావు, మందడి ఇజ్రాయిల్, కొక్కిరేణి ఉపసర్పంచ్ సిరిగదే ఉపేందర్, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్, చీమ లక్ష్మయ్య, దొడ్డ గురవయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బజారు భాషను వాడుతున్న కేటిఆర్

### ఆ భాషను సమర్థించి పరువు తీసుకోకు ప్రశాంత్ రెడ్డి

### రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ -మానాల మోహన్ రెడ్డి



నిజామాబాద్ బ్యూరో మే 8(ప్రజా ప్రతిభ)

ఈ జిల్లాకు సంబంధించినటువంటి మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రశాంత్ రెడ్డి నిన్న మాట్లాడుతూ మా పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని ఉద్దేశించి మాట్లాడిన మాటలు పిసిసి అధ్యక్షునికి సవాల్ విసిరుతున్న నువ్వు నిజామాబాద్ కి రా మీరు రుణమాఫీ చేసిన బోనస్ ఇచ్చిన రైతులకు చేయాల్సిన మేలు ఏం చేసినా నేను రాజకీయ సన్యాసం చేయడానికి సిద్ధంగా ఉన్నానని మాట ఏదైతే ఉందొ ప్రశాంత్ రెడ్డి మాట్లాడింది ప్రశాంత్ రెడ్డి మీకు ఇంతకు ముందే చెప్పాము ఇలానే ఆవశంలో మాట్లాడుతారు మరి కూర్చొని చర్చిద్దాం అంటే ముందుకు రావు మా పిసిసి అధ్యక్షునికి ఇచ్చిన సవాళ్లను మేము స్వీకరిస్తున్నాం మీరు డేటు టైమ్స్ ఫిక్స్ చేయండి మేము చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం . మీరు చెప్పిన మాటలకి మా పిసిసి ప్రెసిడెంట్ వరకు ఎందుకు ఈ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్గా మాట్లాడడానికి నేను ఎప్పుడు సిద్ధంగా ఉన్నాను ముఖ్యంగా మీరు మాట్లాడిన మాటల్లో మా ప్రభుత్వం మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం అవాస్తవమా 200 యూనిట్ల కరెంటు బిల్లు ఇస్తున్నాం అది అవాస్తవమా రైతులకి 21 కోట్ల రుణమాఫీ చేశాం అది అవాస్తవమా ఖరీఫ్ లో గత రెండు సీజన్లుగా బోనస్ ఇస్తున్న మాట అవాస్తవమా ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్న మాట అవాస్తవమా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్న మాట అవాస్తవమా ఇన్ని పనులు చేస్తున్నప్పుడు ఇవి కనిపించకుండా ఇంకా మీరు పిచ్చి ప్రేలాపన చేస్తూ ఉంటే మిమ్మల్ని చూసి నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు కచ్చితంగా నువ్వు నిజాయితీగా నీకు నిబద్ధత ఉంటే మీ బాస్ కెసిఆర్ ఇచ్చినటువంటి హామీలు 10 సంవత్సరాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు అప్పుడే మీరు రాజకీయ సన్యాసం తీసుకోవాలి దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తున్నారు అప్పుడే మీరు రాజకీయ సన్యాసం తీసుకోవాలి ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి ఇవ్వలేదు దానికి రాజకీయం సన్యాసం తీసుకోవాలి ఇప్పటికీ 20 సార్లు రాజకీయ సన్యాసం తీసుకోవాలి మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలు మిమ్మల్ని పక్కన పెట్టిన కూడా ఇంకా పిచ్చివాళ్ళల మీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతుంటే దానికి అంతర్గతంగా కరెక్టు కాదని చెప్పడం పోయి ధనిని మీరు సమర్థిస్తూ మాట్లాడుతుంటే ఆయనతో పాటు మీకు కూడా పిచ్చెక్కిందని మేము అనుకోవాలో అనుకోకూడదు మీరు ఒకసారి ఆత్మపరిచిన చేసుకోవాలి మీరు ఇచ్చిన హామీలపైన మేము ఇచ్చిన హామీలపైన చర్చరించడానికి మేము ఎప్పుడు సిద్ధంగా ఉన్నాం మహేష్ కుమార్ వేసిన సవాలు కాంగ్రెస్ పార్టీ తరపున మేము స్వీకరిస్తున్నాం ఈ జిల్లాలో ఎప్పుడైనా ఎలాంటి చర్చకైనా మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాం

# 20వ వార్డు రాజుపేట మహిళలు గరం గరం

### కాలువలు లేక రోడ్డుపై మురుగునీరు

### దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న స్థానికులు

భద్రాచలం, మే 8( ప్రజా ప్రతిభ):

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 20వ వార్డు రాజుపేట ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలువల నిర్మాణం సరిగా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే మురుగునీరు రోడ్డుపైకి చేరి ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. ముఖ్యంగా మహిళలు దుర్వాసన, దోమల సమస్యలతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై స్థానిక మహిళలు వీడియో ద్వారా తమ నిరసన వ్యక్తం చేస్తూ వార్డు మెంబర్ మరియు గ్రామపంచాయతీ ఈవో వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. “ఇప్పుడే ఇలాంటి పరిస్థితి ఉంటే రానున్న వర్షాకాలంలో మా పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం కావడం లేదు” అంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.
రోడ్లపై నిల్వ ఉండే మురుగునీటి కారణంగా ప్రజలు రాకపోకలకు కూడా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిన్న పిల్లలు, వృద్ధులు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని స్థానిక మహిళలు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువల నిర్మాణం చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్థానిక మహిళలు హెచ్చరించారు.



# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి

### 19,20వ వార్డులో డ్రైనేజీ సమస్యలు తీవ్రం

### చిన్న వర్షానికే రోడ్లపై మురుగు నీరు,చెత్తాచెదారం

భద్రాచలం, మే 8:

భద్రాచలం పట్టణంలోని 19,20వ వార్డులో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షం పడినా కాలువలలోని మురుగు నీరు రోడ్లపైకి పొంగిపొర్లుతూ చెత్తాచెదారం పేరుకుపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పేద ప్రజలు, వృద్ధులు, చిన్నారులు అనేక అవస్థలు పడుతున్నారని ప్రముఖ న్యాయవాది పడి సిరి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.వార్డులోని అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు పూర్తిగా మూసుకుపోవడంతో వర్షపు నీరు సరిగా వెళ్లకుండా రోడ్లపైనే నిల్వ అవుతోంది. దీంతో రహదారులన్నీ మురుగునీటితో నిండిపోయి ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందిగా మారింది. కొన్ని ప్రాంతాల్లో ఇండ్ల ముందువరకు మురుగు నీరు చేరుతుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.
రోడ్లపై పేరుకుపోయే చెత్తాచెదారం కారణంగా దుర్వాసన వ్యాపించడంతో పాటు దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని స్థానిక మహిళలు వాపోతున్నారు. మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు పాఠశాలలకు వెళ్లేందుకు, వృద్ధులు బయటకు రావడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకోలేదని వార్డువాసులు ఆరోపిస్తున్నారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడం, పాడైన డ్రైనేజీ లైన్లను మరమ్మతు చేయకపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారుతోందని వారు పేర్కొన్నారు.



ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది పడి సిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, “19,20వ వార్డులో ప్రజలు చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్న వర్షానికే రోడ్లు మురుగునీటితో నిండిపోతున్నాయి. ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా శుభ్రం చేయడంతో పాటు అవసరమైన మరమ్మతులు చేపట్టాలి. పేద ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు. అదేవిధంగా వర్షాకాలం ప్రారంభానికి ముందే ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టి కాలువలను శుభ్రం చేయాలని, అవసరమైతే కొత్త డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

# రక్త హీనతపై బాలికలకు అవగాహన

### మద్దూరు ఏ ఎన్ ఏం జ్యోతి




మద్దూరు మే8,ప్రజా ప్రతిభ/జాకబ్,

రక్త హీనత వల్ల ఆక్సిజన్ తగ్గి నీరసం అలసట వస్తుందని గర్భధారణ సమయంలో గుండె సమస్యలు తలెత్తుతాయని మద్దూరు గ్రామ ఏ ఎన్ ఏం జ్యోతి అన్నారు. శుక్రవారం మద్దూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లేశం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలికల సంఘాల ఏర్పాటు సమావేశంలో ఏ ఎన్ ఏం జ్యోతి పాల్గొని రక్త హీనతపై రక్త హీనత రాకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని బాలికలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సి సి మహేందర్, ఆశా కార్యకర్తలు, బాలికలు పాల్గొన్నారు.

## నర్సాయపల్లిలో పశు వైద్య శిబిరం విజయవంతం

### గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణ



మద్దూరు మే8, ప్రజా ప్రతిభ/జాకబ్,

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పశు సంవర్ధక శాఖ మద్దూరు మండలంలోని నర్సాయిపల్లి గ్రామంలో పాడిపశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ, చికిత్స మరియు ఆరోగ్య శిబిరంతో పాటు మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించినట్లు మండల సర్పంచుల ఫోరం గ్రామ సర్పంచ్ శనిగరం సత్యనారాయణతెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పెద్ద ఎత్తున ఉచిత పశు వైద్య శిబిరం సేవలను వినియోగించుకోవడం పట్ల రైతులను అభినందించారు. ఈకార్యక్రమంలో మద్దూరు డా: హరికిషన్ పశువైద్య సిబ్బంది పర్వయ్య విఎల్ ఓ,నవిన్,నవనీత వెటర్నరీ అసిస్టెంట్, సత్తయ్య ఓఎస్,రవి గోపాలమిత్ర రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాయపల్లిలో యవ్వన బాలికల సాధికారితపై అవగాహన



మద్దూరు మే8, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో స్నేహ సమ్మర్ క్యాంపులో బాగంగా 11నుండి 18 సంవత్సరాల యవ్వన బాలికల సాధికారితపై అవగాహన కల్పించినట్లు గీత గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు కనక లక్ష్మీ ఒక ప్రకటనలో విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్భంగా పరిచయం- ఆత్మీయత, బాల్య వివాహాల నిరోధం, ఆరోగ్య మేళా మా అవసరాలు, సమగ్ర గ్రామ ప్రణాళిక, సైబర్ నేరాలు, విద్య కెరీర్,లాంటి అంశాలపై బాలికలకు అవగాహన కల్పించినట్లు అమే తెలిపారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు శనిగరం సత్యనారాయణ హాజరు కాగ దోప్ప రాములవ్వ, వి ఓ ఏ రేణుక, ఆశా కార్యకర్తలు రేణుక,రజిత,అంగన్వాడి టిచర్ సునీత, గీత గ్రామైక్య సంఘం సభ్యులు బాలికలు పాల్గొన్నారు.

## మర్కుక్ పోలీస్ స్టేషన్ కు వాటర్ ప్యూరిఫైయర్ బహుకరణ

### శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

### - సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్




గజ్వేల్ నియోజకవర్గం, మే 08 (ప్రజా ప్రతిభ):

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్ అన్నారు .శుక్రవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వాటర్ ప్యూరిఫైయర్ ( నీటి శుద్ధి యంత్రం) అందజేసిన దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు యాదవ్,ఉప సర్పంచ్ దేవి విజయ రామేష్ వరదరాజపురం సర్పంచ్ కిష్టయ్య. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం నిరంతరం పాటుపడుతున్న పోలీసులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని, వేసవికాలం ఎండల తీవ్రత దృశ్య ప్రతి ఒక్కరికి చల్లని మంచినీరు అందించాలనే లక్ష్యంతో, పోలీస్ స్టేషన్ కు వచ్చేవారికి, పోలీస్ సిబ్బందికి స్వచ్ఛమైన మంచినీరు అందించాలని వాటర్ ప్యూరిఫైయర్ యంత్రం అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ భక్తులకు మాజీ సర్పంచ్ వర లక్ష్మి సాగర్ బిక్ష



మద్దూరు మే8, ప్రజా ప్రతిభ/జాకబ్,

మండలంలోని జాలపల్లి గ్రామంలో హనుమాన్ మాల ధరించిన భక్తులకు గ్రామ మాజీ సర్పంచ్ వరలక్ష్మి సాగర్ బిక్ష పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హనుమాన్ భక్తులకు అన్నదానం(బిక్ష) ఏర్పాటు చేస్తున్నామని అదే విధంగా ఈ సారి బిక్ష పెట్టామని అన్నారు. దీంతో దైవ ఆశీసులు తమ కుటుంబానికి ఉంటాయని పూర్తి నమ్మకం కలిగిందని అన్నారు.

## ప్రజా సేవలో ప్రతాపని కుటుంబం ఆదర్శం

# కాంగ్రెస్‌కు అండగా నరేష్ సేవలు

తిరుమలాయపాలెం మే 8 (ప్రజా ప్రతిభ)



తిరుమలాయపాలెం: టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ను కాంగ్రెస్ నాయకుడు ప్రతాపని నరేష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామానికి చెందిన ప్రతాపని సోమయ్య కుటుంబం జన్మంతరం కాంగ్రెస్ పార్టీతోనే అనుబంధం కొనసాగిస్తూ ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుందని ప్రశంసించారు. దేవాలయాల అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారంలో సోమయ్య ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందిస్తూ పార్టీకి అండగా నిలుస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లడంలో ప్రతాపని కుటుంబం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి సన్మాని చంద్రశేఖర్కు కుడిభుజంగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నాయకత్వానికి బలంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. తండ్రి అడుగుజాడల్లోనే నడుస్తున్న ప్రతాపని నరేష్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రజాసేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ సేవాభావ కార్యక్రమాల్లో ముందంజలో ఉంటున్నారని బండి రమేష్ తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ యువత, పేద కుటుంబాలు, అవసరమైన వారికి సహాయం చేస్తూ మంచి గుర్తింపు పొందుతున్నారని అన్నారు. సుమారు 4,100 గృహాలు కలిగిన ప్రాంతం సుమారు పదివేల ఓటర్ల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. "ప్రతాపని కుటుంబం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాదు ప్రజలకు కూడా అండగా నిలిచే కుటుంబం" అని బండి రమేష్ వ్యాఖ్యానించారు. యువ నాయకుడు నరేష్ పార్టీ బలోపేతం కోసం యువతను కాంగ్రెస్ వైపు ఆకర్షించేలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగగా పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత సీఎం చర్చతో తమిళనాడు రాజకీయాల్లో కలకలం..?

తిరుమలాయపాలెం, మే 8 ( ప్రజా ప్రతిభ )



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ తమిళనాడు రాజకీయాల్లో దళిత ముఖ్యమంత్రి అంశం ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారిందన్నారు. నటుడు, రాజకీయ నాయకుడు జోసెఫ్ విజయ్ రాజకీయ ప్రవేశం తర్వాత రాష్ట్ర రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో ఎదుగుతున్న దళిత నాయకత్వాన్ని చూసి కొన్ని రాజకీయ శక్తులు భయపడుతున్నాయని ఆరోపించారు. "దళితుల ఓట్లు కావాలి కానీ దళిత నాయకత్వం వద్దు అనే ధోరణి ఇప్పటికీ కొనసాగుతోంది. ప్రజలు ఎవరిని ఆశీర్వదిస్తే వారే నాయకత్వం వహించే హక్కు కలిగి ఉంటారు" అని మందడి ఇజ్రాయిల్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తమిళనాడులో ప్రజా తీర్పును గౌరవిస్తూ జోసెఫ్ విజయ్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని గవర్నర్‌ను కోరారు. భారత రాజకీయాల్లో కుల సమీకరణాలు ఇప్పటికీ కీలక పాత్ర పోషిస్తున్నాయని, అయితే చదువుకున్న యువత మాత్రం "ప్రతిభకు ప్రాధాన్యం ఇవ్వాలి కానీ కులానికి కాదు" అనే ఆలోచనతో ముందుకు వస్తోందన్నారు. దళిత వర్గాలు రాజకీయంగా చైతన్యం సాధిస్తే సంప్రదాయ రాజకీయ సమీకరణాలు మారిపోతాయనే భయం కొందరిలో కనిపిస్తోందని విమర్శించారు. జోసెఫ్ విజయ్ రాజకీయ ప్రస్థానం యువత, మధ్యతరగతి, సామాజిక న్యాయం కోరే వర్గాలను ఆకర్షిస్తోందని, భవిష్యత్తులో తమిళనాడు రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు ఇది దారితీయవచ్చని అభిప్రాయపడ్డారు. దళిత సీఎం అంశం ఇప్పుడు కేవలం రాజకీయ నినాదంగా కాకుండా సామాజిక సమానత్వంపై జరుగుతున్న పెద్ద చర్చగా మారిందన్నారు.

# అసత్య ప్రచారాలను నమ్మకండి

### సెక్రటరీ శ్వేత పై వస్తున్న వ్యాఖ్యలు అవాస్తవం

### మాదారం సర్పంచ్ గంప సుజాత

ములకలపల్లి , మే 8 (ప్రజా ప్రతిభ):




గత కొద్ది రోజులుగా మాదారం సెక్రటరీ శ్వేత పై వస్తున్న వ్యాఖ్యలు అవాస్తవం. అసత్య ప్రచారాలను మండల ప్రజలు నమ్మకండి అంటూ ఆరోపణలను ఖండించిన సర్పంచ్. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని మాదారం గ్రామపంచాయతీ ఆఫీస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ గంప సుజాత మాట్లాడుతూ.. మాదారం గ్రామపంచాయతీలో గత కొద్ది రోజులుగా సెక్రటరీ శ్వేత పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం. సెక్రటరీ ఎవరినుండి కూడా ఇంటి పన్ను కోసం ఒక్క రూపాయి కూడా వసూలు చేయలేదు. పంచాయతీలోని కొందరు నాపై , నా సిబ్బందిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు. ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాను. మా పంచాయతీలో చట్టానికి లోబడి పాలకవర్గం సభ్యులతో చర్చించి వారి సంతకాల అనంతరమే నేను అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాను. పంచాయతీలోని కొంతమంది వ్యక్తులు వాళ్ళ స్వార్థం కోసం నాపై నా సిబ్బందిని మానసికంగా వేధిస్తున్నారు. మహిళా సర్పంచ్ అయినా నన్ను అన్ని రంగాలలో ప్రోత్సహించవలసింది పోయి వాళ్ల వ్యక్తిగత స్వార్థం కోసం నా సిబ్బందిపై లేనిపోని దుష్ప్రచారాలు చేయడం అన్యాయం. మహిళా సర్పంచ్ అయిన నన్ను తక్కువగా చూస్తూ ఇబ్బంది పెడుతున్నారు. పంచాయతీలో జరిగే ప్రతి కార్యక్రమానికి పాలకవర్గం నిర్ణయం మేరకే అభివృద్ధి పనులు చేస్తున్నాను. నేను నా సిబ్బంది ఎలాంటి అవినీతికి పాల్పడలేదు. పంచాయతీలోని ప్రజలందరూ నాకు సహకారం అందించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. నాపై గాని నా సిబ్బందిపై గాని అనవసరమైన ఫిర్యాదులు గాని అనుచిత వ్యాఖ్యలు గానీ ఫిర్యాదులు గాని చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను అని సర్పంచ్ గంప సుజాత తెలిపారు.

## కృంగిపోయిన భద్రాచలం నూతన బ్రిడ్జి అప్రోచ్ రోడ్

### రాత్రి నుండి నిలిచిన రాకపోకలు

### పాత బ్రిడ్జిపై మీదుగా వాహనాల మళ్లింపు

### నిర్మాణ లోపమా, సాంకేతిక వైఫల్యమా?

బూర్గంపహాడ్, మే 08 : ప్రజా ప్రతిభ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక - భద్రాచలం మధ్య గోదావరి నదిపై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నూతన (కొత్త) వారధి వద్ద భారీ ప్రమాదం తృటిలో తప్పినట్లయింది. సారపాక వద్ద కొత్త వంతెనకు అనుసంధానంగా ఉన్న అప్రోచ్ రోడ్డు గురువారం రాత్రి ఒక్కసారిగా కుంగిపోవడంతో అధికారులు అప్రమత్తమై కొత్త వారధిపై వాహన రాకపోకలను నిలిపివేశారు. మట్టి పక్కకు జారిపోవడాన్ని గమనించిన ప్రయాణీకులు భయాందోళనకు గురై రోడ్డు కుంగిన సమాచారం అధికారులకు తెలపడంతో హుటాహుటిన అక్కడకు చేరుకుని ప్రమాద తీవ్రత దృష్ట్యా ముందస్తు జాగ్రత్తతో వాహనాల రాకపోకలను కొత్త వారధిపై నిలిపివేసి పాత వంతెన మీదుగా మళ్లించారు. అయితే పాత బ్రిడ్జి కావడంతో పాటు పెద్ద పెద్ద వాహనాలు సైతం పాత వారధి మీదుగా వెళ్తుండడంతో ప్రయాణీకులు, వాహనదారులు మరింత భయాందోళనకు గురవుతున్నారు.

**నిర్మాణ లోపమా ?**



కొత్త వారధి వద్ద అప్రోచ్ రోడ్డు కుంగిపోవడంతో సంబంధిత శాఖ అధికారులు నిర్మాణ లోపాలపై దృష్టి సారించారు. అయితే బ్రిడ్జి కింద అప్రోచ్ కొట్టుకుపోవడానికి ఏమైనా సాంకేతిక కారణాలున్నాయా అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నారు. ప్రయాణీకులు, వాహనదారుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు వాహన రాకపోకలను ఈ వంతెనపై నిలిపివేసినప్పటికీ ఎన్నో కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన కొద్దికాలానికే ఇలా అప్రోచ్ కొట్టుకుపోవడం పట్ల పలువురు నేషనల్ హైవే అధికారుల పనితీరును ప్రశ్నిస్తున్నారు.

అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయిన సమయంలో అధికారులు అప్రమత్తమై మరమ్మతు పనులు చేపట్టారు. అయితే ఇప్పటికే ఎడమవైపు అప్రోచ్ రోడ్డుకు మరమ్మతులు జరుగుతున్న దృష్ట్యా కుడి వైపున అప్రోచ్ రోడ్డు కుంగిపోవడంపై పలువురు వాహనదారులు నూతన వారధి నిర్మాణ పనులపై మండిపడుతున్నారు. ఈ విషయమై నేషనల్ హైవే డీఈ శైలజను వివరణ కోరేందుకు ఫోన్ ద్వారా ప్రయత్నించగా ఆమె స్పందించలేదు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

### భద్రాద్రి జిల్లా నాయకులు బత్తుల అంజి

### ఉపాధ్యక్షులు తాండ్ర ప్రభాకర్

ములకలపల్లి , మే 8 (ప్రజా ప్రతిభ):



దివంగత నాయకుడు ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ టైగర్ తాండ్ర నారాయణరావు సతీమణి లలితా దేవి పార్థివ దేహానికి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి, ఉపాధ్యక్షులు తాండ్ర ప్రభాకర్. ఈ కార్యక్రమంలో మండల ప్రముఖులు కరుటూరి కృష్ణ, నరాటి ప్రసాద్, తాండ్ర లక్ష్మణ్ రావు, శనగపాటి రవి, గాడి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మొట్టమొదటి సోలార్ ప్రాజెక్ట్ సమర్థ నిర్వహణతో జిల్లా ఆదర్శంగా నిలవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.


### మహిళలు ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలి

### పాల ఉత్పత్తిని పెంచి, ఇందిరా మహిళా డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి



ఎర్రుపాలెం, మే 8 (ప్రజా ప్రతిభ):

లాభంతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. సౌర విద్యుత్ ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురోగతిని కలియతిరుగుతూ పరిశీలించారు. ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలను జిల్లా కలెక్టర్ కు అధికారుల వివరించారు. ఖమ్మం జిల్లా మహిళ సమైక్య సభ్యురాలకు ఫ్లాంట్ నిర్వాహణ, ఆదాయం, వ్యయం, ఋణం తీర్చడం, పొదుపు, ఇతర మహిళాలకు ఉపాది అదాయం కల్పించడం పై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చే త్వరలో ప్రారంభించుకొనే పవర్ ప్లాంట్‌కు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన మహిళ సంఘాలకు కల్పించాలని సూచించారు. ప్రాజెక్ట్ పై ఉన్న భయాన్ని పోగొట్టి, నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిష్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు. సమైక్యలకు ఆదాయ మార్గం ప్రత్యేక దృష్టి పెట్టి సోలార్ ప్యానెల్స్ శుభ్రంగా ఉంచాలని, అన్ని నిర్వహణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్ట్ ఖర్చులో బ్యాంక్ ఋణ సౌకర్యం కల్పిస్తూ ఇందులో సబ్సిడీ కూడా ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. నాలుగు సంవత్సరాల వరకు లోన్ నిర్వహణ ఉంటుందని, ఋణం తీరిన తర్వాత నుండి మహిళా సమైక్య సభ్యులకు ఆదాయం వస్తుందని తెలిపారు. చైతన్య మండలి మహిళా సమాఖ్యలు పదిమందికి ఉపాధి, ఆదాయం కల్పిస్తూ, నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనతరం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డెయిరి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించారు. పాల సేకరించే విధానం, నాణ్యత ప్రమాణాల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా శక్తి యూనిట్ ల గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు..ఈ కార్యక్రమంలో డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. అజయ్ కుమార్, డిఆర్డీవో ఎపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, ఎర్రుపాలెం తహసీల్దారు ఉషాశారద, ఏఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### సిరిపురంలో జూనియర్ కాలేజ్ ఐటిఐ, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులపై అధికారులకు దిశానిర్దేశం

### మధిర జూనియర్, డిగ్రీ కాలేజీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

మధిర, మే 8 (ప్రజా ప్రతిభ):

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మధిర పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆనతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు, ఐటిఐ భవనం, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, విద్యశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# సర్పంచుల ఐక్యతతో గ్రామాల అభివృద్ధికి కృషి

### బూర్గంపాడు మండల సర్పంచుల సంఘానికి కొత్త కమిటీ

### ఏకగ్రీవంగా అధ్యక్షుడైన మందా నాగరాజు

### సారపాకలో ఘనంగా నిర్వహించిన ఎన్నికల సమావేశం

బూర్గంపహాడ్, మే 08, ప్రజా ప్రతిభ;

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల సర్పంచుల సంఘం కమిటీ ఎన్నికలు శుక్రవారం సారపాకలో నిర్వహించబడ్డాయి. ఈ సమావేశానికి మండలంలోని సర్పంచులు హాజరై సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా బూర్గంపాడు గ్రామ సర్పంచ్ మందా నాగరాజును మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2026 మే 8 తేదీ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించినట్లు సమావేశంలో ప్రకటించారు.అదేవిధంగా సంఘం ఉపాధ్యక్షులుగా తాటి వాణి, బానోతు పద్మ, గుమ్మడి కృష్ణవేణి, శర్ప నాగమణి, వర్కింగ్ ప్రెసిడెంట్గా పూనం సురేందర్, కోశాధికారిగా కుంజా కొండమ్మ తదితరులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మందా నాగరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులను సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి సంఘం వేదికగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుండి బాబురావు, బానోతు సరోజ, బొర్రా సుభద్ర, పోతునూరు సూరమ్మ, బొల్లి నిరోషా, బొల్లా సైదమ్మ, తాటి లక్ష్మి, బానోతు నరసింహ, వర్ష మంగమ్మ, రైతులు పాల్గొన్నారు.





## మద్దూరు మోడల్ స్కూల్ లో సమ్మర్ క్యాంపు

మద్దూరు,మే 8, ప్రజా ప్రతిభ/జాకబ్,



పీఎం శ్రీ టీజీ మోడల్ స్కూల్, మద్దూరులో 2026 మే 11వ తేదీ నుండి మే 25వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ కోట నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్‌లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనడానికి అవకాశం ఉందన్నారు.ఈ క్యాంప్‌లో విద్యార్థులకు హ్యాండ్‌రైటింగ్,ఇన్‌స్ట్రుమెంటల్ మ్యూజిక్, ఇండోర్ గేమ్స్ మరియు అబాకస్ శిక్షణ అందించబడుతుందని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, మేధస్సు, ఏకాగ్రత మరియు వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు ఈకార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.మద్దూరు మండలంలోని విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ కోట నరేందర్ రెడ్డి కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

### బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు





ములకలపల్లి , మే 8 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని తాళ్ళపాయి గ్రామం లో కోంద్రు సుందర్ రావు - రాజేశ్వరి దంపతుల కుమారుడి వివాహం శనివారం జరగనుండగా ముందుగానే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే , బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో మోరంపూడి అప్పారావు, రెడ్డిమల్ల నాగయ్య, తాటి ప్రవీణ్, భాస్కర్, శేషగిరి, భాస్కర్ రావు, కర్రెప్ప, నాగరాజు, దుర్గ ప్రసాద్, రాము, కారం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన తాటి





ములకలపల్లి , మే 8 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని పొగల్లపల్లి గ్రామంలో తాంద్ర నారాయణరావు సతీమణి టిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ తాంద్ర వెంకటేశ్వరరావు మాతృమూర్తి లలితా దేవి స్వర్గస్థులు అవ్వడంతో నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ట్రైకార్ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, తాంద్ర బుచ్చిబాబు, మాజీ సర్పంచ్ బైటి రాజేష్, ఇనుగంటి రాము, శనగపాటి సీతారాములు, పుల్లారావు, పాలకుర్తి రత్న భూషణం, ,బండి కొమరయ్య, పురేటి నరసింహారావు, కొదుమూరి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

మధిర, మే 8 (ప్రజా ప్రతిభ):



మధిర మండలం తొండల గోపవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు వేల్పుల వెంకట సుబ్బారావు(లేటు) ధనలక్ష్మి ల కుమారుడు చిరంజీవి గోపిరాజు, రమ్యకృష్ణ ల వివాహ వేడుక హైదరాబాద్ నందు శుభకర ఫంక్షన్ హాల్ లో జరగగా ఆ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, తొండల గోపవరం సర్పంచ్ షేక్ ఖన్నం సాహెబ్, గ్రామ శాఖ అధ్యక్షులు నరెడ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల సత్యనారాయణ, వేల్పుల సాంబయ్య, వేల్పుల సుబ్బారావు, మామిళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయంగా వేధిస్తున్నారు..

## ప్రొటోకాల్ పాటించడం లేదు

## 13వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ దండు సారయ్య

## మున్సిపల్ కమిషనర్కు ఫిర్యాదు

ఇల్లెందు, మే 08 ( ప్రజా ప్రతిభ ):

కాంగ్రెస్ పార్టీ నాయకులు తనను రాజకీయంగా వేధి స్తున్నారని, అధికారులు సైతం ప్రోటోకాల్ పాటిం చడం లేదని ఇల్లెందు లర్ దండు సారయ్య ఆరో పించారు. ఈ మేరకు శుక్రవారం ఇల్లెందు మున్సిపల్ కార్యాలయంలో స్థానిక ప్రజ లతో కలిసి కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్కు ఫిర్యాదు చేశారు. స్థానిక కాంగ్రెస్ నాయ కుడు మడుగు సాంబమూర్తి తనను, తన వార్డులో బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రజ లను అనేక రకాలుగా బెదిస్తున్నాడని ఈ సందర్భంగా సారయ్య కమిషనరు వివ రించారు. 13వ వార్డులో అధికారికంగా జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధిత అధికారులు తనను ఆహ్వానించడం లేదని తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేసిన కల్యాణలక్ష్మి చెక్కులు, రెండ్రోజుల క్రితం పంపిణీ చేసిన ఇందిరమ్మ మంజూరు పత్రాలు కోఆప్షన్ సభ్యుడైన సాంబమూర్తి భార్య వెంక టలక్ష్మి చేతులమీదుగా పంపిణీ చేశారని వాపోయారు. తగిన విచారణ చేసి తనకు న్యాయం చేయాలని కమిషనర్ను కోరారు. కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు ముకల నాగేశ్వరరావు, రాజబోయిన వెంకటేష్, శేఖర్, చింటు, నట్వర్లాల్, కాసి పాక సరస్వతి, గుగులోత్ భారతి తదితరులు పాల్గొన్నారు.ద

# సికింద్రాబాద్‌లో దారుణం..

## ప్రేమ వ్యవహారంలో ఇంజినీరింగ్ విద్యార్థి హత్య



సికింద్రాబాద్, మే 08 (ప్రజా ప్రతిభ):

సికింద్రాబాద్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రేమ వ్యవహారం కారణంగా ఓ ఇంజినీరింగ్ విద్యార్థిని అత్యంత కిరాతకంగా హత్య చేశారు. హెచ్చరించినా తమ కుమార్తెతో లవ్ అఫైర్ కొనసాగిస్తున్నాడనే కోపంతో యువతి బంధువులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి ఈ హత్య జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జవహర్‌నగర్‌కు చెందిన యువన్ (23) ఒక ప్రైవేట్ కాలేజీలో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. అతనికి, సీతాఫల్‌మండికి చెందిన ఓ యువతికి నాలుగేళ్లుగా ప్రేమ వ్యవహారం ఉంది. ఈ విషయం తెలిసిన యువతి కుటుంబ సభ్యులు గతంలో యువన్‌ను హెచ్చరించారు. అయినప్పటికీ యువతి ఇంటికి సమీపంలోనే తన స్నేహితుడి ఇంట్లో ఉంటూ అతను ప్రేమ వ్యవహారం కొనసాగించాడు. ఈ క్రమంలో, యువన్ గురువారం రాత్రి యువతిని కలవడానికి ఆ ప్రాంతానికి వచ్చాడు. స్నేహితులతో కలిసి మొబైల్ ఫోన్‌లో క్రికెట్ మ్యాచ్ చూస్తుండగా యువతి బంధువులు అక్కడికి వచ్చి కత్తులతో దాడి చేశారు. సుమారు 17 సార్లు పొడవడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ ఘటనతో సీతాఫల్‌మండిలో ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం యువన్ మృతదేహంతో అతని కుటుంబ సభ్యులు యువతి ఇంటి ముందు ఆందోళనకు దిగారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న మరికొందరి కోసం గాలిస్తున్నారు.ఈ హత్యపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని, వరుసగా జరుగుతున్న ఘోరమైన నేరాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. పోలీసు యంత్రాంగం బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టడంపై దృష్టి సారించడం వల్లే శాంతిభద్రతలు అదుపు తప్పుతున్నాయని ఆయన ఆరోపించారు

## అకాల వర్షాలకు ధ్వంసం అయిన పంటలను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలి

### గార్ల తహసిల్దార్కు వినతి

### పత్రం అందజేసిన అఖిలభారతరైతు -కూలీ సంఘం

గార్ల, మే 8 (ప్రజా ప్రతిభ ):

మహబూబాబాదజిల్లా గురువారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా ఒక్కసారిగా గాలి, దుమారం, అకాల వర్షం కురవడంతో ఐకేపీ కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం తడిసింది. మరోవైపు పంట చేతికోచ్చిన వరి, నిమ్మ తోట, బొప్పాయి, ఎండు మిర్చి, మామిడి, సపోటా చెట్లు, కాయలు రాలి నెలమట్టం అయ్యాయి. చెట్లు పూర్తిగా ద్వశీసం అయ్యాయి. మరోవైపు పూరి గుడిసెలు, రేకులు ఇండ్లు పై కప్పులు ఎగిరిపోయాయి. కరెంట్ స్తంబాలు, ప్రహరీ గోడలు కూలీ పోయాయి. నష్టపోయిన వారికీ తక్షణ సహాయంగా 50 వేల రూపాయలు అందించాలని సీపీఐ (యం-యల్) న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు -కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శుక్రవారం గార్ల తహసిల్దార్కి వినతి పత్రం అందజేశారు. అనంతరం న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు. ఈ సందర్బంగా ఆయనమాట్లాడుతూ వాతావరణ శాఖ వైపల్యం, అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఐకేపీ కేంద్రాలలో రైతులు ఆరబెట్టిన దాన్యం తడిసిపోయిందన్నారు. ఐకేపీ కేంద్రాలలో రైతంగానికి ధాన్యం తడవకుండా టార్పిన్ కవర్లు ఇవ్వాలని అనేక సార్లు మొరపెట్టుకున్నా అధికారులు శ్రద్దపెట్టలేదని, ఫలితంగా రోజుల తరబడి ధాన్యం కొనుగోలు చేయక పోవడంతో అకాలంగా కురిసిన వర్షాలకు పూర్తిగా తడిసినదని, నిమ్మ, మిర్చి, బొప్పాయి, బత్తాయి, సపోటా,మామిడి, మిర్చి తదితర తోటలు బలమైన ఈదురు గాలులకు చెట్లు ఇరిగి, టన్నుల కొద్ది కాయలు రాలిపోయాయన్నారు. ఇప్పటికే రైతులు అప్పులు చేసి పంటలు సాగుచేశారు. రైతు పంటకు మద్దతూ ధర లేక పోగా వాతావరణ అనుకూలించక పంట నష్టపోతున్నాడని తెలిపారు. దేశానికి రైతే వెన్నెముక అంటున్న పాలకులు వ్యవసాయ రంగానికి తొడ్పాటు నందించడంలో పూర్తిగా విఫలం అయ్యారని, జిల్లా వ్యాప్తంగా నష్ట పోయిన వివిధ రకాల పంటలను పరిశీలించి తగిన నష్ట పరిహారం చెల్లించాలని ఆయనడిమాండ్ చేశారు. పాలకులు, అధికారులు విపత్కర పరిస్థితుల్లో సానుభూతి చూపించి చేతులు దులుపు కుంటున్నారని, రైతులకు కావాల్సింది సానుభూతి కాదని, నష్టపరిహారం అని అన్నారు. కౌలు రైతులు అప్పులు చేసిన తోటలు సాగు చేస్తున్నారని, వారి ఆశలు నీరుగారుతున్నాయని తెలిపారు. జిల్లాలో కౌలు రైతులకు కూడ నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కె ఎమ్ ఎస్ గార్ల మండల అధ్యక్షులు మాలోతు మానియా, మండల సహాయ కార్యదర్శి ఇస్లావత్ రాందాస్, మండల నాయకులు సర్వయ్య, కొండలరావు, మోహన్,నరసయ్య, కోటయ్య, హరిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# మాల కార్పొరేషన్ ను వెంటనే ఏర్పాటు చేయాలి

## మాల మహానాడు మణుగూరు మండల అధ్యక్షుడు వేర్పుల నరేష్




మణుగూరు మే 08 ప్రజా ప్రతిభ

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పలు కులాలకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి నిధులు కేటాయించటం హర్షించదగ్గ విషయమైనప్పటికీ, చేవెళ్ల డిక్లరేషన్ లో దళితులకోసం ఏ ఐ సి సి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సాక్షిగా ఇచ్చిన హామీలు అమలుచేయకపోవటం శోచనీయమని, తక్షణమే మాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి రెండువేల కోట్ల రూపాయలు కేటాయించి మాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని మాల మహానాడు మణుగూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మణుగూరు మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ .కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మాలలు కంకనబద్దులై పనిచేస్తే, అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మాలలను అణిచివేస్తూ అన్యాయం చేస్తుందని, వర్గీకరణ ద్వారా మాలలకు విద్యా, ఉద్యోగావకాశాలు దక్కకుండా చేసిన ప్రభుత్వం, మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా ఆర్థికంగా మాలలను అణిచివేసే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే మాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి జాతిపట్ల నిబద్ధత కల వారికి అవకాశం ఇచ్చి మాలల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశం లో మాల మహానాడు గౌరవ అధ్యక్షులు మద్దెల భద్రయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ వేర్పుల సురేష్ ఉపాధ్యక్షులు బూర్గుల సంజీవరావు తోట ప్రసాద్ వేల్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్

# అగ్నిప్రమాద బాధిత రైతులకు సత్వరమే 100% నష్ట పరిహారం అందించాలి

## నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి

## రైతు పోరాట కమిటీ నాయకులు దీవెల వీరయ్య, పడకంటి మురళి

## బాధిత రైతులు మధిర తాసిల్దార్ కి వినతి






మధిర, మే 8 (ప్రజా ప్రతిభ):

ఖమ్మం జిల్లా మధిర సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద లో నష్ట పోయిన బాధిత రైతులకు సత్వరమే వంద శాతం పరిహారం ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లించే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రైతులు అవసరాలకు ఆర్థిక సహాయం అందించాలి అని బాధిత రైతుల పోరాట కమిటీ కన్వీనర్ దీవేల వీరయ్య, కో కన్వీనర్, పడకండి మురళి డిమాండ్ చేశారు, సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, మధిర తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతుల పోరాట కమిటీ కన్వీనర్ దీవేల వీరయ్య, పడకంటి మురళి మాట్లాడుతూ రైతులు గత వ్యవసాయ సీజన్లో మిర్చి ధర తక్కువ ఉండటంతో ధర పెరుగుతుందని ఆశతో కోల్డ్ స్టోరేజీలో మిర్చి నిల్వ పెట్టారని అగ్ని ప్రమాదం మూలంగా రైతులు సర్వం కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రైతులకు 100% ఇన్సూరెన్స్ వచ్చే విధంగా సహాయవ అందించాలని డిమాండ్ చేశారు తక్షణం రైతు అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి రైతులు మాదుకోవాలని విజ్ఞప్తి చేశారు గత సీజన్లో 11 వేల రూపాయల ధర ఉండటంతో రైతులు పెట్టిన పెట్టుబడి తిరుగు రాదని అప్పులు తెచ్చుకుని కుటుంబాలు పోషించుకున్న పరిస్థితి ఉందని మార్చి 20 న 19500 ధర క్వింటాలకు పలకటంతో మిర్చి అమ్ముకొని అప్పులు తీర్చుకుందాం అని ఆశతో కోల్డ్ స్టోరేజ్ కి వెళ్ళిన రైతులకు అగ్ని ప్రమాదంలో తమ కళ్ళ ఎదుటే మిర్చి పంట కాలి బూడిదైపోయి ఆశలు ఆవిరి అయిపోయిన దుస్థితి ఎదురైందని రైతులకు మనోధైర్యం కల్పించి వారి కుటుంబ అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం చేయాలని ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి 100% పరిహారం ఇప్పించేందుకు అధికార యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, తేలప్రోలు రాధాకృష్ణబాధిత రైతులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్‌లో రామకృష్ణాపూర్ క్రీడాకారుల సత్తా

## ఎనిమిది మందికి బంగారు పతకాలు -- క్రీడాకారులను అభినందించిన ఎస్సై శ్రీధర్




మంచిర్యాల బ్యూరో మే 8 (ప్రజా ప్రతిభ)

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం మాదారం టౌన్షిప్ సింగరేణి హాల్లో గత నెల 28వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో రామకృష్ణాపూర్‌కు చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ వెయిట్ కేటగిరీల్లో తస్విక, మనీష్, సమ్‌వేధ్య, శ్రావ్య, ఆరోహి, మౌనిక, మాధురి, అశ్విత్‌లు బంగారు పతకాలు సాధించి పట్టణానికి గౌరవం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గురువారం రామకృష్ణాపూర్ ఎస్సై శ్రీధర్ క్రీడాకారులను, కోచ్ జూల శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు. విజేతలకు పారితోషికాలు అందజేసి, కోచ్ జూల శ్రీనివాస్‌ను సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలు మొబైల్ ఫోన్లకు ఎక్కువగా అలవాటు పడుతున్నారని, క్రీడలు వారికి శారీరకంగా, మానసికంగా దృఢత్వాన్ని కలిగిస్తాయని అన్నారు. కిక్ బాక్సింగ్ వంటి క్రీడలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెంచడంతో పాటు స్వీయ రక్షణకు అవసరమైన ధైర్యాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.ఆర్థికంగా వెనుకబడిన క్రీడాకారులకు సహాయం చేస్తూ ప్రోత్సహిస్తున్న వడివేలును ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల తల్లిదండ్రులు, స్థానికులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# జనగణన పకడ్బందీగా చేపట్టాలి

తొర్రూరు మే 08



జనగణన పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ తెలిపారు.

డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జనగణన చేపట్టే సిబ్బందికి శుక్రవారం కమిషనర్ సెన్సస్--2027 మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ....డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణన ఇదేనని తెలిపారు. మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ 2027 ఫిబ్రవరిలో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షే మ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు జనగణన చాలా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఆరోగ్య, అక్షరాస్యత, జనాభా, లింగ నిష్పత్తి, వలసలు, ఉపాధి నివాస స్థితి తదితర అంశాల వివరాలు జనగణనతో ప్రభుత్వం వద్ద ఉంటాయని వెల్లడించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని బాధ్యతల నిర్వహణలో ఎంతో కీలకమని స్పష్టం చేశారు. వివరాలు పక్కాగా సేకరించి నమోదు చేయించాలని ఆదేశించారు.ఈనెల 10వ తేదీ లోపుష్ట్రిజూం://ంవ.ఎవఅ-ంబ.ు.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ లో స్వీయ గణన పూర్తి చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన అనంతరం ఐడి నెంబర్ ను ఎన్యూమరేటర్ కు చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ కే దర్గా హుస్సేన్, ప్రవీణ్ రెడ్డి, పవన్ కళ్యాణ్, ప్రసన్న కుమార్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు..


**భారీగా పతనమైన స్టాక్ మార్కెట్లు**

**అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలతో నష్టపోయిన మార్కెట్లు**

**516 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్, 150 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ**

**భారీగా పతనమైన బ్యాంకింగ్ షేర్లు, ఆదుకున్న ఐటీ రంగం**

**100 డాలర్లు దాటిన బ్రెంట్ ముడిచమురు ధర**




**ముంబై:** అమెరికా, ఇరాన్ మధ్య మళ్లీ ఉద్రిక్తతలు రాజుకోవడం భారత స్టాక్ మార్కెట్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. శుక్రవారం నాటి ట్రేడింగ్‌లో మదుపరులు అన్ని రంగాల్లో అమ్మకాలకు మొగ్గు చూపడంతో సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 516.33 పాయింట్లు నష్టపోయి 77,328.19 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 150.50 పాయింట్లు తగ్గి 24,176.15 వద్ద ముగిసింది.

ఈ అమ్మకాల ఒత్తిడికి ప్రధానంగా బ్యాంకింగ్ షేర్లు నాయకత్వం వహించాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, ప్రైవేట్ బ్యాంక్, బ్యాంక్ సూచీలు భారీగా నష్టపోయాయి. ప్రపంచ అనిశ్చితి నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆర్థిక రంగ షేర్ల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకున్నారు.


ఎస్‌బీఐ, కోల్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, ఐటీ షేర్లలో కొనుగోళ్ల మద్దతు లభించడంతో మార్కెట్ల నష్టాలు కొంతమేర తగ్గాయి. టైటాన్, అపోలో హాస్పిటల్స్, ఏషియన్ పెయింట్స్ షేర్లు మాత్రం మార్కెట్ బలహీనతను తట్టుకుని లాభపడ్డాయి.

నిపుణుల విశ్లేషణ ప్రకారం, నిఫ్టీకి 24,250–24,300 స్థాయి తక్షణ నిరోధకంగా ఉంది. దీనిని దాటితేనే మార్కెట్లో సానుకూలత పెరుగుతుంది. అదే సమయంలో, 24,100–24,000 స్థాయి కీలక మద్దతుగా పనిచేస్తుందని వారు అంచనా వేస్తున్నారు.

మరోవైపు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడిచమురు ధరలు పెరిగాయి. బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ ధర 0.66% పెరిగి బ్యారెల్‌కు 100.72 డాలర్లకు చేరింది. హోర్ముజ్ జలసంధి సమీపంలో అమెరికా, ఇరాన్ మధ్య వివాదం మళ్లీ మొదలవ్వడంతో ప్రపంచ మార్కెట్లలో ఆందోళన నెలకొంది. ఇది ద్రవ్యోల్బణంపై ఒత్తిడి పెంచుతుందనే భయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఆరు రెట్లు పెరిగిన ఏఐ వినియోగం..

**20% ఉద్యోగులకు లేఆఫ్‌లు**




**న్యూఢిల్లీ:** ప్రముఖ సైబర్ సెక్యూరిటీ సంస్థ 'క్లౌడ్‌ఫ్లేర్' తమ లేఆఫ్‌లను ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమ సిబ్బందిని 20శాతం మేర తగ్గించుకుంటున్నట్లు వెల్లడించింది. కంపెనీలో ఏఐ వినియోగం భారీగా పెరగడం వల్లే ఈ తొలగింపుల ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. ఈమేరకు ఉద్యోగులకు ఇంటర్నల్ మెమో పంపింది. దాదాపు 1100 మందికి పైగా ఉద్యోగులను 'క్లౌడ్‌ఫ్లేర్' తొలగించనుంది.

"గత మూడు నెలల్లో కంపెనీ ఏఐ వినియోగం 600 శాతానికి పైగా పెరిగింది. ఇంజినీరింగ్, ఫైనాన్స్, హెచ్‌ఆర్, మార్కెటింగ్ విభాగాల్లో నిత్యం వేల సంఖ్యలో ఏఐ ఏజెంట్లను వినియోగిస్తున్నాం. ఏఐ సామర్థ్యాన్ని మరింత అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతోనే కంపెనీ ఈ పునర్ వ్యవస్థీకరణ చర్యలు చేపట్టింది. అంతేగానీ, ఉద్యోగుల పనితీరుతో దీనికి ఎలాంటి సంబంధం లేదు" అని క్లౌడ్‌ఫ్లేర్ తమ మెమోలో పేర్కొంది. లేఆఫ్‌లకు గురైన ఉద్యోగులకు పరిహార ప్యాకేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించింది.

కాగా.. క్లౌడ్‌ఫ్లేర్ గురువారమే తన తొలి త్రైమాసిక ఫలితాలను విడుదల చేసింది. ఇందులో వాల్‌స్ట్రీట్ అంచనాలను మించి కంపెనీ రాణించింది. అయితే, కొన్ని గంటలకే ఈ లేఆఫ్‌ల వార్తలు బయటకు రావడంతో.. కంపెనీ షేర్లు భారీగా పడిపోయాయి. ఒక ట్రేడింగ్ సెషన్‌లోనే క్లౌడ్‌ఫ్లేర్ షేరు ధర దాదాపు 14శాతం కుంగడం గమనార్హం.

### 150 ఎయిర్‌బస్ విమానాల కోసం

## ఎయిరేషియా భారీ ఆర్డర్




**కౌలాలంపూర్:** చౌక ధరల విమానయాన సంస్థ ఎయిరేషియా, ఎయిర్‌బస్ ఏ220–300 మోడల్ విమానాలు 150 సమీకరించేందుకు ఆర్డర్ ఇచ్చింది. ఈ లావాదేవీ విలువ 19 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.1.79 లక్షల కోట్లు). ఏ220 విమానాల కోసం ఒక సంస్థ ఇచ్చిన అతిపెద్ద ఆర్డరు ఇదే. కెనడాలోని క్యూబెక్, మిరాబెల్‌లో ఉన్న ఎయిర్‌బస్ ఫ్యాక్టరీలో గురువారం ఈ ఒప్పందాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కెనడా ప్రధాని మార్క్ కార్నీ పాల్గొన్నారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పెరుగుతున్న ఇంధన ధరలు, నిర్వహణ వ్యయాలను తట్టుకోవడానికి.. విమాన ఇంధనాన్ని సమర్థంగా వినియోగించుకునే ఏ220 విమానాలు కొనుగోలు చేయాలని ఎయిరేషియా నిర్ణయించింది. ఈ విమానాలు తక్కువ కర్బన ఉద్గారాలను విడుదల చేస్తాయి. 160 సీట్ల సామర్థ్యం కలిగిన ఈ విమానాలను, తక్కువ మంది ప్రయాణికులతో కూడా లాభదాయకంగా నడపొచ్చు. చిన్న నగరాలు, సెకండరీ హబ్‌లకు విమాన సేవలు ప్రారంభించడానికి వీలుపడుతుందని సంస్థ పేర్కొంది. భవిష్యత్తులో ఈ ఆర్డరును 300 విమానాల వరకు పెంచుకునే సౌలభ్యం ఎయిరేషియాకు ఉంది.

ఈ విమానాల డెలివరీ 2028 నుంచి ప్రారంభమవుతుంది. ఆగ్నేయాసియా, ఆసియా–పసిఫిక్ ప్రాంతాల్లోని గమ్యస్థానాలకు ఏ220 విమానాలను ఎయిరేషియా నడపనుంది. మధ్యస్థ దూర మార్గాలకు ఏ320, ఏ321 విమానాలను, ఐరోపా, ఆస్ట్రేలియా, ఉత్తర అమెరికా వంటి సుదూర మార్గాలకు ఏ330 విమానాలను కేటాయించే అవకాశం ఉందని ఎయిరేషియా సహవ్యవస్థాపకుడు, సలహాదారు టోనీ ఫెర్నాండెజ్ పేర్కొన్నారు. ఈ భారీ ఆర్డరుతో ఎయిర్‌బస్ ఏ220 విమానాల మొత్తం ఆర్డర్ల సంఖ్య 1,000 మార్కును దాటింది. 2026 మార్చి వరకు చూస్తే, 25 విమానయాన సంస్థలకు 501 ఏ220 విమానాలను ఎయిర్‌బస్ అందించింది.

### ఫిన్ అలెన్

# ఊచకోత..

**ఢిల్లీ క్యాపిటల్స్‌పై కేకేఆర్ అలవోక విజయం**

**ఢిల్లీ క్యాపిటల్స్‌పై కోల్‌కతా నైట్ రైడర్స్ ఘన విజయం**

**మెరుపు సెంచరీతో చెలరేగిన ఓపెనర్ ఫిన్ అలెన్**

**కేవలం 47 బంతుల్లోనే 100 పరుగులు చేసిన అలెన్**

**వరుసగా నాలుగో విజయంతో కేకేఆర్ జైత్రయాత్ర**

**అలెన్‌కు అండగా నిలిచిన కామెరాన్ గ్రీన్**




**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) జైత్రయాత్ర కొనసాగుతోంది. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో, ఓపెనర్ ఫిన్ అలెన్ (100 నాటౌట్) అజేయ సెంచరీ సాధించడంతో, ఢిల్లీ క్యాపిటల్స్‌ను 8 వికెట్ల తేడాతో కేకేఆర్ చిత్తు చేసింది. ఈ సీజన్‌లో కోల్‌కతాకు ఇది వరుసగా నాలుగో గెలుపు కావడం విశేషం.

143 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేకేఆర్.. అలెన్ విధ్వంసంతో మరో 34 బంతులు మిగిలి ఉండగానే, కేవలం 14.2 ఓవర్లలోనే విజయాన్ని అందుకుంది. కేవలం 47 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసిన అలెన్ తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 10 భారీ సిక్సర్లు బాదాడు. అతనికి కామెరాన్ గ్రీన్ (33 నాటౌట్) చక్కటి సహకారం అందించాడు. వీరిద్దరూ కలిసి అజేయంగా 116 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

ఛేదన ఆరంభంలో కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే, అంగ్‌క్రిష్ రఘువంశీ వికెట్లను త్వరగానే కోల్పోయింది. అయితే, క్రీజులోకి వచ్చిన గ్రీన్‌తో కలిసి అలెన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఢిల్లీ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ, ముఖ్యంగా స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లతో విరుచుకుపడ్డాడు. విప్రాజ్ నిగమ్ వేసిన ఒకే ఓవర్‌లో మూడు సిక్సర్లు బాది మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. చివరగా, ముఖేష్ కుమార్ బౌలింగ్‌లో మిడ్ వికెట్ మీదుగా సిక్సర్ బాది తన సెంచరీని, జట్టు విజయాన్ని ఘనంగా పూర్తి చేశాడు.

అంతకుముందు, కేకేఆర్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 142 పరుగులు మాత్రమే చేయగలిగింది.

**సంక్షిప్త స్కోర్లు:**

**ఢిల్లీ క్యాపిటల్స్:** 142/8 (20 ఓవర్లు) (పాతుమ్ నిస్సంక 50, అశుతోష్ శర్మ 39; కార్తీక్ త్యాగి 2–25, అనుకుల్ రాయ్ 2–31). **కోల్‌కతా నైట్ రైడర్స్:** 147/2 (14.2 ఓవర్లు) (ఫిన్ అలెన్ 100 నాటౌట్, కామెరాన్ గ్రీన్ 33 నాటౌట్; అక్షర్ పటేల్ 1–27).

## టీ20 జట్టులో భారీ మార్పులు..

**సూర్య స్థానంలో శ్రేయాస్‌కు పగ్గాలు !**




**ముంబై:** టీమిండియా టీ20 జట్టులో భారీ మార్పులు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇండియాకు 2026 టీ20 వరల్డ్‌కప్‌ను సూర్యకుమార్ అందించిన విషయం తెలిసిందే. అయితే అతన్ని సారథ్యం నుంచి తప్పించాలని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలెక్షన్ కమిటీ .. కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. టీమిండియా టీ20 కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్‌కు ఛాన్స్ ఇవ్వాలని బీసీసీఐ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. ఈ యేటి ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ ఇరగదీస్తున్నాడు. రాబోయే సిరీస్‌ల్లో కెప్టెన్సీతో పాటు యువ ఆటగాళ్లకు కూడా అవకాశం ఇవ్వాలని బీసీసీఐ భావిస్తున్నది.

ఐర్లాండ్, ఇంగ్లండ్ టూర్లకు వెళ్లే జట్టుల్లో యువతకు చోటు దక్కే ఛాన్సు ఉన్నది. ఇటీవల సూర్యకుమార్ యాదవ్ తన బ్యాట్‌కు పెద్దగా పనిచెప్పడం లేదు. సూర్య రాణించలేకపోతున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ కూడా సూర్య విషయంలో సహనాన్ని కోల్పోయినట్లు తెలుస్తోంది. ఫామ్‌లో లేని సూర్య స్థానంలో శ్రేయాస్‌ను కెప్టెన్‌గా దించాలని భావిస్తున్నారు. మరీ పేలవంగా ఆడుతున్న సూర్య టీమిండియా బృందంలో చోటు దక్కించుకుంటాడా అన్న అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

నిజానికి టీ20ల్లో సూర్యకు మంచి రికార్డు ఉన్నది. కానీ ఇటీవల అతని ఫామ్ సరిగాలేదు. ఐపీఎల్ లో ఈసారి అతను ముంబై ఇండియన్స్ తరపున 10 మ్యాచుల్లో కేవలం 195 రన్స్ మాత్రమే చేశాడు. అయితే చేతిమడిమ సమస్యతో సూర్య బాధపడుతున్నాడని, అయినా నొప్పితోనే ఆడుతున్నాడని ఓ నివేదిక ద్వారా తెలిసింది. ఇక శ్రేయాస్ అయ్యర్ ఈ ఐపీఎల్ సీజన్‌లో 9 మ్యాచుల్లో 333 రన్స్ చేశాడు. అయితే రోహిత్ శర్మ కెప్టెన్‌గా రిటైర్మెంట్ అయిన తర్వాత సూర్యకుమార్ ఇప్పటి వరకు ఒక్క టీ20 సిరీస్‌ను కూడా కోల్పోలేదు. ఇక అయ్యర్ గత రెండేళ్ల నుంచి ఒక్క అంతర్జాతీయ టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. 2023 డిసెంబర్‌లో చివరిసారి అతను ఇండియా తరపున ఆడాడు.

### క్రికెట్‌లో బ్యాటర్ల ఆధిపత్యంపై

## గవాస్కర్ ఆందోళన

**బౌలర్లకు అన్యాయం జరుగుతోంది..**

**ఆ నిబంధన మార్చండి: గంగూలీకి గవాస్కర్ కీలక సూచన**

**బౌన్సర్లకు సంబంధించిన వైడ్ నిబంధన మార్చాలని సూచన**

**గతంలో బౌన్సర్లను తిరిగి ప్రవేశపెట్టడం వల్లే పించ్ హిట్టర్లు కనుమరుగయ్యారని వెల్లడి**

**బౌలర్లకు న్యాయం చేయాలంటూ ఐసీసీ కమిటీ ఛైర్మన్ గంగూలీకి విజ్ఞప్తి**



**న్యూఢిల్లీ:** టీ20 క్రికెట్ వచ్చిన తర్వాత ఈ ఆట పూర్తిగా బ్యాటర్లకు అనుకూలంగా మారిపోయిందని, బౌలర్లకు తీవ్ర అన్యాయం జరుగుతోందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆందోళన వ్యక్తం చేశాడు. బౌండరీల కుదింపు, కఠినమైన ఫీల్డింగ్ ఆంక్షలు, శక్తిమంతమైన బ్యాట్‌లతో బ్యాటర్లు రాజ్యమేలుతున్నారని, ఆటలో సమతుల్యత తీసుకురావడానికి ఐసీసీ వెంటనే నిబంధనలు మార్చాలని సన్నీ సూచించాడు. ముఖ్యంగా బౌన్సర్లకు సంబంధించిన "వైడ్ బాల్" నిబంధనను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశాడు.

ప్రస్తుతం బ్యాటర్ తల మీదుగా బంతి వెళ్తే, దానిని వెంటనే వైడ్ ఇస్తున్నారని, ఇది ఫాస్ట్ బౌలర్ చేతులు కట్టేసి బౌలింగ్ చేయమని చెప్పినట్లుగా ఉందని గవాస్కర్ పేర్కొన్నాడు. "ఒక ఫాస్ట్ బౌలర్‌కు కొంత వెసులుబాటు ఇవ్వాలి కదా? ఇప్పటికే బౌండరీలు చిన్నవి చేసి బౌలర్లను నష్టపరుస్తున్నారు. ఇప్పుడు తల మీదుగా వెళ్లే బంతిని వైడ్ అనడం వారిని మరింత బలహీనపరచడమే. బ్యాటర్ సాధారణంగా నిలబడినప్పుడు, అతని తల పైనుంచి దాదాపు ఒక అడుగు (బ్యాట్ హ్యాండిల్ పొడవు) ఎత్తు వరకు బౌన్సర్ వేసేందుకు అనుమతిస్తే, ఫాస్ట్ బౌలర్లకు కొంత ఉపశమనం లభిస్తుంది" అని గవాస్కర్ వివరించాడు.

# హనీ ట్రాప్ జరగొచ్చు..

**ఐపీఎల్ ప్లేయర్లకు బీసీసీఐ హెచ్చరిక**

**ముంబై:** ఐపీఎల్ క్రికెటర్లకు బీసీసీఐ వార్నింగ్ ఇచ్చింది. 10 ఫ్రాంచైజీలకు అధికారిక సమాచారాన్ని చేరవేసింది. 2026 సీజన్‌లో హనీట్రాప్ జరిగే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఓ లేఖలో అనుమానాలు వ్యక్తం చేశారు. టీ20 లీగ్‌లో పాల్గొంటున్న ఆటగాళ్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన తన కమ్యూనికేషన్‌లో పేర్కొన్నారు. ప్లేయర్ల హోటల్ రూమ్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ తెలిపింది. ఆటగాళ్లు ఏదైనా ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. ఏడు పేజీలతో కూడిన మార్గదర్శకాల లేఖను అన్ని ఫ్రాంచైజీలకు సైకియా అందజేసినట్లు తెలుస్తోంది.

ఆటగాళ్లు, సిబ్బందిపై నిఘా పెట్టేందుకు ఓ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. బీసీసీఐ, ఐపీఎల్ ఆపరేషన్స్ టీమ్ సభ్యులు అందులో ఉంటారు. హోటల్ రూమ్స్‌లో ఈ బృందాలు చెకింగ్ చేస్తాయి. అనుమతి లేని వ్యక్తులు ఎవరు ఉన్నా.. సదురు ప్లేయర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ఆటగాళ్లను సస్పెండ్ చేసే అవకాశాలు ఉన్నాయి. అతిథులు ఎవరు వస్తున్నారు, హోటళ్ల వద్ద ఎలాంటి పరిస్థితి ఉందన్న అంశంపై టీమ్ మేనేజర్లు రికార్డులు సమర్పించాల్సి ఉంటుంది. ఐపీఎల్ జట్టు సభ్యుల గదుల్లోకి ఇతరులను అనుమతించబోము అని సైకియా చాలా క్లియర్‌గా ఆ మార్గదర్శకాల్లో చెప్పారు. హోటల్ రూమ్ నుంచి వెళ్లాలనుకునే ఆటగాళ్లు సెక్యూర్టీ లైజియన్ ఆఫీసర్ లేదా టీమ్ ఇంటిగ్రిటీ ఆఫీసర్‌కు ముందుగా చెప్పి వెళ్లాలన్న నిబంధన పెట్టారు. హోటల్ పరిసరాల్లో తిరగాలనుకున్నా.. టీమ్ మేనేజర్ అనుమతి అవసరమని




మార్గదర్శకాల్లో వెల్లడించారు. ఐపీఎల్‌కు చెందిన అవినీతి నిరోధక, సెక్యూర్టీ యూనిట్.. ఆటగాళ్ల ప్రవర్తనపై ఆందోళన వ్యక్తం చేసింది. డగౌట్లు, బస్సులు, హోటళ్ల వద్ద ప్లేయర్లు కాకుండా ఆటతో సంబంధం లేని వ్యక్తులు సంచరిస్తున్నట్లు ఏసీఎస్‌యూ తన నివేదికలో పేర్కొన్నది. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ ఆటగాళ్లకు ఆదేశాలు జారీ చేసినట్లు అర్థమవుతోంది. ఏసీఎస్‌యూ దీనిపై నివేదికను బీసీసీఐకి అందజేసినట్లు ఐపీఎల్ ఛైర్మెన్ అరుణ్ దుమాల్ కన్ఫర్మ్ చేశారు.

# హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఎంపికైన తెలుగు చిత్రం '23'




**టాకీస్:** ప్రముఖ టాలీవుడ్ దర్శకుడు రాజ్ రాచకొండ తెరకెక్కించిన సామాజిక చిత్రం 23 మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. న్యూఢిల్లీలోని ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక 'హ్యాబిటాట్ ఫిల్మ్ ఫెస్టివల్ 2026'కు ఈ చిత్రం అధికారికంగా ఎంపికైంది. గతంలో 'మల్లేశం', '8 ఏఎం మెట్రో' వంటి సామజిక చిత్రాలను రూపొందించిన రాజ్ రాచకొండ, ఈసారి వాస్తవ సంఘటనల ఆధారంగా ఒక బలమైన కథతో ప్రేక్షకులను పలకరించనున్నారు. ముఖ్యంగా 1991 చుండూరు ఊచకోత, 1993 చిలకలూరిపేట బస్సు దహనం మరియు 1997 జూబ్లీహిల్స్ బాంబు పేలుళ్లు వంటి యదార్థ సంఘటనల సమాహారంగా ఈ సినిమా రూపొందింది.

సామాజిక అశాంతి, కుల వివక్ష మరియు న్యాయ వ్యవస్థలోని లోపాలను చర్చిస్తూనే, ఒక సున్నితమైన ప్రేమకథను ఇందులో చూపించారు. ఇప్పటికే ఈ చిత్రం ప్రతిష్టాత్మక 'గద్దర్ స్పెషల్ జ్యూరీ అవార్డు'ను కైవసం చేసుకుని విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రంలో తేజ, తన్మయి, పావాన్ రమేష్ మరియు ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ సినిమా స్క్రీనింగ్ మే 22, 2026న సాయంత్రం 4:00 గంటలకు న్యూఢిల్లీలోని స్టెయిన్ ఆడిటోరియంలో జరగనుంది. ఈ ప్రదర్శనకు ప్రవేశం ఉచితం అయినప్పటికీ, ఆసక్తి గల వారు ఇండియా హ్యాబిటాట్ సెంటర్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని చిత్రబృందం తెలిపింది.



# తమన్ షేర్ చేసిన తారక్ లుక్ వైరల్..

## 'డ్రాగన్' కోసమేనా ఈ మాస్ అవతార్?

**టాకీస్:** టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ అభిమానుల్లో ప్రస్తుతం ఒక ఫోటో భారీ చర్చకు దారితీసింది. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ తాజాగా తన సామాజిక మాధ్యమ ఖాతాలో పంచుకున్న తారక్ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. బ్లాక్ అండ్ వైట్‌లో కనిపించిన ఈ స్టైలిష్ చిత్రం అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫోటోలో తారక్ మరింత సన్నగా, స్టైలిష్‌గా కనిపించడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. తడి జుట్టు , ప్రత్యేకమైన గడ్డం , నోట్లో టూత్‌పిక్‌తో కనిపించిన తారక్ అవతార్ అభిమానుల్లో భారీ క్రేజ్ తీసుకొచ్చింది. ఇది మాస్ లుక్‌కు కొత్త నిర్వచనం, తారక్ స్టైల్ మరో స్థాయిలో ఉంది అంటూ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'డ్రాగన్'లోని లుక్ ఇదేనంటూ ఫ్యాన్స్ మధ్య చర్చ మొదలైంది. అయితే ఈ ఫోటో నిజంగా ఆ సినిమా లుక్‌కే సంబంధించినదా? లేదా అనేది ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. అయినప్పటికీ అభిమానులు మాత్రం ఇదే తారక్ కొత్త అవతార్ అంటూ సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. ఈ ఫోటోను పంచుకున్న తమన్‌కు అభిమానులు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెబుతున్నారు. దీంతో మరోసారి తారక్--తమన్ బాండింగ్ టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. వీరిద్దరి కాంబినేషన్‌కు ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో బాద్ షా, రామయ్య వస్తావయ్యా, రభస, టెంపర్, అరవింద సమేత వంటి చిత్రాలకు తమన్ సంగీతం అందించారు.

# సతీలీలావతితో ఏం చెప్పాలనుకున్నారో..?

## రొటీన్ కథతో బోరింగ్ సినిమా

టాకీస్: దాదాపు పదిహేనేళ్ళ క్రితం 'అందాల రాక్షసి' తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఉత్తరాఖండ్ బ్యూటీ లావణ్య త్రిపాఠి ఇవాళ తెలుగువారింటి కోడలు. కథానాయకుడు వరుణ్ తేజ్ తో ఆమె వివాహం 2023లో అయ్యింది. పెళ్ళికి ముందు లావణ్య త్రిపాఠి ఉమెన్ సెంట్రిక్ మూవీ 'హ్యాపీ బర్త్ డే' చేసింది. పెళ్ళి తర్వాత మరోసారి అదే తరహాలో 'సతీ లీలావతి' సినిమాలో టైటిల్ రోల్ ప్లే చేసింది. అప్పట్లో 'హ్యాపీ బర్త్ డే' ఆమెకు చేదు అనుభవాన్ని అందించింది. మరి ఇప్పుడు 'సతీ లీలావతి' ఎలాంటి అనుభవాన్ని అందించిందో చూద్దాం. చిన్నప్పటి నుండి తల్లిదండ్రులు (పవిత్ర లోకేష్, నరేశ్) చీటికీమాటికి



కీచులాడుకోవడంతో చిన్నారి లీల (లావణ్య త్రిపాఠి) మానసికంగా బాగా డిస్టబ్ అవుతుంది. పెరిగి పెద్దయ్యాక సైకియాట్రిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) ఆమెలో కాన్ఫిడెన్స్ లెవల్స్ పెంచుతాడు. సేతులోని గుడ్ క్వాలిటీస్ నచ్చి అతన్నే ఆమె పెళ్ళాడుతుంది. సేతు కారణంగా ఆమె మూడేళ్ళలో స్టార్ డైరెక్టర్ గా ఎదుగుతుంది. అక్కడ నుంచే ఆమె కష్టాలు మొదలవుతాయి. భార్య షూటింగ్స్ బిజీలో తనను పట్టించుకోక పోవడంతో సేతు డిప్రెషన్ కు లోనవుతాడు. ఆ సమయంలో నర్స్ నికోలా సెబాస్టియన్ (మడోన్నా సబాస్టియన్) కు దగ్గరవుతాడు. భార్యకు విడాకులిచ్చి... నికోలాను పెళ్ళి చేసుకోవాలని సేతు అనుకుంటాడు. ఆ విషయాన్ని లీలకు చెప్పినప్పుడు ఆమె ఎలా రియాక్ట్ అయ్యింది? ప్రేమించి మరి పెళ్ళి చేసుకున్న భర్త దూరం అవుతాడని తెలిసి ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంది? ఈ ప్రేమజంట విడిపోయిందా? తప్పులు దిద్దుకుని జీవితాన్ని కొనసాగించిందా? దానికి దారి తీసిన పరిస్థితులు ఏమిటీ? అనేదే ఈ సినిమా కథ. చిన్న చిన్న కారణాల వల్ల భార్య భర్తలు విడిపోవడం చూస్తున్నాం. ఈ కథలోనూ అలాంటి సిల్లీ రీజనే దర్శకుడు తీసుకున్నాడు. భార్య దర్శకురాలని తెలిసి, ఆమె తనకు తగినంత సమయం ఇవ్వలేదని గుర్తించి, అదీ సైకాలజిస్ట్ అయిన ఓ వ్యక్తి అదే కారణంతో ఆమెకు విడాకులు ఇవ్వాలను కోవడం సిల్లీగా అనిపిస్తుంది.




# 'ఇన్‌స్పెక్టర్ అవినాష్' సీజన్-2...

## డిఫరెంట్ క్యారెక్టర్లో ఊర్వశి రౌతేలా

టాకీస్: యాక్షన్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'ఇన్‌స్పెక్టర్ అవినాష్' రెండో సీజన్‌లో నటిస్తున్న బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా తన పాత్ర గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఈ సిరీస్‌లో ఆమె నమ్మకమైన భార్య పూనమ్ మిశ్రా పాత్రను పోషిస్తున్న సంగతి తెలిసిందే. రెండో సీజన్‌లో తన పాత్రకు చోదకశక్తిగా నిలిచే భావోద్వేగం "మౌనంలో దాగి ఉన్న అస్తిత్వ పోరాటం" అని ఆమె తెలిపారు. ఈ విషయంపై ఆమె మాట్లాడుతూ, "ఈ సీజన్‌లో నా పాత్రను నడిపించే బలమైన భావోద్వేగం.. నిశ్శబ్దంలో దాగి ఉన్న మనుగడ. క్రైమ్ డ్రామాలలో చాలామంది హింస, అధికారం, యాక్షన్‌ను మాత్రమే చూస్తారు. కానీ, వాటి కింద భయం, భావోద్వేగ ఒంటరితనం దాగి ఉంటాయి. నా పాత్ర ఈ అంతర్గత సంఘర్షణను చాలా లోతుగా మోస్తుంది" అని వివరించారు. తన పాత్ర కేవలం భావోద్వేగాలతో కాకుండా, సంయమనంతో నడుస్తుందని ఊర్వశి పేర్కొన్నారు. "కొన్నిసార్లు బలం అంటే దూకుడుగా ఉండటం కాదు, నిశ్శబ్దంగా భరించడంలోనే అసలైన బలం ఉంటుంది. ఈ భావోద్వేగ సంక్లిష్టతే నన్ను ఈ పాత్రకు ఆకర్షించింది" అని ఆమె అన్నారు. యూపీకి చెందిన సూపర్ కాప్ అవినాష్ మిశ్రా నిజ జీవిత ఘటనల ఆధారంగా ఈ సిరీస్ తెరకెక్కింది. ఇందులో బాలీవుడ్ నటుడు రణ్‌దీప్ హుడా టైటిల్ రోల్‌లో నటించారు. మొదటి సీజన్ 2023లో విడుదలైంది. కాగా, బాలీవుడ్‌లో పలు చిత్రాల్లో నటించిన ఊర్వశి రౌతేలా, 2025లో నందమూరి బాలకృష్ణ సరసన 'డాకు మహారాజ్' చిత్రంతో టాలీవుడ్‌లో భారీ విజయాన్ని అందుకున్నారు. ఈ చిత్రంలోని 'దబిడి దిబిడి' పాట సోషల్ మీడియాలో సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు.

# పెద్ది మూవీ అమెరికాలో రికార్డుల సృష్టి

## భారీగా అమ్ముడైన ప్రీ రిలీజ్ టిక్కెట్లు




టాకీస్: సాధారణంగా ఒక సినిమా బాక్సాఫీస్ సత్తా ఏంటో తెలియాలంటే థియేట్రికల్ ట్రైలర్ రిలీజ్ అయ్యే వరకు వేచి చూడాలి. ట్రైలర్ ఇచ్చే కిక్కును బట్టే ఆ సినిమా మార్కెట్ పొటెన్షియాలిటీ ఆధారపడి ఉంటుంది. కానీ, కొన్ని సినిమాలు మాత్రం ఈ లెక్కలకు అతీతం. కేవలం క్రేజీ కాంబినేషన్ మీద ఉన్న నమ్మకం, హీరో ఇమేజ్ ఇచ్చే ధైర్యంతోనే అంచనాలు ఆకాశాన్ని తాకుతుంటాయి. ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ , సెన్సేషనల్ డైరెక్టర్ బుచ్చిబాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది సినిమా సరిగ్గా ఇదే మ్యాజిక్ చేస్తోంది.

పెద్ది సినిమా అనౌన్స్ చేసినప్పటి నుంచి కూడా అంచనాలు ఆకాశాన్ని తాకుతూనే ఉన్నాయి. ఇక రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న కొద్దీ పెద్ది రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తోంది. ఇంకా ట్రైలర్ కూడా బయటకు రాకముందే నార్త్ అమెరికాలో రికార్డుల వేట మొదలైపోయింది. బుకింగ్స్ ప్రారంభించిన కేవలం నాలుగు గంటల్లోనే 100కె మార్కును దాటి సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పటి వరకు ఏ భారతీయ సినిమాకు సాధ్యం కాని రీతిలో, అతి తక్కువ సమయంలో ఈ మైలురాయిని చేరుకోవడం ఒక్క రామ్ చరణ్‌కే చెల్లింది. మెగా అభిమానులు కళ్ళలో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్న జూన్ 3వ తేదీ రానే వస్తోంది. ఆ రోజు ఓవర్సీస్‌లో భారీ ఎత్తున ప్రీమియర్లతో పెద్ది జాతర మొదలుకానుంది. ఇప్పటి వరకు విడుదలైన టీజర్స్, స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఆ రా అండ్ రస్టిక్ లుక్స్ సినిమాపై విపరీతమైన ఆసక్తిని పెంచుతున్నాయి. ఇప్పటికే పెద్ది నుంచి రిలీజైన పాటలు, విజువల్స్ చార్ట్ బస్టర్స్ గా నిలిచాయి.

# పల్లెటూరు ప్రేమకథ.. 'గోదారి గట్టుపైన'



**టాకీస్:** మేం ఫేమస్ చిత్రంతో యూత్ ఆడియెన్స్‌కు చేరువైన సుమంత్ ప్రభాస్, సుదీర్ఘ విరామం తర్వాత నటించిన తాజా చిత్రం 'గోదారి గట్టుపైన'. ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే గోదావరి తీర ప్రాంత నేపథ్యంలో, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే సున్నితమైన భావోద్వేగాల మధ్య దర్శకుడు సుభాష్ చంద్ర ఈ చిత్రంను తెరకెక్కించారు. కోనసీమలోని ఓ మారుమూల గ్రామంలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేసే శ్యామ్ బాబు (జగపతిబాబు)కు తన కూతురు మాయ (నిధి ప్రదీప్) అంటే ప్రాణం. ఆమె సంతోషమే తన ప్రపంచంగా బ్రతుకుతుంటాడు. అయితే, మాయ జీవితంలోకి ఆటో డ్రైవర్ రాజు (సుమంత్ ప్రభాస్) ప్రవేశించడంతో కథ మలుపు తిరుగుతుంది. వీరిద్దరి మధ్య చిగురించిన ప్రేమ, భిన్నమైన సామాజిక నేపథ్యాల కారణంగా తండ్రీకూతుళ్ల మధ్య ఎలాంటి సంఘర్షణకు దారితీసింది? చివరకు ప్రేమ గెలిచిందా లేక తండ్రి బాధ్యత గెలిచిందా? అనేదే ఈ చిత్ర ప్రధానాంశం. తెలంగాణ యాసకు అలవాటు పడిన సుమంత్, ఈ సినిమాలో గోదావరి యాసను ఎంతో సహజంగా పలికించి ఆశ్చర్యపరిచారు. ఆటో డ్రైవర్ పాత్రలో ఆయన నటన పరిణతి చెందింది.

# ఓటీటీలోకి వచ్చేస్తోన్న ధురంధర్-2

టాకీస్: బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ 2 ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న ఈ సినిమా డిజిటల్ విడుదల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, తాజాగా ఓటీటీ విడుదల తేదీపై స్పష్టత వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అద్భుత వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇప్పుడు మే 15 నుంచి ఈ సినిమా ఓటీటీలో ప్రసారం కానుందని సినీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. 'ధురంధర్ 2' ఒకేసారి రెండు ప్రముఖ ఓటీటీ వేదికల్లో విడుదల కానుంది. భారతదేశంలో ఈ చిత్రం



జియో హాట్‌స్టార్‌లో అందుబాటులోకి రానుండగా, విదేశీ ప్రేక్షకుల కోసం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు.

అంతేకాకుండా ఈ సినిమాను కేవలం హిందీలోనే కాకుండా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా విడుదల చేయనున్నారు. దీంతో దక్షిణాది ప్రేక్షకులు కూడా తమ భాషలో ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను ఆస్వాదించే అవకాశం పొందుతున్నారు.

# త్రిష- విజయ్‌ల పెళ్లి అంటూ.. వార్తలు చక్కర్లు

**టాకీస్:** త్రిష కృష్ణన్. ప్రస్తుతం తమిళ్ ఇండస్ట్రీలోనే కాదు తెలుగు ఇండస్ట్రీలో కూడా ఈ పేరు మార్మోగిపోతోంది. ఒకప్పుడు సినిమాల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న త్రిష.. ఇప్పుడు దళపతి విజయ్ తో ప్రేమాయణం నడిపిస్తోంది అనే వార్తల వలన గుర్తింపు తెచ్చుకొంటోంది. విజయ్ ఎన్నికల్లో గెలవడానికి ప్రధాన కారణం త్రిష అనే చెప్పుకొస్తోన్నారు. త్రిష కోసం విజయ్.. తన భార్య సంగీతకు విడాకులు ఇవ్వనున్నాడు. ఈ విషయాన్ని సంగీతనే అధికారికంగా తెలిపింది. ఎలక్షన్స్ ముందు విజయ్ – త్రిష రిలేషన్ ని తప్పు అన్నవాళ్ళే గెలిచాకా ఈ జంట పెళ్ళి చేసుకోవాలని కోరుకోవడం గమనార్హం. రికార్డ్ విజయాన్ని అందుకున్న విజయ్.. త్వరలోనే సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నాడు. ఇక దాని తరువాత త్రిషను ఆయన రెండో పెళ్ళి చేసుకుంటున్నాడని కోలీవుడ్ మీడియాలో కథనాలు వెల్లువెత్తుతున్నాయి. అధికారికంగా సంగీతతో విడాకులు తీసుకున్నాకా.. విజయ్, త్రిష మెడలో తాళి కట్టనున్నాడట. 999 లో విజయ్, సంగీతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.



ఈ జంటకు ఇద్దరు పిల్లలు. ఇక త్రిష, విజయ్ జీవితంలోకి వచ్చాకా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడ్డాయి. చాలాకాలంగా సంగీత, విజయ్ కి దూరంగా పిల్లలతో కలిసి ఉంటుంది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341